తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Kurnool, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 214 పేజీలు: 16 వెల: 6.50


भारत सरकार
GOVERNMENT OF INDIA

## దేశానికి చారిత్రాత్మక దీపావళి బహుమతి

## నెక్స్ట్-జెన్ GST సంస్కరణ

### జీవన సౌలభ్యం కోసం & ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం

రైతుల నుండి సంస్థల వరకు, కుటుంబాల నుండి వ్యాపారాల వరకు, నెక్స్ట్-జెన్ GST అందరికీ ఆనందాన్ని తెస్తుంది!

### డైలీ ఎసెన్షియల్స్‌లో పెద్ద మొత్తంలో ఆదా చేసుకోండి

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, టాయిలెట్ సోప్ 18% బార్, టూత్ బ్రష్‌లు, షేవింగ్ క్రీమ్ | 18% | 5% |
| వెన్న, నెయ్యి, చీజ్ %డ% పాల ఉత్పత్తులు | 12% | 5% |
| ముందుగా ప్యాక్ చేయబడిన నామ్‌కీన్స్, భుజియా %డ% మిశ్రమాలు | 12% | 5% |
| పాత్రలు | 12% | 5% |
| శిశువులకు ఫీడింగ్ బాటిళ్లు, న్యాప్‌కిన్లు %డ% క్లినికల్ డైపర్లు | 12% | 5% |
| కుట్టు యంత్రాలు %డ% భాగాలు | 12% | 5% |

### రైతులు & వ్యవసాయాన్ని ఉద్ధరించడం

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| ట్రాక్టర్ టైర్లు & భాగాలు | 18% | 5% |
| ట్రాక్టర్లు | 12% | 5% |
| పేర్కొన్న బయో-పురుగుమందులు, సూక్ష్మ పోషకాలు | 12% | 5% |
| బిందు సేద్యం వ్యవస్థ & స్ప్రింక్లర్లు | 12% | 5% |
| నేల తయారీ, సాగు, కోత & నూర్పిడి కోసం వ్యవసాయ, ఉద్యాన లేదా అటవీ యంత్రాలు | 12% | 5% |

### హెల్త్‌కేర్ సెక్టార్‌లో ఉపశమనం

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| వ్యక్తిగత ఆరోగ్యం %డ% జీవిత బీమా | 18% | నిల్ |
| థర్మామీటర్ | 18% | 5% |
| మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్ | 12% | 5% |
| అన్ని డయాగ్నస్టిక్ కిట్లు %డ% కారకాలు | 12% | 5% |
| గ్లూకోమీటర్ %డ% టెస్ట్ స్ట్రిప్స్ | 12% | 5% |
| దిద్దుబాటు కళ్లద్దాలు | 12% | 5% |

### ఆటోమొబైల్స్ సరసమైనవి

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| పెట్రోల్ & పెట్రోల్ హైబ్రిడ్, LPG, CNG, కార్లు (1200 CC & 4000 mm మించకూడదు) | 28% | 18% |
| డీజిల్ & డీజిల్ హైబ్రిడ్ కార్లు (1500 సిసి & 4000 మిమీ మించకూడదు) | 28% | 18% |
| 3 చక్రాల వాహనాలు | 28% | 18% |
| మోటార్ సైకిళ్లు (350 సిసి & అంతకంటే తక్కువ) | 28% | 18% |
| వస్తువుల రవాణా కోసం మోటారు వాహనాలు | 28% | 18% |

### సరసమైన విద్య

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| మ్యాప్‌లు, చార్ట్‌లు & గ్లోబ్‌లు | 12% | నిల్ |
| పెన్సిళ్లు, షార్పెనర్లు, క్రేయాన్లు & పాస్టెల్లు | 12% | నిల్ |
| వ్యాయామ పుస్తకాలు & నోట్‌బుక్‌లు | 12% | నిల్ |
| ఎరేజర్ | 5% | నిల్ |

### ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై ఆదా చేయండి

| వస్తువులు | నుండి | కు |
|---|---|---|
| ఎయిర్ కండిషనర్లు | 28% | 18% |
| టెలివిజన్ (32" పైన) (LED & LCD టీవీలతో సహా) | 28% | 18% |
| మానిటర్లు & ప్రొజెక్టర్లు | 28% | 18% |
| డిష్ వాషింగ్ మెషీన్లు | 28% | 18% |

### ప్రక్రియ సంస్కరణలు

**నమోదు**

దరఖాస్తుదారులకు 3 పని దినాలలోపు ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్:
- డేటా విశ్లేషణ ఆధారంగా సిస్టమ్ ద్వారా గుర్తించబడింది
- నెలకు ₹2.5 లక్షలు దాటిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఎవరు పాస్ చేయరని నిర్ధారించి, ఈ పథకాన్ని ఎంచుకుంటారు?

**వాపసు**

సరైన అధికారి ద్వారా, వ్యవస్థ ద్వారా తాత్కాలిక వాపసుల మంజూరు దీని కోసం రిస్క్ మూల్యాంకనం:
- జీరో రేటెడ్ సరఫరాలు
- విలోమ విధి నిర్మాణంతో సరఫరా



"ఈ దీపావళికి ప్రతి భారతీయుడికి తదుపరి తరం GST సంస్కరణలు ఒక బహుమతి. సాధారణ ప్రజలకు పన్నులు గణనీయంగా తగ్గుతాయి. మన MSMEలు & చిన్న వ్యాపారస్థులకు భారీ ప్రయోజనం లభిస్తుంది. నిత్యావసర వస్తువులు చౌకగా మారతాయి మరియు ఇది ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపును ఇస్తుంది."

నరేంద్ర మోదీ
ప్రధాని

### తదుపరి తరం GST - మెరుగైనది & సరళమైనది

వివరణాత్మక సమాచారం కోసం దయచేసి CBIC వెబ్‌సైట్ www.cbic.gov.in ని సందర్శించండి.

@cbic_india @cbicindia @CBICINDIA @cbicindia @CBICIndia www.cbic.gov.in

CBC 15502/13/0006/2526

04-09pg2exHMNWJQEK.qxdo/p:04-09pg2exHMNWJQEK.qxd 1/1/02 7:13 AM Page 1





న్యూఢిల్లీలోని యశోభూమిలో బుధవారం జరిగిన 'సెమికాన్ ఇండియా 2025'లో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# ఓ గ్రామం విలవిల

>> వైద్యాధికారులు భావిస్తున్నారు. అరుదుగా ఉన్నప్పటికీ శరీర ద్రవాలతో బహిరంగ గాయాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా మిలిలోయి డ్రోసిస్ ప్రజల మధ్య వ్యాపిస్తునందని అంటున్నారు.

**ఇది ఎలా వ్యాపిస్తుంది?**

నేల, నీటితో సంపర్కం: బటిలెర్చివో సూడో మల్లీ అనే బ్యాక్టీరియా ఉష్ణమండలం, ఉప ఉష్ణమండలం ప్రాంతాల్లో నేల, నీటిలో కన్పిస్తుంది ఈ బ్యాక్టీరియా, పీల్చటం, కలుషితమై ధూళి, హేరో సోల్‌లను పీల్చటం ద్వారా ఊపిరి తిత్తుల ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవటం, కలుషితమైన నీటిని సేవించటం వల్ల ఇన్ఫెక్షన్ కారణమవుతుంది. కలుషితమైన నీరు, చర్మ గాయాల ద్వారా మట్టితో ప్రత్యక్ష సంబంధం వంటి అంశాలపై ఈ బ్యాక్టీరియాకు సంక్రమణ మార్గంగా చెబుతున్నారు. అరుదుగా మనుషల నుంచి ఇతరులకు సోకుతుంది. అరుదుగా ఉన్నప్పటికీ ఇది సోకిన శరీర ద్రవాలు, గాయాలతో సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది.

బర్కోలేర్చిరియా చురోమాలి అనే బ్యాక్టీరియా ద్వారా సంక్రమించే ఈ వ్యాధి బిపి, షుగరు, కిడ్నీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు త్వరగా సోకుతుందని వైద్యులు పేర్కొన్నారు. ఈ జబ్బు వల్ల జ్వరం వచ్చి ప్రాణాలు పోయే ఆస్కారం ఉంది.

**నివారణ చిట్కాలు:**

ఏవైనా కోతలు, పుండ్లను వాటర్ ప్రూఫ్ డ్రస్సింగ్‌తో కప్పాలి. మట్టిలో, బురదనీటిలో ఆరుబైట పనిచేసేటపుడు బూట్లు, చేతి గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలి. బయట పని నుంచి వచ్చిన తర్వాత స్నానం చేయాలి. పచ్చిక బైళ్లను కప్పరించేటపుడు గాలిలో బ్యాక్టీరియాను పీల్చకుండా ఉండటానికి నేల చుట్టూ అధిక స్ప్రేలను ఉపయోగించేటపుడు ముసుగులు, మాస్కులు తప్పనిసరిగా ధరించాలి.

ఈ కుగ్రామంలో ప్రభలిన ఈ అంతు చిక్కని మహమ్మారిని పారద్రోలిచ భయాందోళన నుంచి తమకు విముక్తి కల్పించాలని ఆ కుగ్రామ ప్రజలు ఏకరువు పెడుతున్నారు. అయిదు నెలల కాలంలో అంతుచిక్కని వ్యాధితో 28 మందిని కబళించిన ఈవ్యాధి ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాఖ అధికారులను ఆదేశించింది. ఏది ఏమైనా ఆ కుగ్రామంలో వెంటాడుతున్న భయం నీడ తొలగిపోయేలా అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేతన్నకు ఉపాధి

>> కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. చేనేత అనగానే అందరికీ గుర్తుకొచ్చేది చీరలు, తువాళ్లు, లుంగీలు, దుప్పట్లు, షర్ట్ బిట్లు. ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా, అన్ని వర్గాల వారికి నచ్చేలా నూతన డిజైన్లతో రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేసి, అమ్మకానికి పెట్టింది. ఇందుకోసం పలువురు డిజైనర్లను సైతం ప్రభుత్వం నియమించింది. వధూ వరులకు అవసరమైన దోతీలు, మోడి జాకట్లు, చీరలు, షర్టులు, లెనిన్ షర్ట్ లతో పాటు నేటి యువతను ఆకట్టుకునేలా కుర్తాలు, షార్ట్ కుర్తాలను సైతం అమ్మకాలు చేస్తున్నారు.

చిన్న పిల్లలకు కూడా సరిపడేలా గౌన్లు, ఇతర దుస్తులను కూడా కొత్త కొత్త డిజైన్లతో సిద్ధం చేసి విక్రయాలు చేస్తోంది. కలంకారీ చీరలు, పెన్ కలంకారీ చీరలు, డిజిటల్ ప్రింటెడ్ చీరలు, ఎంబ్రాయిడింగ్ చీరలను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ విక్రయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభిస్తుండడంతో, విక్రయాలు ఘణనీయంగా పెరిగాయి. దీంతో చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తోంది. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించాం. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ అమ్మకాలు చేస్తున్నాం. నేతన్నలకు రెడీమేడ్ దుస్తుల కోసం అవసరమైన మెటీరియల్ తయారీపై శిక్షణ సైతం అందజేస్తోంది. దీంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత అమ్మకాలు ఊపందుకున్నాయి.

# దారి మళ్లిన సొమ్ముపై ఎసిబి కోర్టుకు సిట్

>> నివేదికలను జత చేశారు. నిందితుల జాబితాలో చేర్చిన పలు సంస్థలకు చెందిన ప్రతినిధులు,వారి పేర్లనూ అందించారు. ఈ కేసులో 1988 అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్లు ఎలా వర్తిస్తాయో వివరణలో పేర్కొన్నారు. సీఆర్పీసీ 161,164 సెక్షన్ల కింద పోలీసులు విచారించిన సాక్షుల జాబితాను,నిందితులకు వర్తించే సెక్షన్లను వేర్వేరుగా ఇచ్చారు. కేసు నమోదైనప్పటి నుంచి ఇప్పటి వరకు అరెస్టైన నిందితుల వివరాలతో పాటు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వారి వివరాలను కోర్టుకు అందచేశారు.

# జెపి వెంచర్స్‌కు 'సుప్రీం'లో షాక్

>> గుర్తించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున దండా నాగేంద్ర కుమార్ ఇచ్చిన అఫిడవిట్‌లోని అంశాలను పరిశీలించి స్పష్టమైన అఫిడవిట్‌ను మరోసారి దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ అంశాన్ని పర్యవేక్షించాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖకు సుప్రీంకోర్టు సూచించింది. ఇసుక అక్రమ తవ్వకందారుల నుంచి రికవరీ అంశం ఎంత వరకు వచ్చిందంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వారిని సైతం ఇందులో ప్రతివాదులుగా చేరుస్తూ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇక జరిమానా చెల్లించకుండా హైకోర్టుకు వెళ్లిన అక్రమ ఇసుక దారులకు సంబంధించిన కేసులో త్వరిత గతిన తీర్పును వెల్లడించాలని హైకోర్టుకు సుప్రీం కీలక సూచన చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు రూ.1,120 కోట్లు విడుదల

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను సెప్టెంబరు మొదటి వారంలో విడుదల చేస్తామన్న హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. రూ.1,120 కోట్ల నిధులను పంచాయితీలు,జిల్లా,మండల పరిషత్తులకు మంగళవారం విడుదల చేశారు. వాటి బ్యాంకు ఖాతాలకు బుధవారం నిధులు జమకానున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రెండో విడత రూ.1,120 కోట్ల విడుదలలో జాప్యంపై ఇటీవల పలువురు సర్పంచులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు.ఉప ముఖ్యమంత్రి సైతం ఇదే విషయమై సీఎంతో మాట్లాడారు. సెప్టెంబరు మొదటి వారంలో నిధుల విడుదలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు గత నెల 29న పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు మొత్తం నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ పంచాయితీలకు 70%,మండల పరిషత్తులకు 20%,జిల్లా పరిషత్తులకు 10% చొప్పున విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

04-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి తె.4.07
ఉత్తరాషాఢ రా.11.40
వర్జ్యం : రా.3.39-తె.5.14
దు.ఉ.10.02-10.52, 2)మ.3.01-3.51
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. వాహనాల విషయం మెలుకువతో వ్యవహరించండి.

**వృషభం:** దూరమైన ఆప్తులు దగ్గర అవుతారు. కీలక విషయాలలో సొంత నిర్ణయాలు శ్రేయోదాయకం.

**మిథునం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సంఘంలో హోదా పెరుగుతుంది.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** సహోదర, సహోదరి వర్గం వారికి విశేషంగా సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది.

**కన్య :** శ్రమకు ఓర్చి మీ వంతు సహాయం అందిస్తారు. ఉచిత సలహాలు ఇవ్వకండి.

**తుల :** ఆస్తుల విలువ అనూహ్యంగా పెరిగే సూచనలు ఉన్నాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**ధనుస్సు:** పోటీ పరీక్షలలో అనుకూల ఫలితాలను పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** కళాకారులు సన్మాన, సత్కారాలు పొందుతారు. పారిశ్రామిక రంగాలలో వారికి విదేశీ పర్యటనలు.

**కుంభం:** శ్రమకు అదృష్టం తోడవుతుంది. అనుకూల ఫలితాలు ఎక్కువగా ఉంటాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్థానిక సంస్థలకు మరింత ఊతం

>> సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొం దించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థల నూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధుల తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధుల ను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాల్, అన్నారు.

**ఆదాయాలుబకాయిల లెక్కలు తేల్చండి- డిప్యూటీ సీఎం పవన్**

2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

**స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్‌రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక..**

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 202324 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 202526 నుంచి 202930 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్‌కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది.

**విద్యుత్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వం..**

జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా ఎరువు నిల్వలు

>> తెచ్చుకున్నాం. సెప్టెంబర్ 12 నుంచి 30వ తేదీ లోపు మరో లక్ష టన్నులు తెచ్చుకుంటాం. అంటే సెప్టెంబర్ నెలఖరు నాటికి 2.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. రైతులు ఆందోళన చెందవద్దు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ఎరువులను సిద్ధం చేస్తాం. వచ్చే రబీ నాటికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 9.38 లక్షల టన్నులు కేటాయింపులు ఇప్పటికే చేసుకున్నాం. కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడాను. జిల్లాల్లో అన్ని రిటైల్ షాపుల్లో, ప్రస్తుత నిల్వలు, సరఫరాపై సమీక్ష చేసుకుని అవసరం ఉన్న దగ్గరకు ఎరువులు తరలించాలని చెప్పాం. డిమాండ్ ఉన్న జిల్లాలకు మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు తరలించి రైతులకు సరఫరా చేస్తాం. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి ఎరువులు పక్కదారి పట్టకుండా చూడమని చెప్పాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఫేక్ ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు**

సోషల్ మీడియాలో వివిధ అంశాలపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "డ్రామాలు ఆడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దుష్ప్రచారం చేసే వారిని జైలుకు పంపుతాం. యూరియా విషయంలో కృష్ణా జిల్లాలో వైసీపీకి చెందిన ఎర్రా వాసు, రామ్మూర్తి, చిలీ వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఎరువుల లారీని హైజాక్ చేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో కొందరు క్రిమినల్స్ ఎరువుల విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఫేక్ రాజకీయాలు చేసినా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయి. అన్ని జిల్లాల్లో ఎంతెంత స్టాక్ ఉందో... ఏయే దుకాణాల్లో ఎంత నిల్వలున్నాయనే వివరాలు కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోం. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేయడానికి ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. ప్రస్తుతం రైతులు ఎక్కడెక్కడ ఎంత యూరియాను వినియోగిస్తున్నారో లెక్కలు తీసి మీడియాకు ఇస్తాం. రైతుల ముసుగులో వైసీపీ కార్యకర్తలు రాజకీయం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నా. నేరాలు ఘోరాలు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కుప్పంలో నీరిస్తే... నీళ్లు లేవని ప్రచారం చేశారు. పులివెందులకు మేం నీరిస్తే... వైసీపీ వాళ్లు వెళ్లి... తామే ఇచ్చినట్టుగా హారతులిచ్చారు. సోషల్ మీడియా ఉంది కదా అని తప్పుడు వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోం. స్టీల్ ప్లాంట్ కు రూ.12 వేల కోట్లు కేంద్రం నిధులిచ్చి ఆదుకుంటే పేటీఎం బ్యాచ్ ద్వారా కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఉద్యోగుల వయో పరిమితి విషయంలో ఫేక్ జీవో సృష్టించి ఫేక్ ప్రచారం చేశారు. పేటీఎం బ్యాచ్ తప్పుడు పోస్టులు చేసి.. ఆందోళన కలిగించి.. రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే తాట తీస్తాం. కావాలని అలజడులు సృష్టిస్తే జైలుకు పంపుతాం. మొన్నటి వరకు మహిళల పైనా.. నిన్న రాజధాని పైనా.. ఇప్పుడు రైతులను తప్పుదోవ పట్టించేలా చేస్తున్నారు. ఇలాంటి వారిని ఖచ్చితంగా నియంత్రిస్తాం." అని సీఎం అన్నారు.



బుధవారం అనంతనాగ్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువును తలపిస్తున్న రహదారులు

# డిగ్రీ ఉంటేనే 'శ్రీవారిసేవ'!

>> అన్నిచోట్ల ఇతోధిక సేవలందించేందుకు శ్రీవారిసేవకులు సేవలందిస్తున్నారన్నారు. భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా సేవలకు శిక్షణనివ్వాలని నిర్ణయించామన్నారు. తిరుమలలో భక్తులకు నాణ్యమైన ,రుచికరమైన ఆహారం అందించేందుకు క్యాంటీన్ల నిర్వహణ బ్రాండెడ్ హోటళ్లకు అప్పగించడం జరిగిందన్నారు. ఆదాయం ముఖ్యంకాదని, భక్తులకు సరసమైన ధరలకు ఆహారం అందించాలనే ధరల నియంత్రణ చేశామన్నారు. కొందరు పనిగట్టుకుని టెండర్లపై ఆరోపణలు చేస్తున్నారని, అలాంటివేమీపట్టించుకోమన్నారు. కొన్ని నియమనిబంధనలు పెట్టామని, ప్రణాళికా బద్ధంగా టెండర్లు పిలిచామన్నారు. టెండర్ ప్రక్రియ మొత్తం వీడియో రికార్డు చేశామన్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు మాట్లాడుతూ భక్తులకు తిరుమలలో మరింత రుచికరమైన, నాణ్యమైన పరిశుభ్ర ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో దేశంలోని ప్రముఖ ఆహార పదార్థాల తయారీ సంస్థలు టెండర్లలో పాల్గొనే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. ఆన్‌లైన్‌లో ప్రముఖ సంస్థల నుండి టెండర్లు ఆహ్వానించడం ద్వారా బిగ్‌క్యాంటీన్‌లను కేటాయించడం జరిగిందన్నారు. జనతా క్యాంటీన్‌లకు ముందుగానే లైసెన్స్ రుసుం నిర్ణయించి లాటరీ విధానంలో ఇఒఐ బిడ్డింగ్ ప్రక్రియద్వారా జనతా క్యాంటీన్లను కేటాయించడం జరిగిందని ఇఒ తెలిపారు. టిటిడి నిబంధనల మేరకు దరఖాస్తులను పదిసంస్థలకు కేటాయించడం జరిగిందన్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ శ్రీవారి అన్నప్రసాదాల నాణ్యత పెరగడంతో లక్షమందికిపైగా భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారన్నారు. లడ్డూల ముడిపదార్థాలు నాణ్యతగా ఉన్నవి, నాణ్యత నెయ్యి వినియోగించడం వల్ల లడ్డూలు రుచికరంగా వితరణ చేస్తున్నామన్నారు. రోజుకు 4లక్షలు లడ్డూలు తయారవుతుంటే 4లక్షలు అమ్ముడవుతున్నాయని, లడ్డూలు భక్తులు కొనుగోలుచేస్తున్నారన్నారు. క్యాంటీన్ల టెండర్ల విషయంలో ఇప్పటివరకు ఒక పాలసీ విధానం లేకపోవడం వల్ల కొన్ని తప్పులు జరిగాయన్నారు. ధరల నియంత్రణతో బాటు నాణ్యత ముఖ్యమన్నారు.

# మద్యం కుంభకోణంలో సంచలన విషయాలు

**విజయవాడ.సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో సిట్ తనిఖీల్లో పలు సంచలనాంశాలు వెలుగులోకి వస్తున్నాయి,వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీల వివరాలకు పొంతన లేదు. రికార్డుల్లో కంపెనీ పేరు ఒకటి ఉండగా, భౌతికంగా మరో కార్యాలయం ఉంది. లిక్కర్ స్కాంలో నిందితుల లింకులు, చైన్ బహిర్గతమై బండారం బట్టబయలు అవుతోంది. లిక్కర్ స్కాంలో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు చేస్తోంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్ఫ్రా కంపెనీలో తనిఖీలు చేపట్టారు. చిత్తూరులోని బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లోని కార్యాలయంలో సిట్ తనిఖీలు చేస్తోంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్‌లో ఫ్లాట్ నెంబర్ 35లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలోను తనిఖీలు చేపట్టారు. చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళితే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ పేరుతో బోర్డు ఉంది. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ కంపెనీ వైఎస్సార్సీపీ నేత విజయానంద్ సంస్థగా గుర్తించారు.ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి కంపెనీ వివరాలు, విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌లో ప్రశాంతి హిల్స్‌తో భీం స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్ఫ్రా పేరుతో బోర్డు ఉంది. ఇషా ఇన్ఫ్రా కంపెనీలో డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న ఉన్నారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పట్టుబడగా అవి తనవే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నారు. 2024లో వైఎస్సార్సీపీ తరపున విజయానందరెడ్డి పోటీచేసి ఓడిపోయారు. విజయానందరెడ్డిని 2 రోజుల క్రితం విజయవాడ సిట్‌కార్యాలయానికి పిలిచి విచారించిన సిట్ ఆయన ఇంటిఅడ్రస్సుతో సీబీఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సులో సీబీఆర్ ఇన్‌ఫ్రా ఉండటంపై సిట్ విచారణ చేస్తోంది.

# ఎపి ట్రాన్స్‌కో పరిధిలో రూ.6 వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తి

## -విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ట్రాన్స్‌కో పరిధిలో రూ. 6 వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.బుధవారం ట్రాన్స్ కో అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమావేశమయ్యారు. ట్రాన్స్ కో ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ వ్యయం తగ్గించాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు,, ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రాజెక్ట నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం లేకుండా పనులు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రికి అధికారులు వివరించారు. సీఆర్డీఏలో అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ పై మంత్రి గొట్టిపాటి ఆరా తీసారు. సీఆర్డీఏ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. సీఆర్డీఏ పరిధిలో జరిగే నిర్మాణాలకు అత్యాధునిక టెక్నాలజీని అవలంబించాలి మంత్రి సూచించారు ఆక్వా రైతులకు చేయూతనిచ్చేలా సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రిప్పింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఇతర పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం విజయవాడ, వైజాగ్ నగరాల్లో ఏర్పాటు కానున్న మెట్రోకు కావాల్సిన విద్యుత్ సౌకర్యంపై అధికారులతో మంత్రి గొట్టిపాటి చర్చించారు.

# పన్ను ఇక 2 శ్లాబ్‌లే

>> సామాన్య మధ్యతరగతి జనావళికి ఊతం ఇచ్చే నిర్ణయాలు ఎక్కువ ఉన్నాయి. జీవితబీమాపై పూర్తిగా జీఎస్టీని తొలగించారు. వ్యక్తిగత, ఆరోగ్య, టర్మ్, జీవితబీమాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించిన కేంద్రం తాజాగా సిమెంట్‌పై జీఎస్టీని ప్రస్తుతం ఉన్న 28 శాతంనుంచి 18శాతానికి కుదించారు. 33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీ పూర్తిగా రద్దుచేసారు. ఎరువులు, వ్యవసాయరంగ ఉత్పత్తులపై ఐదుశాతం మాత్రమే జీఎస్టీ అమలవుతుంది. 56వ జీఎస్టీ మండలి సమావేశం అనంతరం వివరాలను ఆమె మీడియాకు వివరించారు. కొత్తగా లగ్జరీ గూడ్స్, మత్తు ఉత్ప్రేరకాలు ఉన్న ఉత్పత్తులపై 40శాతం శ్లాబ్ విధిస్తామని నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. సామాన్య,మధ్యతరగతి కుటుంబాలను పరిగణనలోనికి తీసుకుని ఈ హేతుబద్ధీకరణచేసినట్లు ఆమె అన్నారు. దీనితోపాటు ఎక్కువ ఉత్పత్తుల్లో దరలు కూడా తగ్గుతాయని ఆమె పేర్కొంటూ కార్మికరంగం, శ్రమ అధికంగా ఉండే సెక్టార్లకు మంచి మద్దతు లభిస్తుందని, రైతులు, వ్యవసాయరంగంతోపాటు హెల్త్‌కేర్‌రంగానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆర్థిక మంత్రి వివరించారు. హేతుబద్ధీకరణలో మొత్తం 175 ఉత్పత్తులు అత్యధికంగా వినియోగించేవి ఐదుశాతం శ్లాబ్‌లోకి వస్తున్నాయి. పాలు, పన్నీరు, స్నాక్స్, బ్రెడ్ మరింతచౌక అవుతాయి. హెయిర్ ఆయిల్, టాయిలెట్ సోప్స్, షాంపూలు, టూత్‌బ్రష్‌లు, టేబుల్‌వేర్, కిచెన్‌వేర్‌లు ఇపుడు అన్నీ కూడా ఐదుశాతం శ్లాబ్‌లోకికే వస్తాయి. ఇక యుహెచ్‌టి మిల్క్, పన్నీరు, చెనా వంటివాటితోపాటు అన్ని రకాల భారతీయ బ్రెడ్‌లు, పరాటాలు ఐదునుంచి జీరోశాతానికి వెళతాయి. ఇక కళ్లద్దాలు మాత్రం ఐదుశాతం శ్లాబ్‌లో ఉంటాయి. ఇక 99శాతం ఉత్పత్తులు ప్రస్తుతం 12శాతం శ్లాబ్‌లో ఉన్నవి కూడాకొత్తగా ఐదుశాతం శ్లాబ్‌లోకి వస్తున్నట్లు ఆమె చెప్పారు. మెంథాల్, ఎరువులు, హస్తకళా ఉత్పత్తులు, మార్బుల్, గ్రానైట్‌బ్లాక్‌లు కూడా ఈ శ్లాబ్‌లోకి వస్తాయి. అదనంగా 33 ప్రాణాధార మందులు, ఔషధాలు కూడా 12శాతంనుంచి పూర్తిగా జీరోశాతానికి మారాయి. ప్రస్తుతం 28శాతం శ్లాబ్‌లో ఉన్న 99శాతం ఉత్పత్తులు 18శాతం శ్లాబ్‌లోకి వచ్చాయి. వీటిలో ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు 32 ఇంచ్‌లకు పైబడినవి అన్ని టీవీలు కూడా 18శాతం శ్లాబ్‌లోకి వస్తాయి. డిష్‌వాషింగ్ మెషిన్లు, సిమెంట్, చిన్నకార్లు, 300 సిసికి దిగువన ఉన్నమోటారుసైకిళ్లు అన్నీ కూడా 18శాతం శ్లాబ్‌లోనే ఉంటాయి. ఇక 350 సిసి చిన్నకార్లు, బస్సులు, ట్రక్కులు, అంబులెన్స్‌లు, ఆటో విడిభాగాలు 18శాతం శ్లాబ్‌లోకి వచ్చాయి. చేతితో వడికిన ఫైబర్‌కు 18 నుంచి ఐదుశాతం చేతితో వడికిన నూలుకు 12నుంచి ఐదుశాతం శ్లాబ్ పన్నురేటు వరిస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు. ఇక మత్తు ఉత్ప్రేరకాలు, సూపర్ లగ్జరీగూడ్స్‌పై 40శాతం శ్లాబ్ ప్రవేశపెట్టాలనినిర్ణఇంచారు. ఇవి పాన్‌మసాలా, పొగాకు, సిగరెట్లు, బీడీలు, పండ్లరసాలు కాకుండా నాన్ ఆల్కహాలిక్‌పానీయాలు, 350సిసికిపైబడిన మోటారుబైకులు, యాచ్‌లు, హెలికాప్టర్లు అన్నీ కూడా 40శాతం శ్లాబ్‌లోకి వస్తాయి. టోకుధరల విలువల్లోకాకుండా జీఎస్టీ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులకు రిటైల్ అమ్మకం విలువలపై పడుతుంది. అన్ని టీవీలపైనా 18శాతం పన్ను విధిస్తుండగా ప్రాణాధార మందులు, కేన్సర్ ఔషధాలపై ఎలాంటి జీఎస్టీ ఉండదని ఆర్థిక మంత్రి వివరించారు. ఈ సంస్కరణలు ఆర్థికవృద్ధికి ఎంతో దోహదంచేసేవిగా ఉన్నట్లు కేంద్రంమంత్రి వివరించారు.

04-09Pg3fKV.qxd:04-09Pg3fKV.qxd 1/1/02 7:07 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


4-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 214 పేజీలు: 16 వెల: 6.50

భారత్, అమెరికా బంధం ఏకపక్షమే: ట్రంప్
పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించిన బెల్జియం
5



## జిఎస్టీలో ఇక 2 శ్లాబ్‌లే

### 90% నిత్యావసరాలన్నీ 5% శ్లాబ్‌లోకి




**సిమెంట్, టివిలు 18%లోకి.. ప్రాణాధార, కేన్సర్ ఔషధాలపై నిల్**

**లగ్జరీ ఉత్పత్తులు, సిగరెట్, పొగాకుపై 40% పన్ను**

**జీవితబీమా, హెల్త్ పాలసీలు జిఎస్టీ నుంచి తొలగింపు**

**22 నుంచి కొత్త శ్లాబ్‌లు అమలులోకి**

**జిఎస్టీ మండలి సమావేశం అనంతరం ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** జీఎస్టీలో ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలు ఈనెల 22వ తేదీనుంచి అమలులోనికి రానున్నాయి. ఇకపై జీఎస్టీలో ఉన్న నాలుగు శ్లాబ్‌ల స్థానంలో కేవలం రెండే రెండు శ్లాబ్‌లు ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. కేవలం 5శాతం, 18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. దీనితో ఇప్పటివరకూ ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను రద్దుచేసామన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా

>>2



## స్థానిక సంస్థలకు మరింత ఊతం

బుధవారం రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ**

**ఆర్థిక వనరులు పెంచుకొనేలా ప్రత్యేక కార్యాచరణ**

**5వ ఆర్థిక సంఘం సమావేశంలో సిఎం చంద్రబాబు**

**పంచాయతి రికార్డుల ఆన్‌లైన్‌కు డి.సిఎం సూచన**

**విజయవాడ, సెప్టెంబర్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజిం చాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థికఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. పంచాయతీల అభి వృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో

>>2

## రాష్ట్రానికి మరో 53 వేల మె.టన్నుల యూరియా

### -వ్యవసాయ శాఖ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి మరో 53 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. ఈ యూరియా కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టులకు నౌకల ద్వారా చేరుకుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు ఈ ఏడాది గణనీయంగా పెరిగాయని తెలిపింది. కాకినాడ పోర్టుకు 17,154 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టుకు 9,200 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు 26,547 మెట్రిక్ టన్నులు యూరియా చేరుకుందని వెల్లడించింది. ఈ మొత్తంతో పాటు గత 10 రోజుల్లో 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరగా, వచ్చే 10 రోజుల్లో మరో 30 వేల మెట్రిక్ టన్నులు రానున్నట్లు తెలిపింది. దీంతో ఎరువుల సమస్య తలెత్తే అవకాశం లేదంది. ఖరీఫ్ సీజన్‌లో 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా అయినట్లు ప్రకటించింది. రానున్న రబీ సీజన్‌కు మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని తెలిపింది. ఈ సీజన్‌లో మార్క్‌ఫెడ్ 2.72 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసిందని చెప్పింది. గతేడాది ఈ మొత్తం 1.20 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించింది. గతంతో పోలిస్తే ఇది 78 శాతం అధికమని వ్యవసాయశాఖ పేర్కొంది.



కొండల మధ్యలో నీరు

## 'మహమ్మారి' గుప్పిట్లో ఓ గ్రామం విలవిల

### 5 నెలల్లోనే 28 మంది మృత్యువాత



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు

**ఏ వీధిలో చూసినా భయాందోళనే**

**సత్వరమే నివేదిక ఇవ్వాలని అధికారులకు సర్కార్ ఆదేశం**

**గుంటూరు జిల్లా తురకపాలెంలో వెంటాడుతున్న వ్యధ**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 3:** కూలినాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బడుగుజీవుల పాలిట అంతుచిక్కని మహమ్మారి వెంటాడుతోంది. అయిదు నెలల క్రితం ఆనందంతో జీవనం సాగిస్తున్న ఆ ప్రజానీకం ఒక్కసారిగా కబళిస్తున్న ఈ వింత మహమ్మారితో ఒక్కసారిగా కకావికలమైంది. కొండ రాళ్లు కొట్టుకుని, రెక్కలు పిండి చేసి పూట గడిపూ ఆ కుటుంబాలను ఈ మహమ్మారి 5 నెలలుగా వెంటాడుతూ తీరని మిగులుస్తోంది. ఏ మాయదారి జబ్బో కానీ... తెలుసుకునే లోపే ఆ బడుగు జీవుల్లో 28 మంది మృత్యువాత పడటం కలచివేస్తోంది. బతుకుజీవుడా..అంటూ ఆ ప్రజలు ఇపుడు భయాందోళనలకు గురవుతూ రాష్ట్ర ప్రభుత్వ వైద్యసాయం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయిదు నెలలుగా బతుకులు జీవచ్ఛవాలతో మారిపోతున్న గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామ ప్రజలు ఈ మహమ్మారి బారిన పడుతూ అసులు బారుతున్నారు. ఒకరెంట ఒకరు మృత్యుఒడిలోకి చేరుతుండటంతో రేపు ఎవరో అంటూ విషాధ ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. గుంటూరు రూరల్ మండలం పరిధిలోని తురకపాలెంలో అంతుచిక్కని మహమ్మారి వ్యాధి వెంటాడుతోంది. అయిదు నెలల్లోనే.... 28 మంది మృత్యుబారిన పడ్డారు. దీంతో నిత్యం ఆ గ్రామంలో భయం నీడ వెంటాడుతోంది. వైద్య రంగానికి కూడా సవాల్‌గా మారిన ఈ మహమ్మారి వ్యాధి కనుగొనులోపే మరెంతమంది



బ్యాక్టీరియా కణాలు

ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందో..అంటూ భయాందోళనకు గురవుతున్నారు. కొంత కాలం క్రితం అస్వస్థతకు గురైన ఇద్దరు వ్యక్తుల నుంచి రక్తపరీక్షలు చేయగా, వారికి ఇన్ఫెక్షన్ మెలియాయి దోసిస్...అనే భయంకరమైన వ్యాధి సోకినట్టు తొలుత గుర్తించారు..కలుషితమైన నేల, నీటితో చర్మగాయాల ద్వారా గాలిలో వచ్చే కణాలను పీల్చటం ద్వారా ఈ వ్యాధి సంక్రమిచ్చవచ్చు. కలుషిత ఆహారం, నీటిని తీసుకోవటం ద్వారా ప్రజలు ఈ వ్యాధి భారిన పడినట్టు

>>2



## జెపి వెంచర్స్‌కు 'సుప్రీం'లో షాక్

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలో ఇసుక తవ్వకాలు జరిపిన జేపీ వెంచర్స్‌కు సుప్రీంకోర్టు బుధవారం షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు ఎన్జీటి విధించిన రూ. 18 కోట్ల జరిమానాను రెండు వారాల్లో డిపాజిట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే జేపీ వెంచర్స్‌పై ఎన్జీటి విధించిన జరిమానాపై గతంలో విధించిన స్టేను సుప్రీంకోర్టు తొలగించింది. అలాగే అక్రమ ఇసుక తవ్వకాలపై న్యాయపోరాటం చేస్తున్న దండా నాగేంద్ర కుమార్ దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఈ సందర్భంగా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో అక్రమ తవ్వకాల విస్తీర్ణానికి.. దండా నాగేంద్ర కుమార్ దాఖలు చేసిన అఫిడవిలో ఉన్న అక్రమ తవ్వకాల విస్తీర్ణానికి మధ్య ఉన్న తేడాను సుప్రీంకోర్టు ఈ సందర్భంగా

>>2



## సమృద్ధిగా ఎరువు నిల్వలు

**రవాణాను అడ్డుకొంటూ డ్రామాలాడుతున్న వైఎస్సార్సీ**


**వారి రాజకీయ ఉచ్చులో పడొద్దు**

**మీడియా సమావేశంలో పిపిపి ఇచ్చిన సిఎం చంద్రబాబు**

**విజయవాడసెప్టెంబర్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంపై అన్నివిషయాల్లోనూ ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ... ఎరువుల విషయంలోనూ అదే తరహా దుష్ప్రచారాన్ని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మండిపడ్డారు. విషవృక్షం లాంటి వైసీపీ చేసే దుష్ప్రచారాల్లో భాగంగా... మరో ఫేక్ స్టోరీని ప్రచారం చేస్తోందన్నారు. యూరియా, ఎరువుల కొరత ఉందని దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ, విషపు విత్తనాలను చల్లుతోందని చంద్రబాబు విమర్శించారు. ఎరువుల లభ్యత.. సరఫరాపై రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వ హించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల వారీగా ఎరువుల సరఫరా లెక్కలను చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ ఖరీఫ్ సీజనులో ఓపెనింగ్ బ్యాలెన్సుతో కలిపి 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. బుధవారం నాటికి 94,892 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇది కాకుండా గత 10 రోజుల్లో సుమారు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. వచ్చే 10 రోజుల్లో 30 వేల టన్నులు సరఫరాకు అందుబాటులోకి రానుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మరో 53 వేల టన్నుల కేటాయింపులు

>>2

## 'పి-4' మార్గదర్శకులకు ఆదాయం పన్ను రాయితీ




### రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**విజయవాద,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** పి4 కార్యక్రమానికి సహకరించే మార్గదర్శకులకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విరాళాలకు వర్తింపచేసే 80జి సెక్షన్ను ఈ పథకానికి కూడా వర్తింపచేయాలని నిర్ణయించింది. పి4 అమలు చేసే విభాగాన్ని కూడా రిజిస్టర్ చేయడం వల్ల బంగారు కుటుంబాలకు సాయం చే నేందుకు ముందుకొచ్చే వారికి కూడా ఈ సెక్షన్ వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ సెక్షన్ ద్వారా విరాళాలు అందించే వారు, చెక్కులు, డ్రాఫ్టుతోపాటు నేరుగా నగదును కూడా అందించి, వాటిపై పి4ని ర్వాహక సంస్థ ఇచ్చే రసీదులను ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వడం ద్వారా 80జి సౌకర్యాన్ని పొందవచ్చు. అయితే నగదు రూపంలో సాయం అందించేవారు కనిష్టంగా రెండు వేల రూపాయలను అందించాల్సి ఉంటుంది. ఇక సాయం చేసే వారికి 80జి ద్వారా 50 నుంచి 100 శాతం వరకు ఆదాయపు పన్ను రాయితీ లభిస్తుంది. పి4 కింద ముందుకొచ్చే మార్గదర్శులను మరింతగా ఆకర్షించేందుకు ఆదాయపు పన్ను రాయితీ తాయిలాన్ని కూడా ప్రకటించినట్లు సమాచారం. అయినా.. అంతంతమాత్రమే..! ఈ నిర్ణయం తీసుకోవడంతో పాటు, మార్గదర్శకులుగా గతంలోనే గుర్తించిన పలువురికి ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఇప్పటికే తెలియచేసినట్లు సమాచారం. అయినా, ఆశించిన స్థాయిలో స్పందన కనిపించ డం లేదని అధికారులు చెబుతున్నారు. 20 లక్షల కుటుంబాలను ఆదుకోవాలంటే ప్రభుత్వ అంచనా మేర కు కనీసం 10 లక్షల మంది మార్గదర్శులు కావాలన్నది ప్రభుత్వ అంచనా! ఇప్పటి వరకు వీరిలో సగం మ్మది కూడా సమకూరలేదని ఒక అధికారి చెప్పారు.

## 365 రోజులూ నేతన్నకు ఉపాధి



**ఇంటి ముంగిటకే చేనేత వస్త్రాలు**

**ఇ-కామర్స్‌లో ఆప్కో అమ్మకాల జోరు**

**పెరుగుతున్న చేనేత వినియోగం: మంత్రి సవిత**

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు. ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ

>>2

## డిగ్రీ ఉంటేనే 'శ్రీవారిసేవ'!

**తిరుమలేశుని సన్నిధితో పాటు స్విమ్స్, బర్డ్ ఆసుపత్రుల్లోను వలంటీర్ల సేవలు**

**బ్రాండెడ్ హోటళ్లకు క్యాంటీన్ల నిర్వహణ: టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**



బుధవారం తిరుమలలో మీడియాతో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న శ్రీవారిసేవకులు మరింత మెరుగైన సేవలందించే దిశగా శిక్షణ ఇస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. శ్రీవారిసేవ చేయాలనుకునే వారికి కనీసం డిగ్రీ విద్యార్హతగా నిర్ణయించామని, వారికి తిరుమలలో మూడరోజులు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఒకరోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలమేరకు తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి, బర్డ్,ఆయుర్వేద ఆస్పత్రుల్లో వైద్యసేవలకు వాలంటరీ సర్వీసెస్‌ను అమలుచేయనున్నట్లు ఛైర్మన్ నాయుడు వెల్లడించారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒశ్యామలరావు, అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ మురళీకృష్ణ, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ మీడియాతో మాట్లాడారు. శ్రీవారిసేవ ప్రారంభించి 25 సంవత్సరాలు కావస్తోందన్నారు. దాదాపు 17లక్షలమంది శ్రీవారి సేవకులు స్వచ్ఛందంగా శ్రీవారిసేవలోపాల్గొన్నారన్నారు. రోజుకు 3,500మంది వరకు సేవకులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ శ్రీవారి దర్శనార్థం లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, వారికి

>>2

## దారి మళ్లిన సొమ్ముపై ఎసిబి కోర్టుకు సిట్

### మద్యం కుంభకోణం కేసు:

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ హయాంలో మద్యం కుంభకోణంలో రూ. 3,500 కోట్ల ముడుపుల సొమ్మును ఎలా దారి మళ్ళించారో ఆ వివరాలను సిట్ పట్టిక రూపంలో కోర్టుకు అందచేసింది. ఈ కేసును విచారిస్తున్న విజయవాడలోని ఏసీబీ కోర్టు...సిట్ వేసిన ఛార్జిషీట్ల లోని వివిధ అంశాలపై వివరణ కోరిన సంగతి తెలిసిందే. అభియోగపత్రాల్లోని 21 అంశాలపై న్యాయాధికారి కోరిన వివరాలను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు. కేసుకు సంబంధించి ఫోరెన్సిక్

>>2

4 -9 pg4.qxd:4 -9 pg4.qxd 1/1/02 6:21 AM Page 1



వార్త

తెలివితో మంచిని జీవించు. నీ మంచితనాన్ని తెలివితో పంచు. మంచితనం నిన్ను ఎల్లప్పుడూ కాపాడుతుంది.

న-టాల్‌స్టాయ్

# ఉపశమనం లేదా?


ఈ భూమ్మీద 71 శాతం జలరాశులుంటే మిగతాదంతా భూభాగమే. ఇలాంటి చోట ప్రకృతి విధ్వంసాల సమయంలో భూభాగం మీదకొచ్చే జలాలు సృష్టించే విలయాలు అన్నీఇన్నీ కావు. ప్రకృతి ప్రకోపాలు పరాకాష్ఠకు చేరినప్పుడు మానవాళికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగే నష్టాలు చెప్పనలవి కాదు. క్లౌడ్‌బరస్ట్, భూకంపాలు, వరదలు, తుఫాన్లు అన్నీ ఒక్కటొక్కటిగా మీద పడ్తున్నాయి.ప్రకృతి విధ్వంసాలు జరిగినప్పుడల్లా మానవ తప్పిదాలను ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేసుకొని నిందిస్తుంటాం. కానీ వాటి దుష్ఫలితాలపై మానవాళి ఏమాత్రం పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఇటీవల కాలంలో ప్రకృతి విలయాలు హెచ్చుమీరిపోయాయి. 2024లో జులై 30న కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో కొండచరియలు మిాదపడి ఆ గ్రామంలో 420మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్రికాలోని సూడాన్‌లో కూడా ఇలాంటి ఘోర విపత్తు సంభవించింది. మర్రాహ్ పర్వత శ్రేణుల సమీప గ్రామంపై విరిగిపడిన కొండచరియల కారణంగా'తరసిక్' అనే గ్రామం యావత్తు కొట్టుకుపోయింది. వెయ్యి మందికిపైగా సజీవ సమాధి అయ్యారు. ఆ విపత్తులో ఒకే ఒక్కడు బయటపడ్డాడంటే అదేదో దైవసంకల్పమేననిపిస్తోంది. భారీవర్షాలు ఆ ప్రాంతానికి కొత్తకాకపోయినా ఇలాంటి ప్రాణనష్టంలో ఇదే ఎక్కువ. పురాతన అగ్ని పర్వత ప్రాంతం ఇది. తీవ్ర కరువు ప్రబలడంతో అక్కడి వాసులు కేవలం గడ్డితినే బతుకుతున్నారని గతంలోనే ఐక్యరాజ్యసమితి తల్లడిల్లింది. వారిపై ఈ ఘోర విపత్తు కక్షగట్టినట్లుంది. ఇదేదో ఒక ప్రాంతానికో ఓ దేశానికో ఓ రాష్ట్రానికో సంబంధించిన విషయం కానందున ప్రపంచం యావత్తు ఆలోచించదగినవే. మరు భూముల్లో మృతదేహాలు కూడా కానరాని విపత్తులకు వగచి లాభం లేదు. పెను విపత్తులొస్తాయని గుర్తించే స్థాయికి శాస్త్ర విజ్ఞానం ఎదిగినా కూడా వాటి నుంచి భద్రత కల్పించుకోగల స్థాయిలో జనం ఆలోచించడం లేదేమోననిపిస్తుంది. చాలా సందర్భాల్లో ఎప్పుడూ తారసిల్లని జలప్రళయం సంభవిస్తోంటే కష్టాలను, కన్నీళ్లని మింగేసి ఆకాశం కేసి చూసి దేవుడి కృపాకటాక్షాల కోసం ఎదురుచూడటమే అవుతుంది. ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సహాయాలు ఏమూలకీ సరిపడవు. అంతర్జాతీయ సమాజాలు అన్నివేళలా స్పందించి స్నేహ హస్తమందించే స్థితి లేదు. మొన్న ఆగస్టు 31న తూర్పు అఫ్ఘనిస్థాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌లో సంభవించిన భూకంప ప్రకోపానికి 1400మంది మట్టిపాలయ్యారు. అక్కడ భూకంప తీవ్రతను తట్టుకునే గృహ నిర్మాణాలు అరుదు. వారి ఆర్థిక స్థితి అంతకన్నా ఎదగనివ్వవు. అఫ్ఘనిస్థాన్ ప్రపంచంలోనే అత్యంత క్రియాశీల భారత్ ప్లేట్‌లకు, యురేషియన్ ప్లేట్లకు మధ్య ఉంది. కనుక భూకంపాలనెదుర్కొవడం తప్పనిసరి పరిస్థితి ఆ దేశంలో ఉన్న రాజకీయ అస్థిరతతో జనం మంచి ఆర్థిక పరిస్థితులకు దూరంగాఉంటారు. అక్కడి పాలకులు తాలిబన్‌లు అంతర్జాతీయ సమాజానికి అందుబాటులో లేనందున బయటి నుంచి వచ్చే సహాయ సహకారాలు బహు తక్కువగా ఉంటాయి. 1998లో అఫ్ఘనిస్థాన్ భూకంపంలో నాలుగువేల మంది ప్రాణాలు కోల్పోయారు. జపాన్, టర్కీ వంటి దేశాలు పాటిస్తున్న భూకంపాల నుండి రక్షణ కల్పించే భవన నిర్మాణాలు చేపట్టడం ఒక ఎత్తయితే ఐక్యరాజ్యసమితి ఆర్థిక దాతృత్వ ఫలాలను అందుకోవడం మరో ఎత్తు. ఈ రెండూ అఫ్ఘాన్‌లకు దూరమే.భారతదేశంలో కనీసం 16రాష్ట్రాలు, హిమాలయ పర్వతశ్రేణుల్లో రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈశాన్య ప్రాంతంలోని పర్వతప్రాంతాలు, పశ్చిమ కనుమల ప్రాంతాలన్నీ కొండచరియలు విరిగిపడే అవకాశాలున్న ప్రాంతాలేనని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో తేలింది. అయితే అక్కడ చేపట్టాల్సిన భద్రతా చర్యలపై ఇంకా పరిశోధనలు చేయాల్సిన అవశ్యకత ఉంది.హిమాలయ ప్రాంతాల్లో చెట్లనుఅధిక స్థాయిలో కొట్టిపడేయడం వల్ల మట్టి వర్షాలకు కొట్టుకుపోయి కొండచరియలు విరిగిపడుతున్నాయన్న ఆందోళన ఉంది. ఆ కారణం చేతనే వరదతోపాటు బురద పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి చేరుతోంది. ఆప్రాంతంలో పర్యావరణం నాశనమౌతోంది. ఈ విషయం తెలిసినా అక్కడ ప్రభుత్వాలు తగిన జాగ్రత్తలు పాటించడం లేదు. ప్రయివేటు వ్యక్తులు సైతం తమ ఆర్థిక అవసరాల కోసం అడవులను నరికి వేస్తున్నారు. విపత్తులకు సంబంధించి ముందస్తు ప్రణాళికలేవీ ఆయా ప్రభుత్వాల వద్దలేకపోవడం చింతించాల్సిన విషయం. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాలు కూడా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లో సంభవిస్తున్న 'క్లౌడ్'బరస్ట్‌లు ఆ ప్రాంత వినాశనానికి దారితీస్తోంది. ఎన్నో ఇళ్లు కూలి ప్రాణనష్టం సంభవిస్తోంది. జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలలో విశేషమైన ప్రాణనష్టం వాటిల్లింది.జమ్మూకాశ్మీర్‌లో పాతికేళ్లగా కనీవినీ ఎరుగని వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ వర్ష బీభత్సానికి 50మందికి పైగా చనిపోయారు. పంజాబ్ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఉత్తరాది వర్షాల స్థాయిని గమనిస్తే గత యేడాది కన్నా 74 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైందని వాతావరణ సమాచారం కేంద్రం అంచనా. శ్రీనగర్, అనంత్ నాగ్‌ల్లో నదులు ఎన్నడూ లేని విధంగా ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. తెలంగాణలోని నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రకృతి విధ్వంసం అంతా ఇంతా కాదు. క్లౌడ్‌బరస్ట్‌లో కుంభవృష్టి కురుస్తోంది. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభిస్తోంది.పంటలన్నీ నీట మునిగాయి. అసాధారణ ప్రకృతి వైపరీత్యాల నుంచి చాకచక్యంగా బయటపడే ప్రణాళికలతో ప్రభుత్వాలు తమ ప్రజల్ని కాపాడుకోవాలి.

దేశభక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కాని ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.



బెర్ట్రండ్ రస్సెల్

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



## స్థానిక యువతకు కొత్త అవకాశాల దారులు

స్థానికకోటాకు సంబంధించిన రాష్ట్ర నియమాలను సుప్రీంకోర్టు సమర్థించడం ఒక ముఖ్యమైన తీర్పు. విద్యా సంస్థలు లేదా ఉద్యోగాలలో స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను రూపొందించే అధికారం రాష్ట్రాలకు ఉందనే సూత్రాన్ని ఇది బలోపేతం చేస్తుంది. ఈ నిర్ణయం స్థానిక యువతకు అవకాశాలను నిర్ధారిస్తుంది కాబట్టి, అనేక ప్రాంతీయ సమూహాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించే అవకాశం ఉంది.అయితే, ఇది స్థానిక ప్రయోజనాలను జాతీయ సమైక్యత అన్ని పౌరులకు సమాన అవకాశాలతో సమతుల్యం చేయడం గురించి చర్చలకు కూడా దారి తీయవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచన శక్తి,సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈపరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం.విద్యపరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా,విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- సి.హెచ్. సాయిరుత్విక్, శ్రీకాకుళం

## అమెరికానే ఆధారమా?

మన దేశంలోవిద్యనుండి ఉద్యోగంవ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలో ఉద్యోగం. మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య. అమెరికాలో వరుడితోనే వివాహం. ఇలా ప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధారపడిన మనంఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అనే పరిస్థితిలో ఉన్నాం.కావునా ఇకనైనా అమెరికాపై అతిగా ఆధారపడవద్దు.

- సి. శేషగిరి, సికింద్రాబాద్

## ప్రకృతి విలయం

ఈ మధ్య విరామం లేకుండా కుండ పోతగా కురిసిన వర్షాలకు ప్రజా జీవనం అతలాకుతలమై పోయింది. ఆస్తులు, పంటలు బాగా దెబ్బతిన్నాయి. తెలంగాణ జిల్లాలలో ఇళ్ళు నీట మునిగిపోగా రహదారులన్నీ పాడయి పోయాయి. ఎక్కడ చూసినా గుంతల మయమే. ఇళ్ళల్లోకి విషపు పురుగులు ప్రవేశించాయి. రోగాలు చుట్టు ముట్టాయి.ఆసుపత్రులు ఖాళీ లేకుండా పోయాయి. బీద బిక్కి చేతిలో డబ్బులు లేక విలవిల్లాడి పోయారు. కొందరు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయి మరణించారు. ఎన్.డి.ఆర్ ఎఫ్. ఎస్.డి.ఆర్. ఎఫ్. దళాలు చేతనయినంత సహాయం చేసాయి. ఇటువంటి ప్రకృతి ప్రళయాలు సంభవించినప్పుడు వాటిని ఒడుపుగా తట్టుకొని పైన ఉదహరించిన ఉపద్రవాల నుండి సురక్షితంగా బయటపడే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టవలసిన గురుతర బాధ్యత కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నిజాయితీకి తూట్లు

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యావ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి. ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియా మకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పనిఒకటే.కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్ని రకాలఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒకరూపంలో పనిచేయించుకొని పబ్బంగడుపుకొనే ధోరణే తప్ప మాన వతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు.అంతే కాదు గెస్ట్ లెక్చరర్ల వంటికొన్ని నియామకాలలో తమ కనుకూలురను నియమించు కొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## తగ్గిన పేదరికం..

భారత్‌లో పేదరికం భారీగా తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంకు గణాంకాలు పేర్కొన్నాయి.ఈ లెక్కలు చెప్పిన వారు పట్టణాల్లో గ్రామాల్లో సర్వేలు చేసే చెప్పాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోలేనివారు గంజి నీళ్లకు కష్టపడుతున్నారు. మన దేశం చాలా పేద దేశమని పూర్వ రిజర్వుబ్యాంకు గవర్నరు రఘురామ్ రాజన్ ఈ మధ్యనే అన్నారు. ఈ పేదరి కంలోఉద్యోగం చేసి రిటైర్ అయిన వారు కూడా ఉన్నారు.

- ఎం. రామారావు, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మానవ అక్రమ రవాణా నిరోధంలో విఫలం!

**అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్థుల వలే షెల్టర్‌హోమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచడం భావ్యంకాదు. అందుకు ప్రత్యామ్నయంగా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది. తద్వారా వారు సమాజంలో కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా బాధిత మహిళలు కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ, వాటి అమలు కోసం ఏర్పాటు చేసే కమిటీలలో సెక్స్ వర్కర్లు, అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి ప్రాతినిధ్యం కల్పించవలసి ఉంది. బాధితులు తమ హక్కులు తిరిగి పొందేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు స్పష్టమైన, పటిష్టమైన విధానాలు, సంస్కరణలతో ప్రభుత్వాలు వీరిని అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం ఉంది.**



శిరందాసు నాగార్జున

మానవ అక్రమ రవాణా, వ్యభిచారం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. మానవ అక్రమ రవాణా విషయంలో ఆడ, మగ తేడాలేదు. అయితే, ఆడపిల్లలే అధికంగా ఉన్నారని సమాచారం. బాలికలను, మహిళలను వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారు. అవయవాల కోసం కూడా మానవ అక్రమ రవాణా జరుగుతోంది. రాష్ట్రంలో మహిళా సెక్స్ వర్కర్లు గణనీయంగా ఉన్నారు. ఓ పక్క అక్రమ రవాణా, మరోపక్క ఆర్థిక పరిస్థితుల వల్ల సెక్స్ వర్కర్ల సంఖ్య పెరుగుతోంది. ఇది చాలా ఆందోళనకరమైన అంశం. ఒక నివేదిక ప్రకారం 2021లో 1,33,447 మంది మహిళా సెక్స్ వర్కర్లతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండగా, 2024లో 1,19,367 మందితో రెండవ స్థానంలో ఉంది. మానవ అక్రమరవాణా, వ్యభిచారం నిరోధించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఈ అంశాన్ని ప్రభుత్వాలు ఏవీ తీవ్రంగా పరిగణిస్తుట్లు కనిపించడంలేదు. ఇందుకోసం రాష్ట్రంలో ఓ పటిష్టవంతమైన వ్యవస్థలేదు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏహెచ్‌టీయూ)లను ఏర్పాటు చేశారు. వాటికి పోలీస్ స్టేషన్ హోదా కల్పించారు. అయితే, ఇప్పటి వరకు ఏ ఒక్క యూనిట్‌లో ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నేరుగా నమోదు చేయలేదు. స్థానిక పోలీస్ స్టేషన్‌లు తమ వద్ద ఉన్న పిల్లలు, యువతుల మిస్సింగ్, అక్రమ రవాణా కేసులు ఈ మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్‌కు బదిలీ చేయవలసి ఉంది. ఆ కేసులను ఏహెచ్‌టీయూలు స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాలి, కానీ వాస్తవ పరిస్థితుల్లో అలా జరగడం లేదు. దాంతో ఆ కేసులు విచారణ నీరుగారిపోతోంది. గత 5 ఏళ్లుగా కనీసం 10 శాతం మంది నిందితులకు కూడా శిక్షలు పడలేదు. శారీరక దోపిడీ లేదాలైంగిక దోపిడీ, బానిసత్వం, దాస్యం లేదా అవయవాలను బలవంతంగా తొలగించడం, పిల్లలు, మానవ అక్రమ రవాణా ముప్పును ఎదుర్కోవడానికి భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 370, 370తి ఉన్నాయి. లైంగిక వేధింపులు, దోపిడీనుండి పిల్లలను రక్షించడానికి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణపోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం చేశారు. బాలికలు, మహిళలను అమ్మడం, కొనడం, స్త్రీలు, పిల్లల అక్రమ రవాణాకు సం బంధించి భారతీయ శిక్షాస్మృతిలో నిర్దిష్ట చట్టాలు అనేకం ఉన్నాయి. ఇన్ని చట్టాలు, జీఓలు ఉన్నప్పటికీ ఫలితంలేదు. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫల మవుతోంది. బాధిత బాలికలకు, మహిళలకు తగిన రీతిలో పునరావాసం, పరిహారం లభించడంలేదు. 2016 నుండి 2022 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 2,460 మందిని అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నుంచి రక్షించారు. వారిలో పది శాతం మందికి కూడా పునరావాస సహాయం లభించ



లేదు. దీని వలన వారు తిరిగి లైంగిక దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉంది. అక్రమ రవాణాదారులకు శిక్ష విధించేరేటు 8 శాతం మించిలేదు.వీరికి అందాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఏవీ అందలేదు. పునరావాస కార్యక్రమాలు, నష్టపరిహారం అందించడంలో ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ముఖ్యంగా నల్సా (నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ) వారు 2015లో రూపొందించిన పథకం ప్రకారం నరక కూపాల నుంచి విముక్తి పొందిన ప్రతి మహిళకు లేదా బాలికకు లక్ష రూపాయల నుంచి రూ.8 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. అదేవిధంగా, జీవో ఎంఎస్ నెంబర్ 28ప్రకారం విముక్తి పొందిన బాధితులకు రూ.20 వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలి. కానీ, విముక్తి పొందినవారిలో ఐదు శాతం మందికి మించి ఆర్థిక సహాయం అందలేదు. బాధితులకు రక్షణ కరువైంది. బాధితుల పిల్లలు వివక్షకు గురవడం మరో తీవ్రమైన అంశం. ఇది బాధిత మహిళలకు అయిన గాయాలను ఇంకా తీవ్ర చేస్తోంది. సెక్స్ వర్కర్లను అనధికారిక కార్మికులుగా పరిగణించి, వారికి అందించే అన్ని సంక్షేమ పథకాలు వీరికి కూడా వర్తింపచేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కావడంలేదు. న్యాయవ్యవస్థ కూడా ఈ బాధిత మహిళలు, బాలికలరక్షణ, వారి పునరావాసం, ఉపాధి వంటి విషయాలలో ప్రత్యేక దృష్టి సారించవలసి ఉంది. సెక్స్ వర్కర్లను, వ్యభిచార గృహాలు, అక్రమ రవాణా నుంచి రక్షించబడినవారి సంక్షే మం కోసం అక్రమరవాణా బాధిత మహిళల రాష్ట్ర సమాఖ్య విముక్తి, హెచ్ఈఎల్‌పీ(సొసైటీ ఫర్ హెల్ప్ ఎంటైర్ లోయర్ అండ్ రూరల్ పీపుల్)వంటి స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఏళ్లు గా కృషి చేస్తున్నాయి. బాధిత మహిళల తరపున పోరాటం చేస్తున్నాయి. అయినా, ప్రభుత్వాల నుంచి తగినంత స్థాయిలో స్పందన రాకపోవడం బాధాకరం. విముక్తి పొందిన బాలికలు, యువతుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిపెట్టవలసి ఉంది. వారికి న్యాయం, గౌరవం, ఉపాధి, ఆర్థిక భద్రత కల్పించడం వంటి అంశాల విషయమై ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉంది. వ్యభిచారం, అక్రమ రవాణా నుండి బయటపడేవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించాలి. దానిని పటిష్టవంతంగా అమలు చేయాలి. వారు మళ్లీ గౌరప్రదంగా సమాజంలో బతికే వెసులుబాటు కల్పించాలి. వ్యభిచారం,అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి రక్షణ, సంక్షేమం, నష్ట పరిహారం కోసం సింగిల్ విండో విధానం ద్వారా వారు ప్రయోజనాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్థుల వలే షెల్టర్‌హోమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచడం భావ్యంకాదు. అందుకు ప్రత్యామ్నయంగా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది.తద్వారా వారు సమాజంలో కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా బాధిత మహిళలు కోసంఅమలు చేస్తున్న వివిధసంక్షేమ పథకాలు, సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ, వాటి అమలు కోసం ఏర్పాటు చేసే కమిటీలలో సెక్స్ వర్కర్లు, అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి ప్రాతినిధ్యం కల్పించవలసి ఉంది.బాధితులు తమ హక్కులు తిరిగి పొందేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు స్పష్ట

# భారత్, చైనా సంబంధాల్లో కొత్త పరిణామాలు

సి.హెచ్.ప్రతాప్

భారత్, చైనా సంబంధాలు ఎన్నాళ్లుగానో ఉద్రిక్తతలతో, విరుద్ధ సంకేతాలతో నిండిపోయి ఉన్నాయి. సరిహద్దు వివాదాలు, సైనిక ఉద్రిక్తతలు తరచూ ఇరుదేశాల మధ్య ఉద్విగ్న వాతావరణాన్ని సృష్టిస్తుంటే, మరోవైపు వాణిజ్య రంగంలో మాత్రం అపూర్వ స్థాయిలో పరస్పర ఆధారపడుతున్న దృశ్యం కనబడుతోంది. ఇటీవల జరిగిన బ్రిక్స్ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన భేటీ ఈ సంబంధాలకు కొత్త ఊపిరి నింపినట్లైంది. ఇరువురు నాయకులు సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయ స్థాయిలో చర్చలు కొనసాగించాలని అంగీకరించడం, పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించే సంకేతంగా భావించబడుతోంది. ఈ సమావేశం తక్షణ ఫలితాలను ఇవ్వకపోయినా, రెండు దేశాల మధ్య ఏర్పడిన గోడలను కొంతమేర దాటే ప్రయత్నంగా చూడవచ్చు. అయితే, సరిహద్దు సమస్యల విషయంలో పూర్తి స్థాయి పరిష్కారం ఇంకా అందని ద్రాక్షగా మిగిలిపోవడం సమస్య క్లిష్టతను బయటపెడుతోంది. గల్వాన్ లోయ ఘర్షణతర్వాత ఇరుదేశాల మధ్య ఏర్పడిన అనుమానాలు ఇంకా తొలగిపోలేదు. చైనా తరచూ సరిహద్దు వద్ద కొత్త మౌలిక వసతులు నిర్మించటం, భారతదేశం కూడా తన సైనిక సన్నాహాలను పెంచటం ఇవి పరస్పర నమ్మకానికి పెద్ద అడ్డంకులుగా మారుతున్నాయి.ఇక వాణిజ్య రంగం పూర్తిగా భిన్న దృశ్యాన్ని చూపిస్తోంది. భారత్-చైనా ద్వైపాక్షిక వాణిజ్యం గతే డాదిలోనే 136 బిలియన్ అమెరికన్ డాలర్ల ను దాటింది. ఇందులో భారత్ చైనాపై అధికంగా ఆధార పడిన దృశ్యం కనిపిస్తోంది.



ఔషధాల ఉత్పత్తి, ఎలక్ట్రానిక్స్, పరికరాల రంగాల్లో చైనా సరఫరాలు భారత్‌కు అనివార్య మవుతున్నాయి. ఈ విరుద్ధతల కలయికే ఇరుదేశాల సంబం ధాల అసలు స్వరూపాన్ని ప్రతిబింబిస్తోంది. మోదీ- జిన్ పింగ్ సమావేశం కనీసం ఈ సంబంధాలను సరైన దిశలో మళ్లించాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. సరిహద్దు వివాదాలు పరిష్కార దిశగా కదిలితే, వాణిజ్య సంబంధాలు మరింత బలపడటమే కాక, ఆసియా ఖండంలోని శాంతి, స్థిరత్వం, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. భారత్, చైనా ప్రపంచంలో అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు కావడంతో, వీరి మధ్య సహకారం లేకుండా ప్రపంచ వేదికపై పెద్ద మార్పులు సాధ్యం కావు. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలపరచడానికి కొన్ని కీలకమైన చర్యలుఅవసరం. లడఖ్, అక్సాయ్ చిన్, అరుణాచల్‌ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో సరిహద్దు స్పష్టతపై స్థిరమైన ఒప్పందం కుదుర్చుకోవాలి. ఇరుదేశాల సైన్యాల మధ్య విశ్వాసం పెంచేందుకు హాట్‌లైన్ లు,సంయుక్త శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలి. భారత్ నుంచి ఎగుమతులను ప్రోత్సహించి, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే విధానాలను చైనా సహకరించాలి.విద్యార్థుల మార్పి డి కార్యక్రమాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజలమధ్య సాన్నిహిత్యం పెంచుకోవాలి. అలాగే వాతా వరణ మార్పు, ఉగ్రవాదం, గ్లోబల్ ట్రేడ్ వంటి సమస్యల్లో కలిసి పని చేస్తే రెండు దేశాల ప్రభావం మరింత బలపడు తుంది. అందుకే ఇరుదేశాలు పరస్పర అనుమానాలను పక్కనపెట్టి, విశ్వాస వాతావరణాన్ని పునరుద్ధరించే దిశగా కృషి చేయాలి. సరిహద్దు సమస్యలపై స్పష్టమైన చర్చలు, వాణిజ్యరంగంలో పరస్పర న్యాయమైన విధానాలు, సాం స్కృతిక, విద్యా మార్పిడి వంటి మార్గాల్లో సంబంధాలు మెరుగుపరిస్తే, భారత్-చైనా

# ఉచిత పథకాలు ఖజానా ఖాళీకి గ్యారంటీలు

పూసాల సత్యనారాయణ

ఎంకి పెళ్లి సుబ్బి చావు కొచ్చింది అన్న చందంగా ఉంది పాలకుల విధానాలు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు సర్కారీ ఖజానా ఖాళీచేసి అప్పులు కుప్పలుగా చేసి ప్రజల నడ్డివిరుస్తున్నారు. కేంద్రం అప్పు 200లక్షల కోట్లు. కేంద్రం చేసిన అప్పు 140 లక్షల కోట్లు. అప్పుల్లో 70శాతం ప్రధాని చేసింది. విదేశీ పర్యటనల కొరకు 1846 కోట్లు ఖర్చు పెట్టి11 ఏళ్లలో 144 దేశాలు చుట్టివచ్చి గ్లోబల్ లీడర్‌గా ఎదిగాడు. ఆదాయంలో 37శాతం వడ్డీ కట్టవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ నేతగా ప్రసిద్ధి చెందారు. దేశాభివృద్ధి ముక్కోటి దేవతలెరుగు, అప్పుల్లో మాత్రం పరుగో పరుగు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ల ఇంకెప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేది. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అదెక్కడా మచ్చుకైనా కానరాదు. లౌకిక రాజ్యంలో దేశ ప్రధాని హిందూ భావజాలంతో పరిపాలన సాగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఎలక్షన్ కమిషన్‌తో కుమ్మక్కై దొంగ నోట్లతో అధికారం చేబట్టారని తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొనుచున్నాడు. ఇదేకాకుండా పారిశ్రామిక దిగ్గజాలకు 16 లక్షల కోట్లు మాఫీచేశాడని, బ్యాంకు ఖాతాలో మినిమం బ్యాలెన్స్ ఉంచే స్థోమత లేని పేదల నుండి 8500కోట్లు వసూల్ చేసి విమర్శలకు గురి అయ్యాడని సోషల్ మీడియా కోడైకూస్తున్నది. కేంద్రం ఇలా అప్పులు చేసుకొంటూ ప్రజాధనం వృధా చేస్తూనే రాష్ట్రాలు అప్పు చేయవద్దని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మతానికి అంటిపెట్టుకొని ఉన్న పాలనతో అభివృద్ధి చెందడం అనేది గొంతెమ్మ కోరికే అవుతుంది. అందుకే అన్నాడు అరుణ్ ప్రకాశ్ నావికా దళ మాజీ చీఫ్ 'ఓ పక్క చైనా జపాన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సుతో యంత్ర రంగాలలో పోటీపడి ఎదుగుతుంటే మనం మాత్రం గుళ్లు, గోపురాలు, మక్కాలు, మసీదులు, చర్చ్‌లు గురుద్వారాలంటూ కాలాన్ని వృధా చేస్తున్నాం' ఇది నగ్నసత్యం. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఒరిగింది ఏమి లేదు. చిల్లి కుండలో పోసిన నీరు లాగా వృధా అవుతుంది. తద్వారా ప్రజాధనం ధనవంతుల చేతికే పోతుంది. ఆర్థిక నియంత్రణ గాడి తప్పి అనేక దుష్పరిణామాలకు దారి తీస్తుంది. అభివృద్ధి హామీలు పక్కకు పెట్టి మతపరమైన రాజకీయాలకు ముందుకు రావడం ప్రతిపక్షాల తీవ్ర విమర్శలకు కారణమవుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ మాటలు ప్రస్తావించవలసి వస్తుంది.'సిరా చుక్కమౌనం వహిస్తే మద్యం చుక్క రాజ్యమేలుతుంది.మేధావులు మౌనం వహించినంత కాలం మూర్ఖులు రాజ్యం ఏలుతారు'యదార్థవాది లోక విరోధి. తెలంగాణ ప్రభుత్వం విషయానికి వస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలలో విశ్వాసం క్రమేణా కోల్పోతుంది.ఈ బలహీనతనుఆసరా చేసుకొని సొంత పార్టీ నాయకులే గాకుండా ప్రతిపక్షాలు చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుక పడుతున్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాలలో లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చోటు చేసుకున్నట్లు వార్తలు చక్కెర్లు కొట్టాయి. బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పథకాలు ఆదాయానికి మించి ఉండడంతో అవే పథకాలు కొనసాగించుటకు తలకుమించిన భారమై తలలు పట్టుకుంటు




న్నారు. ఖర్చు చేసే ముందు ఆలోచన లేకనే ఈ ఇబ్బందులు. ఆర్థిక క్రమశిక్షణ లేని పనులు రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నాయి. ఆసరా పింఛను పథకాలకు ఆసరా లేకుండా పోయింది. వికలాంగులు,ఒంటరి మహిళలు ఆర్థిక సహాయం అందక లబోదిబో అని మొత్తుకొంటున్నారు. ఇంకో దిక్కు ఆర్టీసీ సంస్థకు లక్షల కోట్ల రూపాయలు మహిళల ఉచిత ప్రయాణాలకు చెల్లించుతున్నారు. తెచ్చిన అప్పులపై వడ్డీకి కూడా సరిపోవడం లేదని పాలకులు చెబుతున్నారు. 'మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ వైఖరి. బోనాల పండుగకు ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి వేడుకలు చెయ్యడమేమిటి? సంస్కృతి సంప్రదాయం పేరిట ప్రజాధనం వృధాకాక మరేమిటి?ఇది అసమర్థ పరిపాలనకు కొండంత నిదర్శనం.ప్రభుత్వకార్యాలయాలకు, విద్యాసంస్థలకు సొంత భవనాలు ఉన్నాయా? సరిపోయే సిబ్బందిఉన్నారా? అద్దెభవనాలు ఎందుకు? కులభవనాలు కట్టడం అవసరమా? గాడి తప్పిన ఆర్థిక క్రమశిక్షణ పాలకులకు గొడ్డలి దెబ్బ. ప్రభుత్వ ఖజానా ఖాళీచేసి అప్పులు కుప్పలుగా తెస్తే ఆ భారంఎవరు మోయాలి? ప్రజలే కదా? పాలకులు సొంత జేబు నుండి ఖర్చు పెడుతున్నారా?. మేధస్సు ఉపయోగించకుండా చెమట చిందించకుండా ఉచితాలతో లబ్ధిపొందడం అనేది ప్రకృతికి సిద్ధాంతానికి విరుద్ధం. అధికారం కొరకు రాజకీయ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారు.పనిచేయకుండా కూర్చోని తింటే హిమాలయాలు కూడా కరిగిపోతాయి. సోమరిపోతులుగా తయారై తన కాళ్లపై తాను నిలబడకుండా మానసిక,శారీరిక,వికలాంగులై ప్రభుత్వాలకు గుదిబండగా తయారవుతారు ఇలా అయితే దేశమేగతి బాగుపడాలి?. ఆర్థికవ్యవస్థ విషయంలో అరిస్టాటిల్ చెప్పినది ఆచరణీయం ఆమోదయోగ్యం 'నీవు సంపాదించే దాని కన్న తక్కువ ఖర్చు చేయగలిగితే నిన్ను మించిన ఆర్థిక నిపుణుడు ఉండడు' ఇది పాటించే ప్రభుత్వాలు కనబడితే ఒట్టు పాలనా యంత్రాంగంలో ఆర్థిక నిపుణులు ముఖ్య సలహాదారుల సేవలు ఎక్కడా కనబడవు సెక్రటేరియట్‌లో అనవసరమైన పోస్టులను కలుపు మొక్కల్లా ఏరివేయాలి.ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణాలెందుకు? ఒకరి సిగలు ఒకరు పట్టుకొని దారుణంగా కొట్టుకోవడానికా! ఓవర్ లోడ్ చేసుకొని బస్సుప్రసవ వేదన పడి ఆక్సిడెంట్‌లు కావడానికా? కండక్టర్ డ్రైవర్‌ల పై దాడులు చేయడానికేనా? తగిలించి తమాషా చూసే ప్రభుత్వాలు ఫలితం అనుభవించక తప్పదు. 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు తెలంగాణ రాష్ట్రం నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల తెగులు వేరే రాష్ట్రాలకు క్రమేణా కరోనాలా పాకుతుండడం చూస్తున్నాం. రాష్ట్రాలు అప్పుల పాలై సునామీలా వచ్చేదుష్పరిణామాలు ఎదుర్కోక తప్పదు. తెలంగాణ ప్రభుత్వం అప్పుల ఊబిలో ఎంత లోతు వరకు దిగబడిందో. 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వం అప్పులు రూ.350520.39కోట్లని ఆర్థిక శాఖ వెల్లడించింది.ఎం.పి రఘునందన్ రావు ప్రశ్నకులిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. 10ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 314545 కోట్లు అప్పులు చేసినట్లు తేల్చింది. 2014-2015లో రాష్ట్ర అప్పులు 69603.87 కోట్లు. ఉచిత పథకాలు ఎన్నికల ముందు కురిపించే వరాల జల్లులు. ఓటు కోసం వేసే చిక్కువలలు. తాత్కాలిక సంతోషం మాత్రమే శాశ్విత పరిష్కారాలు ముమ్మాటికి కావు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కాకుండా అప్పులు చేయకుండా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపాలంటే ప్రజాస్వామ్యం చిగురులు తొడిగేలా ఉండాలంటే ఉచితాలకు బదులు ఉపాధి మార్గాలు చూపాలి. ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి ఉత్పత్తులు ఎగుమతులు విరివిగా పెరగాలి. ఒక్క దేశం పై ఆధారపడకుండా పలు దేశాలతో వాణిజ్య సంబంధాలు పెట్టుకోవాలి. మతానికి సంప్రదాయానికి సంబంధించిన ఖర్చులు చేయకుండా విద్య, వైద్య ,గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులపై ఫోకస్ చేయాలి. ఆ దిశగా ప్రభుత్వాలు అడుగులు వేస్తాయని ఆశిద్దాం.

04-9Pg5.qxd:04-9Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# భారత్, అమెరికా బంధం ఏకపక్షమే: ట్రంప్



**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** భారత్, అమెరికాల బంధం ఇప్పటివరకూ ఏకపక్షంగా కొనసాగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్ పై మొన్నటి వరకు అమెరికా ఎలాంటి సుంకాలు విధించలేదని, భారత్ మాత్రం అమెరికా వస్తువులపై 100 శాతం పన్నులు విధించిందని ఆరోపించారు. దీంతో భారత వస్తువులు అమెరికాలోకి డంప్ అయ్యేవనీ, అమెరికా మాత్రం భారత్ కు ఎలాంటి ఎగుమతులు చేయలేకపోయిందని చెప్పారు. భారత దేశం మనపై ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు విధిస్తుంటే మనమేమో ఫూలిష్ గా భారత్ పై అసలు సుంకాలే వేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సుంకాల వ్యత్యాసం వల్ల భారత వస్తువులు మన మార్కెట్ ను ఆక్రమించాయని, ఆ వస్తువులు ఇక్కడ తయారయ్యే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. భారత్ సుంకాల విధానం కారణంగా అమెరికా కంపెనీలు బయటకు వెళ్లి నిర్మాణాలు చేపడుతున్నాయన్నారు. ఈ మేరకు మంగళవారం ఓవెల్ కార్యాలయంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ పై విధించిన సుంకాలను తగ్గించే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య ఆర్థిక సంబంధాలు ఇన్నాళ్లూ ఏకపక్షంగా కొనసాగాయని, తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాకే మార్పు వచ్చిందన్నారు. అధిక సుంకాల కారణంగా హార్లే డేవిడ్ సన్ కంపెనీ భారత్‌లో ప్లాంట్‌ను నిర్మించి విక్రయాలు జరపాల్సి న పరిస్థితి వచ్చిందని ట్రంప్ ఆరోపించారు.

తాజాగా తాను విధించిన సుంకాల వల్ల వేలాది కంపెనీలు అమెరికాకు వస్తున్నాయని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.

# రష్యా నుంచి అదనంగా ఎస్-400 క్షిపణుల కొనుగోలు

## చైనా, అమెరికా, పాకిస్థాన్‌కు భారత్ చెక్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికాతో టారిఫ్స్ యుద్ధం, పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. మాస్కోతో చర్చలు ప్రారంభించింది. భారత్ ఇప్పటికే ఎస్400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్ 400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సి న మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించింది. ఇప్పుడు ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది. ఎస్ 400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్400 మిస్సైళ్లు సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు. ఎస్400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్ ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్30 ఎంకెఐ యుద్ధ విమానాలు, టీ90 ట్యాంకులు, ఏకే 203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.



# చైనా మిలటరీ పెరేడ్‌కు తండ్రితోపాటు పాల్గొన్న కిమ్ కుమార్తె

**బీజింగ్, సెప్టెంబరు 3:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన రాజకీయ వారసురాలు ఎవరనే దానిపై మరోసారి బలమైన సంకేతాలు పంపారు. చైనాలో జరిగిన భారీ సైనిక కవాతుకు ఆయన తన 13 ఏళ్ల కుమార్తె కిమ్ జు యేతో కలిసి హాజరయ్యారు. ఒక విదేశీ పర్యటనకు కిమ్ తన కుమార్తెను వెంట తీసుకురావడం ఇదే మొదటిసారి కావడంతో, తదుపరి పాలకురాలు ఆమే అనే ప్రచారం ఊపందుకుంది. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై చైనా సాధించిన విజయానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఈ సైనిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కిమ్ నిన్న తన ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ రైలులో బీజింగ్ చేరుకున్నారు. రైలు దిగే సమయంలో ఆయన వెంటే కిమ్ జు యే కూడా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేయడం ఇది కొత్తేమీ కాదు. 2022లో తొలిసారిగా ఒక ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రం వద్ద ఆమె కనిపించారు. ఆ తర్వాత 2023లో జరిగిన మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవ పరేడ్‌లో కూడా తండ్రితో పాటు పాల్గొన్నారు. అప్పటి నుంచి పలు కీలక అధికారిక కార్యక్రమాల్లో ఆమె కనిపిస్తూనే ఉన్నారు. భవిష్యత్తులో పాలన తన వారసుల చేతిలోనే ఉంటుందని చెప్పడానికే కిమ్ ఇలా చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె వారసురాలు అనే వాదనలకు ఉత్తర కొరియా అధికారిక మీడియా కూడా బలం చేకూరుస్తోంది. మొదట్లో ఆమెను ప్రియమైన కుమార్తెగా పేర్కొన్న మీడియా, ఆ తర్వాత గౌరవనీయ కుమార్తెగా అభివర్ణించడం మొదలుపెట్టింది. దేశంలో అత్యున్నత గౌరవం ఉన్న వ్యక్తులకు మాత్రమే ఈ విశ్లేషణాన్ని వాడతారు. కిమ్ కూడా అధికార పగ్గాలు చేపట్టడానికి ముందు గౌరవనీయ కామ్రేడ్‌గా పిలవబడ్డారు. ఈ పరిణామాలన్నీ వారసత్వ ప్రచారాన్ని బలపరుస్తున్నాయి. అయితే, ప్రస్తుతం కిమ్ జు యే వయసు 13 సంవత్సరాలే కావడంతో, వారసత్వ మార్పిడికి ఇంకా చాలా సమయం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దక్షిణ కొరియా నిఘా వర్గాల సమాచారం ప్రకారం, కిమ్‌కు ముగ్గురు సంతానం కాగా, వారిలో కిమ్ జు యే రెండో సంతానం. అయినప్పటికీ, ఆమెకే పాలనా పగ్గాలు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.

# గనుల యజమాని నన్ను ప్రలోభ పెట్టాలనిచూసారు

## మధ్యప్రదేశ్‌లో న్యాయమూర్తి సంచలన ప్రకటనలు

**భోపాల్, సెప్టెంబర్ 3 :** అధికార బీజేపీ ఎమ్మెల్యే ఒకరు ఒక కేసులో తనను ప్రభావితం చేయడానికి, ప్రలోభ పెట్టడానికి నేరుగా సంప్రదింపులు జరిపాడని రాతపూర్వకంగా పేర్కొంటూ, ఆ కేసును విచారించనని ఒక జడ్జి బహిరంగంగా ప్రకటించడం బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది. గనుల కంపెనీ యజమాని, బీజేపీ ఎమ్మెల్యే సంజయ్ పాఠక్ కేసు విషయమై తనతో చర్చించడానికి ప్రయత్నించాడని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ మిశ్రా ఈ నెల 1న జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొని, ఆ పిటిషన్‌ను విచారించడానికి తిరస్కరించారు. జడ్జి నిర్ణయం కోర్టు రూములో బాంబులా పేలి న్యాయవర్గాల్లో సంచలనం సృష్టించింది. అధికార బీజేపీ ఎమ్మెల్యే తనను నేరుగా కలిసి, కేసు విషయమై ప్రభావితం చేయడానికి ప్రయత్నించాడని సిట్టింగ్ జడ్జి ప్రకటించడం ఇదే తొలిసారి. ఈ కేసును చూస్తే మైనింగ్ మాఫియా ఎంత శక్తివంతమైనదో అర్థమవుతున్నది. ఎమ్మెల్యే పాఠక్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన మైనింగ్ కంపెనీలు పలు అక్రమాలకు పాల్పడుతున్నాయని, దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా దర్యాప్తు సంస్థలు కూడా ఏమీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ కాట్నీకి చెందిన అశుతోష్ మను దీక్షిత్ ఈ ఏడాది జూన్‌లో హైకోర్టును ఆశ్రయించారు.

# దావణ్‌గెరే ఎస్పీపై ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలు కేసు నమోదు!



**దావణ్‌గెరే, సెప్టెంబరు 3:** కర్ణాటకలో ఓ బీజేపీ ఎమ్మెల్యే మహిళా పోలీస్ ఉన్నతాధికారిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దావణగెరె జిల్లా ఎస్పీ ఉమా ప్రశాంత్‌ను ఉద్దేశించి, ఆమె కాంగ్రెస్ నేతల ఇంట్లో 'పెంపుడు కుక్క'లా వ్యవహరిస్తున్నారంటూ హరిహర బీజేపీ ఎమ్మెల్యే బి.పి. హరీశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్వయంగా ఎస్పీ ఉమా ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం దావణగెరెలోని కేటీజే నగర్ పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దావణగెరెలో రిపోర్టర్స్ గిల్డ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్ మాట్లాడుతూ.. "నేనొక ఎమ్మెల్యేని. కానీ, ఎస్పీ నన్ను ఏదైనా కార్యక్రమంలో చూస్తే ముఖం చిట్లించుకుంటున్నారు. అదే కాంగ్రెస్‌కు చెందిన శమనూరు కుటుంబ సభ్యుల కోసం మాత్రం గేటు వద్ద పడిగాపులు కాస్తున్నారు. అచ్చం వాళ్లింట్లోని పోమరేనియన్ కుక్కలా ఆమె ప్రవర్తన ఉంటోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శమనూరు శివశంకరప్ప ఎమ్మెల్యేగా ఉండగా, ఆయన కుమారుడు ఎస్.ఎస్. మల్లికార్జున్ రాష్ట్ర మంత్రిగా, కోడలు ప్రభా మల్లికార్జున్ దావణగెరె ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొన్ని సంఘటనలను ఉదాహరణగా చూపుతూ, హరిహరలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్పీ తనను పట్టించుకోకుండా, అగౌరవంగా వేదికపై కూర్చున్నారని హరీశ్ ఆరోపించారు.

గాంధీ భవన్ వద్ద మండుటెండలో ఎంపీ ప్రభా మల్లికార్జున్ కోసం ఎస్పీ గంటల తరబడి ఎదురుచూశారు. నేనూ ప్రజాప్రతినిధినే, ఆమె కూడా ప్రజాప్రతినిధే. మరి ఈ వివక్ష ఎందుకని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నవారి అండ చూసుకుంటే మంచిదని ఎస్పీ భావిస్తున్నారని, కానీ ఇదంతా తాత్కాలికమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, ఇటీవల మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆర్.వి. దేశ్‌పాండే సైతం ఓ మహిళా రిపోర్టర్‌తో అనుచితంగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మహిళలపై రాజకీయ నాయకులు చేస్తున్న ఇలాంటి వ్యాఖ్యలపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నాం!

## బెల్జియం ప్రధాని అధికారిక ప్రకటన



**బ్రస్సెల్స్, సెప్టెంబరు 3:** ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతకు, పాలస్తీనా పట్ల పెరుగుతున్న అంతర్జాతీయ సానుభూతికి అద్దం పడుతూ బెల్జియం పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాలస్తీనాను పూర్తి స్థాయి దేశంగా గుర్తించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై పన్నెండు కఠినమైన ఆంక్షలను విధించనున్నట్లు కూడా స్పష్టం చేసింది. గాజాలో ఇజ్రాయెల్ బలగాలు జరుపుతున్న దాడులు, అక్కడ నెలకొన్న భయంకరమైన మానవతా సంక్షోభం, అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రివోట్ తెలిపారు. ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రివోట్ వెల్లడించిన ఆంక్షలలో ప్రధానంగా ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఉన్న అక్రమ నివాసాల నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై నిషేధం విధించారు. అలాగే ఇజ్రాయెల్ కంపెనీలతో ప్రభుత్వ ఒప్పందాలను సమీక్షించడం వంటివి కూడా ఇందులో ఉన్నాయి. తమ ఈ చర్య ఇజ్రాయెల్ ప్రజలకు వ్యతిరేకం కాదని కేవలం ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ, మానవతా చట్టాలను గౌరవించేలా ఒత్తిడి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ నిర్ణయం ద్వారా ఇజ్రాయెల్ సైన్యం, హమాస్ ఉగ్రవాదులపై ఒత్తిడి పెరుగుతుందని బెల్జియం భావిస్తోంది. పాలస్తీనాను దేశంగా గుర్తించింది ఒక్క బెల్జియం మాత్రమే కాదు. ఇప్పటికే ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా వంటి పలు పాశ్చాత్య దేశాలు ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని ప్రకటించాయి. ఈ దేశాలన్నీ కూడా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తాయి. స్పెయిన్, ఐర్లాండ్, నార్వే వంటి దేశాలు గత ఏడాదిలోనే పాలస్తీనాకు దేశ హోదాను కల్పించాయి. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్య దేశాలలో 147 దేశాలు ఇప్పటికే పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

# సంక్షిప్తంగా..

## లష్కరేకు అందిన నిధులపై దర్యాప్తు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన లష్కరే సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు పలు దేశాల నుంచి నిధులు అందినట్లు తేలింది. ఈ దాడి ఇన్వెస్టిగేషన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ వేగవంతం చేసింది. తాజాగా టిఆర్‌ఎఫ్‌కు ఏ దేశాల నుంచి నిధులు అందాయో అన్న వివరాలను వెల్లడించింది. ఇందుకోసం ఉగ్ర మూక చేసిన మొత్తం 463 ఫోన్‌కాల్స్ ను విశ్లేషించింది. వీటిల్లో ముఖ్యంగా పాకిస్తాన్, మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టిఆర్‌ఎఫ్‌కు నిధులు అందినట్లు గుర్తించింది. టిఆర్‌ఎఫ్‌కు మలేసియాకు చెందిన యాసిర్ హయత్ అనే వ్యక్తి రూ.9 లక్షలు అందించాడు.

## విమానంలో హరహరమహాదేవ అంటూ అల్లరి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** విమాన ప్రయాణంలో చోటు చేసుకునే కొన్ని ఘటనలు ప్రముఖంగా వార్తల్లో నిలుస్తుంటాయి. ముఖ్యంగా ప్రయాణికుల ప్రవర్తన చర్చకు దారితీస్తుంటుంది. కొందరు వ్యక్తులు తప్పతాగి వికృతచేష్టలకు పాల్పడుతుంటారు. మరికొందరు తోటి ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి ఇండిగో విమానంలో హల్‌చల్ చేశాడు. మద్యం మత్తులో మతపరమైన నినాదాలు చేస్తూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేశారు. ఢిల్లీ నుండి కోల్‌కతాకు వెళుతున్న ఇండిగో విమానం 6571లో ఓ ప్రయాణికుడు మద్యం మత్తులో గందరగోళం సృష్టించాడు. 31డీ సీటులో కూర్చున్న ప్రయాణికుడు విమానం గాల్లో ఉండగా 'హర హర మహాదేవ' నినాదాలతో హోరెత్తించాడు. క్యాబిన్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించాడు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో క్యాబిన్ సిబ్బంది అతడిపై అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ఆ మూడు దేశాల బాధితులు ఫ్రీగా భారత్‌లో తిరగొచ్చు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** పొరుగు దేశాల నుంచి వచ్చిన మైనారిటీలకు భారత ప్రభుత్వం పాస్‌పోర్టుల విషయంలో ఊరటనిచ్చింది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ దేశాల్లో మతపరమైన పీడనను భరించలేక భారత్‌కు వచ్చిన మైనారిటీలు (హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ, క్రిస్టియన్ మతస్తులు) మన దేశంలో పాస్‌పోర్టుగానీ, ఎలాంటి ట్రావెల్ డాక్యుమెంట్లుగానీ లేకుండా ఉండేందుకు కేంద్ర హోంశాఖ అనుమతినిచ్చింది. అయితే గత ఏడాది అమల్లోకి వచ్చిన సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ ఆక్ట్ ప్రకారం, 2014 డిసెంబర్ 31 కంటే ముందు పాక్, ఆఫ్ఘన్, బంగ్లాదేశ్‌ల నుంచి భారత్‌కు వచ్చిన మైనారిటీలకు మాత్రమే పాస్‌పోర్టు లేకున్నా నివాసం ఉండే అవకాశం ఉంటుంది. కానీ 2014 తర్వాత కూడా వచ్చిన చాలామంది మైనారిటీల పరిస్థితి దయనీయంగా మారుతుంది. అందుకే కొత్తగా అమల్లోకి వచ్చిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ - 2025' కింద తాజా ఆదేశాలు జారీచేశారు.


# మళ్లీ నవ్వులపాలయిన పాక్ ప్రధాని షరీఫ్



**బీజింగ్, సెప్టెంబరు 3:** పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను పాత ఇబ్బందే మళ్లీ వెంటాడింది. అంతర్జాతీయ వేదికపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎదుట ఆయన మరోసారి నవ్వుల పాలయ్యారు. మూడేళ్ల క్రితం జరిగిన ఘటనే పునరావృతం కావడంతో ఆయన ఇబ్బంది పడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా షెహబాజ్ షరీఫ్, పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇద్దరు నేతలు చర్చలు ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, షెహబాజ్ తన ఇయర్‌ఫోన్‌ను చెవికి సరిగ్గా పెట్టుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. అది పదేపదే జారిపోతుండటంతో ఆయన అసహనానికి గురయ్యారు. షెహబాజ్ అవస్థను గమనించిన పుతిన్, ముసిముసిగా నవ్వుతూ తన ఇయర్‌ఫోన్‌ను తీసి దాన్ని ఎలా పెట్టుకోవాలో చేతి సైగలతో చూపించారు. ఈ ఘటనతో పాక్ ప్రధాని తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సరిగ్గా ఇలాంటి ఘటనే 2022లో ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన సదస్సులోనూ చోటుచేసుకుంది. అప్పుడు కూడా పుతిన్ ఎదుటే షెహబాజ్ తన ఇయర్‌ఫోన్‌తో కుస్తీ పడ్డారు. అధికారులు సహాయం చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ వీడియో కూడా అప్పట్లో విపరీతంగా వైరల్ అయింది. 'బీజింగ్‌లో షెహబాజ్ హెడ్‌ఫోన్ జారిపోవడం చూసి పుతిన్ నవ్వారు. మళ్లీ అదే జరిగింది' అని ఓ నెటిజన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చైనా పర్యటనలో షెహబాజ్ షరీఫ్‌కు ఇదొక్కటే కాదు, మరికొన్ని ఇబ్బందికర సంఘటనలు కూడా ఎదురయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్‌తో కలిసి నడుస్తుండగా షెహబాజ్ ఒంటరిగా పక్కన నిలబడి ఉన్న వీడియో కూడా వైరల్ అయింది.

# కర్ణాటకలో మళ్లీ రాజకీయ అలజడి

## పార్టీలు మారుతున్నారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు



**బెంగళూరు, సెప్టెంబరు 3:** కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు. ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి)వెళ్లబోతున్నారన్నారు.

# ఆ ముగ్గురూ అమెరికాపై కుట్రపన్నుతున్నారు: ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లతో కలిసి జిన్‌పింగ్ అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. చైనా నిర్వహించిన భారీ సైనిక పరేడ్‌కు పుతిన్, కిమ్ హాజరు కావడంపై ట్రంప్ మండిపడ్డారు. బుధవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా మీరు కుట్ర పన్నుతున్నప్పుడు, వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జోంగ్ ఉన్‌లకు దయచేసి నా హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియజేయండని ఆయన వ్యంగ్యంగా పోస్ట్ చేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చైనా స్వాతంత్రం కోసం అమెరికా సైనికులు తమ రక్తాన్ని ధారపోశారని, ఆ త్యాగాలను జిన్‌పింగ్ ప్రభుత్వం గౌరవిస్తుందో లేదో చూడాలని ప్రశ్నించారు.

చైనా విజయం కోసం ఎందరో అమెరికన్లు ప్రాణాలర్పించారని, వారి ధైర్యసాహసాలను, త్యాగాలను చైనా గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

# పెర్‌ఫ్యూమ్ ఇకపై దేశీయంగా తయారీ..

## ఉత్తరాఖండ్‌లో యువతకు శిక్షణ



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 3:** పర్‌ఫ్యూమ్ అనగానే మనకు గుర్తొచ్చేది ఫ్రాన్స్ రాజధాని పారిస్ మాత్రమే. అయితే ఇకపై దేశీయ సువాసనలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉత్తరాఖండ్‌లోని స్కూల్ ఆఫ్ పర్‌ఫ్యూమరీ ఇన్‌స్టిట్యూట్ సిద్ధమైంది. దేశంలో పర్‌ఫ్యూమ్‌ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉత్తరాఖండ్‌లోని స్కూల్ ఆఫ్ పర్‌ఫ్యూమరీ ఇన్‌స్టిట్యూట్ పలు చర్యలు తీసుకుంటోంది. పర్‌ఫ్యూమ్‌లను తయారు చేసే విధానంపై యువతకు శిక్షణనిస్తోంది. పర్‌ఫ్యూమ్‌ల తయారీలో ఏఏ మొక్కలను వాడాలనే విషయంపై వారికి తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పర్‌ఫ్యూమ్‌లకు మంచి డిమాండ్ ఉండడంతో యువత దీనిని ఉపాధిగా కూడా చేసుకోవచ్చని సూచించారు. తాము తయారు చేస్తున్న ఉత్పత్తులకు త్వరలో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఇన్‌స్టిట్యూట్ నేతృత్వంలో తయారు చేసిన పర్‌ఫ్యూమ్‌లను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారని అన్నారు. అయితే దేశీయంగా సంప్రదాయంగా వేల సంవత్సరాల నుంచి పరిమళాలను తయారుచేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్.

04-09pg6exHMNWJQE.qxd:04-09pg6exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



# ప్రతి గ్రామంలోనూ బిజెపిని బలమైన పార్టీగా తీర్చి దిద్దాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**ఏలూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 3** బిజెపి నేతలు ప్రజానాయకులుగా మారి ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సారథ్యం యాత్రలో భాగంగా ఏలూరులోని క్రాంతి కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు విక్రమ కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏలూరు పార్లమెంటు జిల్లా కార్యకర్తలు శోభాయాత్రలో బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందుతోందని, ఆ స్ఫూర్తితోనే తాము సారథ్యం యాత్ర నిర్వహిస్తున్నామని మాధవ్ తెలిపారు. ప్రతి జిల్లాలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, కార్యకర్తలు సిద్ధాంతాల భూమికపై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ వంటి మహనీయుల త్యాగాలతో, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి నేతల కృషితో బలపడిన బిజెపి నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశానికి మంచి రోజులు తెస్తోందన్నారు. ప్రతి గ్రామంలోనూ బిజెపిని బలమైన పార్టీగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ఇంటికి వచ్చారని, ఈ విషయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని మాధవ్ సూచించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తుందని, పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. జాతీయ రహదారుల నిర్మాణం, హైవేల అనుసంధానం ద్వారా పర్యాటక, రవాణా రంగాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కొల్లేరు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, కొల్లేరు జీవవైవిధ్యాన్ని కాపాడుతూనే పాటు, అరాచక శక్తులను అణిచివేస్తామని మాధవ్ చెప్పారు. ఆక్వా ఎగుమతులకు చర్యలు తీసుకుంటామని, ఆక్వా రంగానికి ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం ఆలోచిస్తున్నామని ఆయన వివరించారు. చైనా, రష్యాలతో కలిసి ట్రంప్‌కు సమాధానం చెబుతామని, నిమ్మ మార్కెట్‌పై కార్యాచరణ రూపొందిస్తామని మాధవ్ పేర్కొన్నారు. ప్రజలు స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి, ఆర్థిక స్వావలంబనను దెబ్బతీసేవారికి బుద్ధి చెప్పడానికి స్వదేశీ ఉద్యమం చేపట్టాలని మాధవ్ పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు జిల్లా బిజెపి కార్యాలయాలను పరిపాలనా భవనాలుగా మార్చాలని మాధవ్ సూచించారు.



పర్యాటక శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు..

# అరకు కాఫీ, కూచిపూడి, ఎర్రచందనం ఉత్పత్తులు, చేనేతలు పర్యాటక బ్రాండ్స్:సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబర్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా తిరుపతితో పాటు ఇతర ప్రముఖ దేవాలయాల పట్టణాల్లో వీటిపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కోనసీమలో గ్రామీణ వాతావరణం అనుభూతి చెందేలా హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఎన్ఆర్ఐలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ హోమ్ స్టేలు అన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్షించారు. విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి, అనంతపురం, కర్నూలు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో నిరంతరం ఏదోక టూరిజం ఈవెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం గదుల నిర్మాణం, నూతన ప్రాజెక్టులు, పర్యాటక ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. నిర్దేశించిన గడువులోగా వేర్వేరు పర్యాటక ప్రాంతాల్లో బస కోసం హోటల్ గదులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10 వేల గదులు అందుబాటులోకి రావాలని సీఎం సూచించారు. అలాగే 2029 నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని కూడా చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక ప్రాంతాలు, టౌన్ షిప్ లతో పాటు పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సీఎం చెప్పారు. కొండపల్లి ఖిల్లా లాంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేలా ప్రైవేటు భాగస్వాములను గుర్తించాలన్నారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతో పాటు, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖలో డాల్ఫిన్ షో వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వివిధ పథకాల కింద రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద బొర్రా గుహలు, అరకు, లంబసింగిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. సూర్య లంక బీచ్ ఎక్స్ పీరియన్స్ ప్రాజెక్టు పనులను రూ.97 కోట్లతో చేపట్టామని.. 2026 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపైనా సీఎం ఆరా తీశారు. గండికోట టెంట్ సిటీని వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తైడ, అరకు, గండికోట, సూర్యలంక, బ్రిడ్జిలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద హేవ్ లాక్ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టును పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్ గా చేపట్టేలా ప్రాజెక్టులను తీసుకువచ్చే అంశం మీద దృష్టి సారించాలని సూచించారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఆకర్షణీయమైన బీచ్ ఫ్రంట్ లను గుర్తించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హెలీ, సీప్లేన్ టూరిజానికి సంబంధించి విజయవాడ-శ్రీశైలం, గండికోట బెంగుళూరు, విశాఖఅరకు లాంటి కొత్త మార్గాలను కూడా గుర్తించాలని స్పష్టం చేశారు. కోనసీమలో కాటేజ్ లైఫ్, విలేజ్ లైఫ్ వచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. సీ క్రూజ్ ప్రాజెక్టులతో పాటు రివర్ క్రూయిజ్ ను కూడా ప్రోత్సహించాలన్నారు. మరోవైపు విజయవాడలో దసరా ఉత్సవాలను మైసూరు ఉత్సవాల తరహాలోనే నిర్వహించేందుకు ప్రణాళిక చేసినట్టు అధికారులు తెలిపారు.

# పిఎస్‌లలో చాలని సిసికెమెరాలు

## హైకోర్టుకు అడ్వకేట్ కమిషన్ నివేదిక

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాత వార్తప్రతినిధి:** ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో తాను పరిశీలించిన ఆరు పోలీసు స్టేషన్లలో సగటున పది సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసినా సరే ఠాణాలోని మొత్తం ప్రాంతాన్ని రికార్డు చేయాలంటే అవి సరిపోవని అడ్వొకేట్ కమిషనర్ ఎమ్మార్కే చక్రవర్తి హైకోర్టుకు నివేదించారు. డిజిటల్ వీడియో రికార్డర్ (డీవీఆర్) నుంచి వీడియో ఫుటేజి పొందేందుకు తమకు అవకాశం లేదని పోలీసులు వెల్లడించినట్లు నివేదికలో పేర్కొన్నారు. విచారణను వాయిదా వేసిన ధర్మాసనం: ఏదైనా కేసు దర్యాప్తులో ఫుటేజీ అవసరమంటూ ఫిర్యాదు లేవనెత్తితే సంబంధిత ఎస్పీ కార్యాలయం నుంచి ఈ మెయిల్ ద్వారా పంపుతారని పోలీసులు వెల్లడించారని పేర్కొన్నారు. డీవీఆర్‌లో రికార్డయిన ఫుటేజీ ఎక్కడ ఉంటుందో తెలుసుకొని వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు సమయం కావాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) విష్ణుతేజ అభ్యర్థించారు. దీనికి అంగీకరించిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌లతో కూడిన ధర్మాసనం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. పోలీసుస్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయలేదంటూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో కోర్టుధిక్కరణ వ్యాజ్యం వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం ఆరు ఠాణాలను తనిఖీ చేసి నివేదిక ఇచ్చేందుకు న్యాయవాది ఎమ్మార్కే చక్రవర్తిని అడ్వొకేట్ కమిషనర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం కమిషనర్ హైకోర్టుకు నివేదిక సమర్పించారు. అందులో కొన్ని వివరాలు పొందుపరిచి ఉన్నాయి. ప్రతి పోలీసుస్టేషన్లో సగటున 10 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేశారు. మంగళగిరిలో 11 కెమెరాలు ఉన్నాయి. నల్లపాడు, పెనమలూరు ఠాణాల్లోని పై అంతస్తులను రికార్డు చేయడానికి కెమెరాలు లేవు. ఫుటేజి అవసరమైనప్పుడు తమకు పాస్‌వర్డ్ చెబుతారనీ, డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఎస్పీ కార్యాలయానికి చెందినవారు పాస్‌వర్డ్‌ను మారుస్తారని పెనమలూరు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో దసరాకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. బుదవారం ఆయన దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లుకు సింహాచలం దేవస్థానం నుండి తెప్పించిన క్యూఫ్రేంలను వినియోగిస్తున్నారు. పోటు నిర్మాణంలో పలు సూచనలు చేశారు. పలు చోట్ల దసరా కోసం చేస్తున్న పెయింటింగ్‌లు పరిశీలించారు. అన్నదాన భవనం నాణ్యతతో పనులు సాగాలన్నారు. ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణం పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ భక్తులకు మెరుగైన దర్శనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.2లక్షల విరాళాన్ని మచిలీపట్నంకు చెందిన సర్వ కృష్ణమోహన్ ప్రసాద్ దంపతులు బుధవారం విరాళంగా అందించారు. అలాగే విజయవాడకు చెందిన విశ్వశ్రీ ప్రాజెక్టు, ఆరోఫామ్స్ ప్రై లి. యాజమాని చింత శివ రామకృష్ణ రు.1,00,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపకనందిస్తున్న దృశ్యం

# సుప్రసిద్ధ రచయిత్రి కోకా విమలకుమారి మృతి

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** డా ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, సుప్రసిద్ధ రచయిత్రి కోకా విమలకుమారి విజయవాడలోని స్వగ్రహంలో ఈరోజు కన్నుమూశారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో ఇంటివద్దనే వుంటున్నారు. ఆమె వయసు 82 సంవత్సరాలు. విమలకుమారి కృష్ణాజిల్లా పులిగడ్డలో 1943 జులై 15న జన్మించారు. ఆదిని సుబ్బారావు శేషమ్మ తల్లిదండ్రులు. ఎం.ఏ తెలుగు లిటరేచర్ చేశారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేసి 2001లో ఉద్యోగ విరమణ పొందారు. భర్త కోకా నాగేంద్రరావు ఇప్పటికే కన్నుమూశారు. తెలుగు భాషా చైతన్య సమితి కార్యదర్శిగా, డా. ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలిగా అటు భాషకూ, సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారు. వివిధ సాహితీ సంస్థలకు ఆమె సేవలందించారు. అక్షర సందేశం, అరుణిమ కోసం, నిశ్శబ్ద వేదన, నవ్యపథం కవితా సంపుటాలు, తరుణీ తరంగాలు, విమలభారతి, కనుపర్తి వరలక్ష్మమ్మ జీవితంసాహిత్యం, శ్రీకృష్ణదేవరాయ ప్రతిభాపుష్పంవ్యాస సంపుటాలు, పున్నమి నవ్వింది, మనసు కదిలింది కథా సంపుటాలు వెలువరించారు. 1988లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి చేతులమీదుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది పురస్కారం, ఢిల్లీ తెలుగు అకాడమీ వారి ఉత్తమ కవయిత్రి పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి ఉత్తమ కవయిత్రి పురస్కారం, ఫౌండేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ వారిచే ఉత్తమ కవయిత్రి ఉగాది పురస్కారం, నాళం కృష్ణారావు డా ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ అవార్డు, వి. ఆర్. నార్ల స్మారక విశిష్ట సేవా అవార్డు,యునెస్కోఖి ఇంటర్నేషనల్ రేపల్లె వారి అవార్డు, వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ వారిచే ఉత్తమ కవయిత్రి పురస్కారం, నెల్లూరి వారిచే నాగభైరవ కోటేశ్వరరావు స్మారక సాహితీ స్ఫూర్తి అవార్డు, పెన్నా రచయితల సంఘం వారి పురస్కారం 2013, ఇన్నర్వీల్ క్లబ్ ఏలూరువారిచే ఉత్తమ రచయిత్రి అవార్డు, తెలుగుభాషోద్యమ సమాఖ్య, గుంటూరు వారి ప్రతిభా పురస్కారం,

నల్లూరి బసవ శంకర కళాపీఠం, విజయవాడ వారి పురస్కారం, పి.ఎమ్.కె.ఎమ్.ఫైన్ ఆర్ట్స్ వారి సేవారత్న అవార్డు, సాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ వారి బాలసేవారత్న అవార్డు, ఆకాశవాణి స్వర్ణోత్సవాల సందర్భంగా అప్పటి మంత్రివర్యులు మండలి బుద్ధప్రసాద్ గారిచే ఉత్తమ రచయిత్రి పురస్కారం అందుకున్నారు. డా ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ గారి చేతుల మీదుగా కవితరంగిణి బిరుదు, యునెస్కో రేపల్లె వారి సాహితీ సరస్వతిఖి బిరుదు, సాయిమంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి బాలసేవారత్న బిరుదు పొందారు.

# లిక్కర్ కుంభకోణంలో విజయానందరెడ్డికి లింకులు

## - చిత్తూరులో సిట్ దర్యాప్తు బృందం విస్తృతంగా తనిఖీలు

చిత్తూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం కల్గిస్తున్న లిక్కర్ స్కాం లింకులు జిల్లా కేంద్రం చిత్తూరుకు చేరాయి. లిక్కర్ కుంభకోణంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి ఎంసి విజయానందరెడ్డికి లింకులు వున్నాయని నిర్ధారణకు వచ్చిన సిట్ ప్రత్యేక బృంద అధికారులు బుధవారం చిత్తూరులోని ఎంసి విజయానందరెడ్డి ఇంటిని చుట్టుముట్టారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సిట్ ప్రత్యేక బృందం ఎంసి విజయానందరెడ్డి ఇంటిని విస్తృతంగా తనిఖీలు చేస్తూనే వున్నారు. గత వైకాపా ప్రభుత్వం అధికారంలో వున్న ఐదేళ్ళలో పెద్ద ఎత్తున లిక్కర్ కుంభకోణంకు పాల్పడిందని భావించి రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేపట్టడానికి ప్రత్యేక సిట్ బృందంను ఏర్పాటు చేసింది. ఈ సిట్ ప్రత్యేక బృందం ఇప్పటికే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిని అరెస్టు చేయడంతో వారిద్దరు ప్రస్తుతం జైలులో రిమాండ్‌లో వున్నారు. అలాగే మద్యం కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు మోహిత్‌రెడ్డి ప్రమేయం సైతం వుందని భావించిన సిట్ ప్రత్యేక బృందం ఆయనను సైతం విచారణ చేస్తున్నారు. ఇటీవల మాజీ డిప్యూటీ సిఎం, గత మంత్రి వర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన నారాయణస్వామిని సిట్ అధికారులు దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో సిట్ అధికారులు పక్కా సమాచారంతో ఈ స్కాంలో చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంసి విజయానందరెడ్డికి లింకులు వున్నాయని భావించి బుధవారం సిట్ అధికారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. గత ప్రభుత్వంలో ఎంసి విజయానందరెడ్డి మద్యం డిపోల నుండి మద్యం షాపులకు మద్యం సరఫరా చేయడానికి వాహనాలు ఏర్పాటు చేసే కాంట్రాక్టర్ అని, ఈ క్రమంలో సిట్ అధికారులు విజయానందరెడ్డి ఇంటిని చుట్టూముట్టి ఆధారాల కోసం విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. అయితే సిట్ అధికారులు మాత్రం విజయానందరెడ్డి ఇంటి నుండి ఏమి స్వాధీనం చేసుకున్నారు! ఏం తనిఖీలు నిర్వహించారనే విషయం మాత్రం బయటికి పొక్కకుండా చేస్తున్నారు.




# ఏషియన్ మస్క్యూలో స్కెలిటల్ సొసైటీ అధ్యక్షునిగా డా విఎన్ వరప్రసాద్

**విజయవాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఏషియన్ మసూ క్యులో స్కెలిటల్ సొసైటీ అధ్యక్షునిగా ప్రముఖ రేడియాలజిస్టు డా విఎన్ వరప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమని పలువురు వక్తలు ప్రశంసించారు. ఇండియన్ రేడియాలజీ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు జివి మోహన్ ప్రసాద్ విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో డా వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పదవి నిర్వహిస్తున్న మొదటి బారతీయ రేడియాలజిస్టు డా వేమూరి నాగప్రసాద్ ఎంపికవడం గర్వకారణమన్నారు. డా వరప్రసాద్ మాట్లాడుతూ వివిధ దేశాల్లో గల సొసైటీలు, రేడియాలజీలోని మస్క్యూలో స్కెలిటల్ విబాగంలో వున్న పద్ధతుల అంతరాన్ని సరిచేసి, వాటిని అనుసందానం చేయడమనే నినాదంతో సింగపూర్లో నిర్వహించిన 27వ వార్షిక సమావేశంలో ఎన్నికైన తాను వచ్చే రెండేళ్లలో ఈ థీం లక్ష్యాన్ని నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో ఐఆర్ ఐఏ, సెంట్రల్ కౌన్సెల్ మెంబర్ డా చలసాని కులదీప్, ఐఆర్ఐ ఏ విజయవాడ చాప్టర్ ప్రెసిడెంట్ డా బి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# 10న అనంతకు సిఎం చంద్రబాబు రాక

## - బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు

**అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద బుధవారం రాత్రి ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి వద్ద, హార్మోని సిటీలో పలు స్థలాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.



సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి పర్యటన కో ఆర్డినేటర్, ఇతర ముఖ్యులు

# గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పూర్తయిన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ ప్రాజెక్టు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 3,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం పనులను రాయలసీమ జిల్లాలలోని అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొమ్మిది దశల్లో చేపట్టి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత కాలవ్యవధిలోపు ప్రాజెక్టు పనులను పూర్తి చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. దీంతో కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమీషనర్ మాధవి బృందం ఈ నెల 1న పాణ్యం-నంద్యాల మధ్య విస్తృత తనిఖీలు నిర్వహించి పలు సలహా,సూచనలతో అంచెలంచెలుగా నిర్ణీత వేగంతో రైళ్లు నడిపేందుకు సూచన ప్రాయంగా అనుమతులు మంజూరు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో 9దశల్లో పూర్తయిన డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. డోన్-పెండేకల్లు మధ్య 27.441కి.మీలను 8-3-2020నుంచి అందుబాటులోకి తెచ్చారు. పెండేకల్లు-ఎద్దులదొడ్డి మధ్య 8.581కి.మీలను 21-1-2021నుంచి, ఎద్దులదొడ్డి-మద్దికెర మధ్య 22.546కి.మీలను 22-2-2022న ంచి, బేతంచెర్ల-మల్కాపురం మధ్య 25.285కి.మీలను 26-3-2023 నుంచి,మద్దికెర- గుంతకల్లు మధ్య 10.748కి.మీలను 25-7-2023నుంచి, మల్కాపురం-డోన్ మధ్య 11.232కి.మీలను 26-11-2023నుంచి, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల మధ్య 6.233కి.మీలను 27-3-2024నుంచి, ఈ మార్గంలో అత్యంత కీలకమైంది నలమల్ల అటవీ ప్రాంతం ప్రారంభమయ్యే పాణ్యం-క్రిష్ణమ్మ కోన-బుగ్గానిపల్లి సిమెంట్ నగర్ మధ్య 19.035కి.మీలను 27-12-2024నుంచి, పాణ్యం-నంద్యాల మధ్య పూర్తి చేసిన 14.53కి.మీల డబ్లింగ్ రైలు మార్గాన్ని ఈ నెల 1న రైల్వే భద్రతా కమిషన్ విస్తృత తనిఖీలు నిర్వహించి వేగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ప్రత్యేక రైలు గరిష్ట వేగం 130కి.మీల మైలురాయిని చేరుకుంది.

# వైభవోపేతం.. కాణిపాకం రథోత్సవం -పోటెత్తిన భక్తజనం

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారికి రథోత్సవం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. ఈమేరకు వేకువజామున దేవస్థానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో పాటు రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే మహిళలు పెత్తఎత్తున పిండి తలిగలు వేసి మొక్కులు తీర్చుకున్నారు.తిరిగి మద్యాహ్నం 3 గంటలకు ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా.... పదాతి దళాలు, విచిత్ర వేషదారణలు, కోలాటాలు, చెక్కభజనలు, వివిధ రకాల వేషదారణలు, పిల్లనగ్రోవి,నృత్యాలు వంటి పలు రకాల వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. అలాగే రథోత్సవం సందర్భంగా ప్రధాన ఆలయాన్ని వివిధ రకాల స్వదేశీ,విదేశీ జాతి పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ సాయినాథ్,, రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడుల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# వరసిద్ధునికి ద్వారకా తిరుమల తరపున పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీద్వారకా తిరుమల దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీద్వారకా తిరుమల దేవస్థానం తరపున ఆలయ ఈఓ ఎం.సత్యనారాయణ మూర్తి దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు బుధవారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అధికారులకు దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన ద్వారకాతిరుమల ఈఓ, ఆలయ అధికారులు, సిబ్బందిని కాణిపాకం దేవస్థానం తరపున సత్కరించగా, ద్వారకా తిరుమల దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్, అధికారులు, సిబ్బందిని సత్కరించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం, ద్వారకా తిరుమల దేవస్థానం ఏఈఓ రమణరాజు,అధికారులు, అర్చకులు, కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనుంజయ, ధనపాల్, ఎస్వీ,కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు. అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు గురువారం భక్తి శ్రద్ధలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిచే సంకల్పం చేయించారు.ఆలయంలో నిత్యం జరిగే పూజలు,అభిషేకాలు,సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు.ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక కళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి తో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయూరారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి,ప్రధానార్చకులు కరుణాకర్ గురుకకుల్,సంబంధం గురుకుల్,దక్షిణామూర్తి శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కూలీ ఇంట్లో కొలువుల లక్ష్మి

మారుమూల గ్రామం.. సరైన రహదారి లేని ప్రాంతం... 20 ఏళ్లలో గ్రామంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగమూ రాలేదు. అలాంటిది ఏకంగా మూడు ఉపాధ్యాయ, ఒక సివిల్ పోలీసు ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు... రామలక్ష్మి.



విజయనగరం జిల్లా మెంటాడ కారణంగా కుంటినవలస గ్రామం రామలక్ష్మిది. అమ్మానాన్నలు పెదిరెడ్ల అప్పారావు, బంగారమ్మలకు సెంటు భూమి కూడా లేదు. దీనితో వ్యవసాయ కూలీపనులు చేసేవారు. తాము చదువుకోకపోయినా పిల్లలు మాత్రం బాగా చదువుకోవాలని కోరుకున్నారు. వాళ్లు ఉన్నతంగా ఎదిగితే చూడాలని కష్టపడి రామలక్ష్మిని ఆమె సోదరుడిని చదివించారు. వాళ్ల ఆశయాలకు అనుగుణంగానే రామలక్ష్మి కష్టపడి చదివి, చిన్నతనం నుంచి అన్ని తరగతుల్లో ప్రతిభ చూపారు. డిగ్రీ, ఆపై బీఈడీ పూర్తిచేసి... 2018లో ఎస్జీటీ ఉపాధ్యాయుల కొలువు కోసం డీఎస్సీ పరీక్ష రాశారు. అప్పట్లో 61వ ర్యాంకు వచ్చింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్ అనంతరం ప్రభుత్వం జీవో 63 విడుదలతో ఉద్యోగం పొందలేకపోయింది. 2021లో మాదిరెడ్డి మోహన్‌తో వివాహం జరగక తన ప్రయత్నం ఆపలేదు. 2021 23లో బీడీలో మేథ్స్, ఫిజిక్స్ పూర్తి చేశారు. 2024లో మెగాడీఎస్సీ రాశారు. ఈసారి మూడు విభాగాల్లో.. ఎస్టీ (జిల్లాలో 4వ ర్యాంకు), స్కూల్ అసిస్టెంట్ (మూడో ర్యాంకు), టీజీటీ (రెండో ర్యాంకు) కొలువులు సాధించారు. ఆమె ఏపీ కానిస్టేబుల్ కొలువునీ దక్కించుకున్నారు. ఇది నా కొన్నేళ్ల కల. మా నాన్న చదువుకోలేదు. మేమూ తనలా మిగిలిపోకూడదని బాగా చదివారు. నన్ను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చూడాలన్నది ఆయన కోరిక. మా గ్రామంలో 20 ఏళ్లుగా ఎవరూ గవర్నమెంట్ టీచర్ గా కొలువు సాధించలేదు. ఇప్పుడు నాకు ఒకేసారి ▫

# వెయ్యి గ్రామాలను అభివృద్ధి చేయాలి..

**అనగనగనగా అంటూ ఎవరు కథ మొదలు పెట్టినా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఆసక్తిగా వింటారు. ఈమె చెప్పేదీ కథలే! కాకపోతే జీవిత కథలు. వాటి ద్వారా పల్లెటూరు కళాకారులను ప్రపంచానికి పరిచయం చేయడం కాదు, వారి అభివృద్ధికి సాయపడుతున్నారు. సాహితీ దేవి. ఆమె యజ్ఞానికి తాజాగా ప్రభుత్వ సహకారమూ తోడైంది. గురించి తెలుసుకుందాం...**

అడవిపాలెంలో 80ఏళ్ల నేతకారుడు ఉండేవారు. నేతే జీవనభృతి. మగ్గం పాడైనా దానితోనే ఎలాగోలా నెగ్గుకొస్తున్నారు. ఆయన చీర నేసే వీడియో తీసి సోషల్మీడియాలో పెట్టా. మగ్గం రావడమే కాదు, అందిన సాయంతో ఆయనకి కాటరాక్ట్ సర్జరీ చేయించాం. ఇల్లూ కట్టించాం. ఎన్నో దేశాలకు చెందినవారి స్పందన ఆయన జీవితాన్ని మార్చింది. ఇలాంటి ఎన్నో కథలు... వాటిని ప్రపంచానికి పరిచయం చేయాలనుకుంటున్నా. మాది ఏలూరు. నా చిన్నతనమంతా భోపాల్లో గడిచింది. నాన్న రామ్ కుమార్ స్పెన్సరీ సీఈఓగా చేశారు. అమ్మ నాగమణి. సెలవుల్లో ఊరొచ్చినప్పుడు గోదావరి, స్థానిక వంటలు, నేత... వంటివన్నీ ఆకర్షించేవి. వాటికోసం... నానమ్మ, తాతయ్యలతో కలిసుండొచ్చనీ బీఫార్మసీ చీరలలో చదివా. అప్పుడు సహకరించిన నాయకులు, జాలర్లు, రైతులకు వేస్ట్ మేనేజ్‌మెంట్ మీద అవగాహన, వారి ఉత్పత్తులు మార్కెటింగ్ చేయడం చేశా. ఈ అంశాలపై పట్టు తెచ్చుకోవాలంటే పై చదువులకు అమెరికా వెళ్లా. అక్కడ సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌లో మాస్టర్స్, శ్రీలంకలో ఇంటర్న్‌షిప్ చేసి 2016లో తిరిగొచ్చా. ఎంఎన్‌సిలో, స్టార్టప్‌కి పనిచేశాక ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి నా కలల ప్రాజెక్టు 'ఇంపాక్ట్ సైంటిస్ట్' ప్రారంభించా. రాజమండ్రిలో నేత, క్రాఫ్ట్స్ వంటివి రూపొందడంపై లైవ్ డాక్యుమెంట్ తీసి.. వివిధ సంస్థల సాయంతో కళాకారులకు కావాల్సిన సాయాన్ని అందించేదాన్ని. అవసరమైతే నేనూ వాళ్లతో కలిసి పనిచేస్తుంటా. అలా వచ్చిందే 'గూడపల్లి సిల్క్' బ్రాండ్ కూడా. దీనికోసం 3-4 నెలలు అక్కడే ఉన్నా.

**ప్రభుత్వం తోడుగా...**



ఆపై నేను తమిళనాడులోని ఆరోవిల్లే అనే ఇంటర్నేషనల్ టౌన్‌షిప్‌కి వెళ్లాను. 3ఏళ్లు అక్కడో ఎన్‌జిఒకి డైరెక్టర్‌గా, 'బాంబూ సెంటర్' అనే మరో సంస్థకు సీనియర్ కన్సల్టెంట్‌గా చేశా. ఇంతలో తెలంగాణ 'వీహబ్'లో కమ్యూనికేషన్ స్ట్రాటజిస్ట్‌గా అవకాశమొచ్చింది. దాదాపు 300మంది ఆంత్రప్రెన్యూర్లకి బ్రాండింగ్, ఆలోచన స్టార్టప్‌గా తీసుకెళ్లడం వంటి వాటిల్లో సాయపడ్డాడు. ఆ సమయంలోనే... సొంత ఊళ్లో స్థానిక సంస్థల నైపుణ్యాలను వాడుతూ కల్పించే పెట్టుబడులకు పెట్టుబడి పెట్టే 'అల్సిసార్ ఇంపాక్ట్ అనే సంస్థతో పరిచయమైంది. వాళ్లతో కలిసి పశ్చిమబంగాలో 'ఎంపవరింగ్ విమెన్ గ్లోబల్లీ' ప్రాజెక్టులో పనిచేశా. మనసు ఆంధ్రా వైపు మళ్లింది. మనవాళ్లకి సాయపడాలని తిరిగొచ్చి సోల్ ఆఫ్ స్వదేశ్ ప్రారంభించా. దీనికోసం పనిచేస్తున్నప్పుడే ఏపీ ప్రభుత్వంలో టూరిజం డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా అవకాశం వచ్చింది. రూరల్ టూరిజం, బ్రాండింగ్ మార్కెటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ క్లస్టర్స్... ఇదివరకు దృష్టి పెట్టిన అంశాలే! కాకపోతే ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున, ప్రభావవంతంగా చేయొచ్చు. ప్రస్తుతం 100 గ్రామాలను గ్లోబల్ రూరల్ టూరిజం విలేజ్‌లుగా తీర్చిదిద్దబోతున్నాం.

**అప్పుడు నమ్మారు....** దాదాపు 15 ఏళ్ల క్రితం ఈ ప్రయాణం మొదలు పెట్టా. 250కి పైగా గ్రామాలు తిరిగా. ఎంతోమంది గ్రామీణులతో పనిచేశా. భాషా ఇబ్బందులొచ్చేవి. పల్లెవాళ్లు... త్వరగా నమ్మేవారు కాదు. ఏమన్నా నవ్వుతూ మళ్లీమళ్లీ వెళ్లేదాన్ని. వాళ్ల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేదాన్ని. ఫొటోలు తీసుకోవడానికి కాదు... నిజంగా సాయం చేస్తానని గుర్తించాకే నమ్మారు. ప్రేమ, ఓపికతో వాళ్ల హృదయాలను గెలిచా. కానీ వ్యక్తిగత జీవితానికే దూరమయ్యా. అయినా నా లక్ష్యం పెద్దది. కాబట్టే, ప్రతిచోటా నన్ను నేనుబట్టే తీర్చిదిద్దుకున్నా. ఈ నేర్చుకున్న అంశాలు, అనుభవం, నెట్‌వర్క్... ఇవే నా బలం. వెయ్యి గ్రామాలను అభివృద్ధి చేయాలి. కనీసం 100 గ్రామాలను మోడల్ పల్లెలుగా నిలపాలన్నవి నా కలలు. నాన్నెప్పుడూ 'నువ్వు స్పెషల్. నీకు నచ్చింది చెయ్యి. ఎవరికోసమూ మారొద్దు' అంటుంటారు. ఇంట్లో వాళ్ల అండతోనే నచ్చింది చేయగలుగుతోంది! ▫


# కురులకీ లేస్ అందం !












## ఫ్యాషన్ ఫ్యాషన్

అమ్మయా
మీలో అమ్మయ్యా ఎలాంటి సాదా చీర... దానికి హంగులద్దుతూ లేస్ వర్క్... ఒక్క చీరైనా ఇలా చేయించుకోని అమ్మాయి ఉండదు. బ్లవుజు అందాన్ని పెంచడానికి దీన్ని ఆశ్రయిస్తాం. మరి కురులకు పెడితే ఎలా ఉంటుంది... ఎప్పుడైనా ఇలా ఆలోచించారా? ఓవైపు శ్రావణం, మరోవైపు పెళ్లిళ్లు. వేడుకలకైతే కొదవే లేదు. ఇలాంటప్పుడు మన ఓటు సంప్రదాయ వస్త్రధారణకే! ఆ దుస్తులకు జోడీగా పూలు పెడితేనో, పూలజడ వేస్తేనో, జడబిళ్లలు, జడతోనో అలంకరిస్తే ఆ అందమే వేరు. అన్నీ చూడటానికి బాగానే ఉంటాయి. కానీ... కొద్దిసేపటికే భారంగా తోస్తాయి. మెడంతా పట్టేసినట్లుగానూ అనిపిస్తుంది. అలాగని ఊరికే కురులను వదిలినా, జడవేసినా బాగుంటుందా? దానికీ కాస్త మెరుపుల హంగులుంటేనే కదా అలంకరణ పూర్తయ్యేది కాబట్టే, ఈ లేస్ బ్రెయిడ్లకు ఆదరణ పెరుగుతోంది. గోటపట్టీ, స్టోన్, పెరల్ లెస్లన్నీ వీటికి అనువే బబుల్ బ్రెయిడ్, సింపుల్ జడ, ఫ్రెంచ్ ప్లీట్, సెమీ, ఫుల్ హెయిర్ లీవ్... ఎంపిక హెయిర్టైల్ ఏదైనా నప్పేస్తాయి. కావాలంటే ఈ ఫొటోలను చూడండి... ఈ స్టైల్సే అందుకు ఉదాహరణ. బాగా ఉన్నాయి కదూ! వేణినో కొన్ని పూలనో పైన పెట్టేస్తే సరి. జడ మెరుస్తుంది. కోరుకున్న లుక్కూ దొరుకుతుంది. కాబట్టే, అమ్మాయిల నుంచి వధువుల వరకూ ప్రతి ఒక్కరూ ఈ స్టైల్ని ఇష్టపడుతున్నారు. ఈ జాబితాలో తారలూ ఉన్నారు. మరి మీ సంగతేంటి? ప్రయత్నించారా ఓసారి? అయితే ఏ వేడుకకు మరి?





# సహజంగా మెరిసిపోదాం !



అందంగా కనిపించాలనే ప్రయత్నంలో మేకప్ తప్పనిసరి అని భావించేవారి సంఖ్యలో రోజుకి పెరుగుతోంది. అయితే, కరణ ఎబ్బెట్టుగా కాకుండా సహజంగా

- ఫౌండేషన్ వేస్తే తెల్లగా, అందంగా కనిపిస్తామనేది చాలామంది అపోహ. అయితే, అ శరీరంలో కలవకపోయినా, మీ చర్మ ఛాయకు, తత్వానికి పరిపడకపోయినా... ముఖ వర్చస్సుని చెడగొడుతుంది. ఇలాంటప్పుడు ఒక రంగుని ఎంచుకునే కంటే మీ ఛాయకు దగ్గరగా వచ్చేలా చిత్రాలను కలిపి చూడండి. దాన్ని లైటింగ్ కింద కాకుండా ఆరుబయట వెలుతురులో చెక్ చేసుకోండి, ఇక, ఫౌండేషన్ ప్యాచుల్లా కనిపించకూడదంటే ఆయిల్ ఫ్రీ ధకాలను ఎంచుకోవాలి.
- లైట్ ఫౌండేషన్ లేదా టింటెడ్ మాయిశ్చరైజర్ని ఎంచుకుంటే చర్మం మేకప్కి అనువుగా మారుతుంది. అయితే, అలంక రణకు ముందు తప్పనిసరిగా ముఖాన్ని శుభ్రంగా, తేమగా ఉంచుకోవడం తప్పనిసరి. చివరిగా నుదురు, ముక్కు కణతల దగ్గర బ్రాంజ్ పౌడర్ తో టచప్ చేయాలి... చర్మం ఎక్కువగా మెరుస్తున్నా. జిడ్డుగా కనిపిస్తున్నా కాంపాక్ట్ పౌడర్ పూర్తిగా అద్దేయండి. అప్పుడు సహజంగా కనిపించొచ్చు.
- పెదాలకు లేత గులాబీ న్యూ, పీచ్ షేడ్స్ లిప్ స్టిక్ ను ఏంచుకుంటే బాగుంటుంది. అయితే, ముందుగా బామ్ రాసి పెదవులను తేమగా ఉంచడం మరిచిపోవద్దు. తక్కవ కళ్ల మేకుతో చాలా సహజంగా కనిపించొచ్చు. ఇతర బ్లాక్ ఐలైనర్ వాడండి. కనురెప్పలపై బ్రాంజ్ షేడ్ని ఎంచుకుని లైట్‌గా అద్దండి. ▫

## సామెతలు

- ప్రతి కుంటే బలుసాకు తినొచ్చు.
- బావ మరుదల బ్రతుకకోరును, దాయాదుల చావు కోరును.
- బిడ్డ వచ్చిన వేళ, గొడ్డు వచ్చినవేళ.
- బాలహక్కు, బ్రహ్మ వాక్కు
- బూడిదలో పోసిన పన్నీరు.

▫


# వ్యథ మీ సమస్యలకు మీరే బాధ్యులు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: దేవుడు నాకు తీరని ద్రోహం చేశాడు. నేను బాగా చదువుకున్నప్పటికి ఉద్యోగం ఆలస్యం చేశాడు. చదువు ఉద్యోగం ఉన్నప్పటికీ పెళ్లి ఆలస్యం చేశాడు. భర్త మంచి వాడే అయినప్పటికీ గయ్యాళి అత్తను ఇచ్చాడు. పెళ్లయిన ఐదేళ్లకు ఒక ఆడబిడ్డను ప్రసాదించాడు. పుట్టిన బిడ్డకు అనారోగ్యం శాపం పెట్టాడు. దీనితో మనశాంతి కరువై జీవితం బరువుగా మారింది. 35 సంవత్సరాల వయస్సుకే 60 ఏళ్ళ కష్టాలు అనుభవించాను. ఇక ఓపిక నశించి మరణమే శరణ్యం అనుకుంటున్నాను. నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. మా తల్లిదండ్రులకు మేము ఇద్దరం ఆడపిల్లలం. మా అక్క బి.టెక్ చదివి ఉద్యోగం సంపాదించి, పెళ్ళి చేసుకుని హాయిగా ఉంది. నేను బి.టెక్ తరవాతే ఎంబిఎ చేశాను. అతి కష్టం మీద ఉద్యోగం సంపాదించాను. ఐదేళ్ళు వెతికి, వెతికి మా తల్లిదండ్రులు ఒక అబ్బాయిని చూసి పెళ్ళి చేశారు. పెళ్లయిన తరువాత పిల్లల కోసం తపించాము. గుళ్ళు గోపురాలు తిరిగాము. ఆఖరికి డాక్టర్ ద్వారా చికిత్స తీసుకోవలసి వచ్చింది. నా గర్భసంచి, ఫెలోపిన్ ట్యూబ్స్ లోపాలను సరిదిద్దిన తరువాత గర్భం దాల్చాను. రోజు మా అత్త వేధింపులు, సాధింపుల వల్ల మానసిక ఒత్తిడి డిప్రెషన్‌కు గురయ్యాను. దీనితో నిద్ర, ఆహారాలకు దూరమై బరువు తగ్గాను. దీనితో పుట్టిన బిడ్డ బలహీనంగా ఉంది. బోర్లా పడటం, కూర్చోవడం, లేవడం, నడవడం లాంటివి అన్నీ ఆలస్యం అవుతోంది. ఇంకా సరిగా మాటలు రావడం లేదు. మా అత్త దీనికీ నన్నే ఆడిపోసుకుంటోంది. నాది దరిద్ర జన్మ కాబట్టే రోగిష్టి కూతురు పుట్టిందని హేళన చేస్తోంది. మావారు బెల్లం కొట్టిన రాయిలా చూస్తుంటారు తప్ప తల్లికి చెప్పలేరు. అన్నింటికి నన్నే సర్దుకోమంటున్నారు. నేను చాల బలహీనంగా ఉన్నాను. డిప్రెషన్‌తో బాధపడుతున్నాను. ఈ సమస్యల నుంచి బయట పడే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, కాకినాడ



జవాబు : అమ్మా మీ సమస్యలు అర్థం అయ్యాయి. మీ సమస్యలకు మీరే బాధ్యులు తప్ప దేవుడుకాదు. ఒకసారి ఆత్మ విమర్శ చేసుకుంటే మీకే అర్థం అవుతుంది. కేవలం బి.టెక్, ఎంబిఎ చదివి ఉద్యోగం సంపాదిస్తే సర్వ సుఖాలు సిద్ధంచవు. శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు, జీవన నైపుణ్యాలు చాల అవసరం. మీరు కష్టపడి చదివారు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయితే శారీరకంగా బలహీనంగా ఉన్నారని అర్థం అవుతోంది. మీరు ఎంత బరువు, ఎత్తు ఉన్నారో చెప్పనప్పటికి తక్కువ బరువు ఉన్నారని అర్థం అవుతోంది. అలాగే పెళ్ళయిన తరువాత అత్తను నిందిస్తూ కూర్చున్నారు. తప్ప సమస్యను పరిష్కరించు కోవడానికి ప్రయత్నం చేయలేదు. పెళ్ళయిన తరువాత పిల్లల్ని కనడానికి తగిన ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ చూపలేదు. తల్లి ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యం ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. మీలో గర్భకోశ సమస్యలు ఉండటానికి కూడ బరువు తక్కువ, బలహీనతలే కారణంగా భావించాలి. డాక్టర్ల చికిత్స తరువాత గర్భం దాల్చినప్పటికి మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోలేదని తెలుస్తోంది. తల్లి తీసుకునే పోషక ఆహారం, తల్లి మానసిక ఆరోగ్యం లాంటి పలు అంశాలు కడుపులో బిడ్డపై ప్రభావం చూపుతాయి. అయితే జరిగిన అనర్థాన్ని తలుచుకుని కుమిలి పోవడం వల్ల ప్రయోజనం లేదు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు పాప ఆరోగ్యం మెరుగు పరచుకోండి మీరు కూడా మారడానికి ప్రయత్నించండి. ▫

# ఇంట్లోనే వెన్న చేద్దామిలా !



పెరుగు, మజ్జిగ వినియోగం పెరుగుతుంది. పాత రోజుల్లో అయితే... మజ్జిగని ఇంట్లో చిలికేవారు. దీనికోసం కవ్వాలుండేవి. ఇప్పుడైతే మజ్జిగ, వెన్న, పెరుగు అన్నీ రెడీమేడ్గానే తెచ్చుకుంటున్నాం. కానీ పిల్లలకి అన్నీ తెలియాలన్నా, ఇంట్లోనే కమ్మని వెన్నని తయారు చేసుకోవాలన్నా ఈ పరికరం మీకు సహకరిస్తుంది. ఇది బటర్ చర్నర్. కిందున్న గాజు సీసాలో పెరుగు వేసి మూత బిగించి ఆ పిడిని తిప్పితే చాలు. నాలుగైదు నిమిషాలకు పాల నుంచి తాజా వెన్న వెరవుతుంది. వంటల్లోకి, పిల్లలకు పెట్టడానికి బాగుంటుంది. పైగా ఇలా చిలకడాన్ని పిల్లలు ఆస్వాదిస్తారు కూడా. ▫

# వారణాసి రుచులు

ఆధ్యాత్మిక కేంద్రం బెనారస్ అదేనండీ వారణాసి వివిధ రకాల వంటకాలకీ ప్రసిద్ధి. ముఖ్యంగా పాన్లకి పెట్టింది పేరు. అమితాబ్ నటించిన కైకే పాన్ బెనారస్ వాలా.. ఎంత పెద్ద హిట్టో తెలుసా! పాన్‌తో పాటు అక్కడ దొరికే ఆ వంట కాలేంటో తెలుసుకుందాం ...



**సబ్జి కచోరీ** వేడివేడి కచోరీలు వాటితో పాటే వేడి అలూకూర వారణాసి ప్రత్యేకం. ఒక్క కచోరీ తిన్నా చాలు కడుపు నిండిపోతుంది. అంత రుచిగా, పెద్దగా ఉంటాయి.

**చెనాదహేవడా,** తీయని పెరుగులో ముంచిన వడలు.. జీలకర్రపొడి, నల్లుప్పు రుచితో భలే ఉంటాయి.

**బట్టిచోక** గోధుమ పిండితో చేసిన చిన్నచిన్న ముద్దలని బొగ్గులమీద కాల్చి, వంకాయ కూరతో పెడుతుంటారు. వారణాసిలో ఏ మూలకెళ్లినా వేడివేడి బట్టీ చోకాలు దొరుకుతాయి. **బనారసీ తండాయి;** చిక్కని పాలతో చేసిన లస్సీలు వివిధ రకాల పండ్ల ఫ్లేవర్లతో దొరకడం ఈ లస్సీల ప్రత్యేకం. **చూడా మేటర్:** అటుకులని వేయించి, పచ్చి బఠాణీలతో చేసే వంటకం ఇది. ఇంగువ, మిరియాలపొడి వేసి చేస్తే ఈ వంటకాన్ని పర్యటకులు చాలా ఇష్టంగా తింటారు. ▫

# ద్వారకలో తిలక్ మహాశయుడు



ఆధ్యాత్మికం



లోకమాన్యుడు 'స్వాతంత్ర్యము నా జన్మ హక్కు' అని గర్జించాడు. గర్జించుటే కాదు, అనేక యోగులను కూడా ధరించాడు ఆ విషయంలో. తిలక్ వస్తున్నాడు అన్నారు సాయి ద్వారకామాయిలో కూర్చుని. అందరూ వామన్ మహారాజ్ తిలక్ అనబడే యోగి వస్తున్నాడని అనుకున్నారు. ఆ రోజు మే 19, 1917. బాలగంగాధర తిలక్ రావటాన్ని చూచి అందరు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని శ్రీ సాయి చరిత్ర రచయిత గ్రంథస్తం చేయలేదు. గ్రంథస్తం చేసిన వారిఓ ఒకరు కపర్దే వివరాలు ఇలా ఉన్నాయి. మేము సంగమనేరులో పెద్ద లాయరైన పంత్‌గారి ఇంటినుండి షిరిడి 10 గంటలకు చేరి దీక్షిత్ వాడాలో బస చేసాము. అప్పటికే అక్కడ బాపూ సాహెబ్ బూటీ, నారాయణ రావు పండిట్ ఉన్నారు. నా పాత స్నేహితులు మాధవరావ్ దేశ్‌పాండే, జోగ్, ఇతరులు కూడా కలిసారు. మేము మసీదుకు వెళ్లి సాయి మహరాజ్‌కు వందనములు తెలిపాము. ఆయన అంతగా ఆనందంగా ఉండటం ఇంతకు మునుపెన్నడూ మేము చూడలేదు. మామూలు ప్రకారం ఆయన దక్షిణ అడిగితే మేమంతా సమర్పించాం. సాయి తిలక్‌ను చూస్తూ మనుషులు చెడ్డవారు. నీ ఆలోచనలు గుప్తంగా ఉంచు అన్నారు. నేను నమస్కరించాను. ఆయన నా నుండి కొన్ని రూపాయలు తీసుకున్నారు. కేల్కర్, అక్కడ ఉన్న వారు కూడా దక్షిణ సమర్పించారు. మాధవరావు మేమంతా యావలా వెళ్లడానికి బాబాను అనుమతి వేడగా ఈ ఎండలో ఎందుకు వెళదామనుకుంటున్నారు? దోవలో చావటానికా? సాయంత్రం చల్లబడ్డ తరువాత వెళ్లండి శ్యామా! వీళ్లకు భోజనం పెట్టు అన్నారు సాయి. మాధవరావు ఇంట్లో భోజనం చేసి, కాసేపు విశ్రమించి మళ్లీ మసీదుకు వెళ్ళాం. సాయి మహారాజు నిద్రపోతున్నట్లు పడుకున్నారు. భక్తులు తిలక్‌కు చావడి దగ్గర తాంబూలం ఇచ్చారు. మళ్ళీ మేము మసీదుకు వెళ్ళాం. సాయి మహారాజు లేచి కూర్చొని మాకు ఊదీ ప్రసాదాన్ని ప్రసాదించి, మేము వెళ్ళటానికి అనుమతించారు. మేమందరము మోటారు వాహనంలో బయలుదేరి మా స్వస్థలాలకు వెళ్ళాం. సాయిబాబా ఆశీస్సులు సామాన్యుల పైనా, కుటుంబాలపైనే కాదు దేశ నాయకుల మీదా వారి ఆశీస్సులుంటాయి.

- యం.పి.సాయినాథ్

4-9-TERA PAGE 8.qxd:4-9-TERA PAGE 8.qxd 1/1/02 6:06 AM Page 1



# 'ఘాటీ'లో శీలావతి క్యారెక్టర్ నా కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోతుంది

## - క్వీన్ అనుష్క శెట్టి



**క్వీన్ అనుష్క శెట్టి** మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో క్వీన్ అనుష్క శెట్టి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ ఫిలిం జర్నీలో 20 ఇయర్ ఇది. ఇలాంటి సందర్భంలో ఘాటి లాంటి యాక్షన్ అడ్వెంచర్ సినిమా చేయడం ఎలా అనిపిస్తుంది?** చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. ఘాటీలో చేసిన శీలావతి అమేజింగ్ క్యారెక్టర్.చాలా బ్యూటిఫుల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్. కంఫర్ట్ జోన్ ని దాటి చేసిన సినిమా ఇది. అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి, భాగమతి.. ఈ సినిమాలన్నిటిలోనూ చాలా బలమైన పాత్రలు చేశాను. ఘాటిలో చేసిన శీలావతి క్యారెక్టర్ కూడా అంత బలంగా ఉంటూనే ఒక డిఫరెంట్ షేడ్ తో ఉంటుంది.

**ఘాటీ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?** క్రిష్ గారు, రచయిత శ్రీనివాస్ గారు ఈ కథ చెప్పినప్పుడు ఆ కల్చర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. లొకేషన్స్‌కి వెళ్లిన తర్వాత ఒక కొత్త క్యారెక్టర్, కల్చర్, ఒక కొత్త విజువల్‌ని ఆడియన్స్‌కి చూపించబోతున్నామనే ఎక్సైట్మెంట్ కలిగింది.

**ఘాటిలో గంజాయి ఎలిమెంట్ ఉంది కదా.. అది ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది?** క్రిష్‌గారు ఎప్పుడుకూడా సోషల్‌గా రెలెవెంట్‌ఉండే కథలనే ఎంచుకుంటారు. సొసైటీలో ఉండే సీరియస్ ఇష్యూ ఇది. మేము ఈ సినిమాని యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గానే తీసాం. ఐతే ఈ కథలోనే చక్కని సందేశం కూడా ఉంది. అది చాలా పాజిటివ్‌గా ఉంటుంది.

**వేదం తర్వాత క్రిష్ గారు మీరు కలిసి చేస్తున్న సినిమా ఇది. ఆ అంచనాల్ని ఉంటుందా?** కచ్చితంగా. వేదంలో సరోజ పాత్రకి కొనసాగింపుగా ఒక సినిమా చేద్దాం అనుకున్నాం.అలాంటి సమయంలో ఘాటి లాంటి అద్భుతమైన కథ కుదిరింది. క్రిష్ గారు నాకు ఎప్పుడు కూడా చాలా అద్భుతమైన పాత్రలు ఇస్తున్నారు. ఇందులో శీలావతి క్యారెక్టర్ నాఫిల్మోగ్రఫీలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

**ఘాటీ నిర్మాతల గురించి?** రాజీవ్ రెడ్డి గారికి, యువి క్రియేషన్స్‌కి థాంక్స్ చెప్పాలి. ఇలాంటి ఒక డిఫరెంట్ సబ్జెక్ట్ ని బిలీవ్ చేసి నాపై నమ్మకం ఉంచి ఇంత గ్రాండ్ స్కేల్లో సినిమా చేసినందుకు వారికి కృతజ్ఞతలు. వారితో జర్నీ ఎప్పుడూ అద్భుతంగానే వుంటుంది.

**విక్రమ్ ప్రభు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** విక్రమ్ ప్రభుగారు నాకు ముందు నుంచే తెలుసు. ఆయన కుమ్కి సినిమా నాకుచాలా ఇష్టం. విక్రమ్‌గారు వెరీనైస్ జెంటిల్మెన్.

**డిఒపి మనోజ్ గురించి?** మనోజ్ కెమెరా వర్క్, సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చాయి. ఈ సినిమాలో మ్యూజిక్ ఒక క్యారెక్టర్ లాగా ఉంటుంది. క్రిష్ గారు ఈ సినిమా కోసం మూడు పాటలు రాశారు. ఆయన చిన్నచిన్న మాటలతో కథలో గొప్ప డెప్త్‌ని తీసుకొస్తారు.

**మీరు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండరు. బయట కూడా ఎక్కువగా కనిపించరు. మీ లిజర్ టైం లో ఏం చేస్తుంటారు?** నేను చాలా ఎక్కువ ట్రావెల్‌చేస్తాను, చదువుతాను. ప్రస్తుతం మహాభారతం చదువుతున్నాను. మూవీస్‌కూడా చూస్తాను. గత రెండేళ్లుగాఎక్కువగా ఫ్యామిలీతో సమయం గడుపుతున్నాను.

**మీరు ఇంకా చేయాలనుకునే క్యారెక్టర్ ఏదైనా ఉందా?** అవుట్ అండ్ అవుట్ నెగిటివ్ క్యారెక్టర్ చేయాలని ఉంది. ఒక బలమైన క్యారెక్టర్ కుదిరితే కచ్చితంగా నెగిటివ్ రోల్ చేస్తాను.

**కొత్తగా కథలు వింటున్నారా?** వింటున్నాను. మంచి లైన్ అప్ ఉంది. మలయాళంలో ఓ సినిమా చేస్తున్నాను. అది నా ఫస్ట్ మలయాళం ఫిల్మ్. తెలుగులో కొత్త సినిమా అనౌన్స్మెంట్ ఉంటుంది. అది కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

# 'జటాధర'లో శిల్పా శిరోద్కర్ అవార్డ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్

**సుధీర్ బాబు,** సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలో 'జటాధర' చిత్రానికి సంబంధించిన బజ్ ఎలా ఉందో అందరికీ తెలిసిందే. సుధీర్ బాబు చాలా కొత్తగా కనిపించబోతోన్న ఈ మూవీని ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకం నిర్మిస్తోంది. ఈ సినిమాను వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు వదిలిన పోస్టర్లు, గ్లింప్స్ మూవీపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి శిల్పా శిలోద్కర్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఖుదా గవా, మృత్యుదండ్ వంటి చిత్రాలలో అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న శిల్పా శిరోద్కర్ జటాధర చిత్రంలోని పర్ఫామెన్స్‌తో అవార్డులన్నీ గెలిచేస్తారని ప్రేరణ అరోరా అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. 'జటాధర'లోని శోభ అనే పాత్రలో నటించిన శిల్పా శిరోద్కర్‌కు అన్ని అవార్డులు వస్తాయని ఎంతో నమ్మకంగా చెబుతున్నాను.



శోభ ఒక శక్తివంతమైన, సంక్లిష్టమైన పాత్ర. ఈ పాత్రకు ఆమె తన నటనతో ఎంతో ఇంటెన్స్‌ను తీసుకు వచ్చి న్యాయం చేశారు. ఆమె ప్రేక్షకులకు పూర్తిగా ఆశ్చర్యపరుస్తుంది' అని అన్నారు. 'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా అందరినీ ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నారు. సస్పెన్స్, యాక్షన్, మిస్టరీల ప్రత్యేకమైన కథతో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. 'జటాధర'లో శిల్పా శిరోద్కర్, సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, ఇందిరా కృష్ణ, రవి ప్రకాష్, దివ్య ఖోస్లా, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్, రోహిత్ పాఠక్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే శోభ పాత్రలో నటి శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. 'జటాధర' ప్రేక్షకులకు ఓ విజువల్ వండర్, సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా రూపొందిస్తున్నారు.


# శివ కార్తికేయన్ లాంటి మాస్ హీరోతో 'మదరాసి' కథ చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది

## - దర్శకుడు ఎఆర్ మురుగదాస్



**శివ కార్తికేయన్,** రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్ ప్రధాన పాత్రలో ఎఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి'. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించారు. ఈమూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. తెలుగులో ఈచిత్రాన్ని శ్రీలక్ష్మీ మూవీస్ బ్యానర్ మీద భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలో దర్శకుడు మురుగదాస్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..

**సెప్టెంబర్ 5న 'మదరాసి' చిత్రం రాబోతోంది? డైరెక్టర్‌గా మీకు ఎలా అనిపిస్తోంది?** నేను ప్రతీ సినిమాను మొదటి సినిమాగానే భావిస్తాను. 'మదరాసి' విషయంలోనూ అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నాను. డిఫరెంట్ కథతో అందరి ముందుకు రాబోతోన్నాను. ఈ మూవీ అందరినీ ఆకట్టుకుంటుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాను. **'మదరాసి' టైటిల్ పెట్టడానికి గల కారణం ఏంటి?** మామూలుగా మన దక్షిణాది వారిని ఉత్తరాదిలో మదరాసి అని పిలుస్తుంటారు. ఈ చిత్రం ఎక్కువగా విలన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగుతుంది. విలన్ ఈ మూవీలోని హీరోని మదరాసి అని పిలుస్తుంటాడు. అందుకే టైటిల్ కూడా 'మదరాసి' అని పెట్టాను. **'మదరాసి' టైటిల్‌ను ఇతర ప్రాంతాల వారు రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారా?** 'మదరాసి' కథ మొత్తంగా తమిళనాడు నేపథ్యంలో సాగుతుంది. అందుకే టైటిల్ అలాపెట్టాం. ఇందులోని కంటెంట్, కథ అన్ని ప్రాంతాలకు కనెక్ట్ అవుతుంది. **'మదరాసి'లో కథ ఎలా ఉండబోతోంది?** వెస్టన్ కంట్రీస్‌లో ఆల్రెడీ ఉన్న సమస్యలు, మన దేశంలోకి వస్తున్న ఇలాంటి ఓ కొత్త సమస్యను బేస్ చేసుకుని ఈ 'మదరాసి' కథను రాసుకున్నాను. ఇందులోని సబ్జెక్ట్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. అందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ అనుకుని.. ఈ 'మదరాసి' మూవీని తెరకెక్కించాను. **'మదరాసి' కోసం శివ కార్తికేయన్‌ను ఎందుకు అప్రోచ్ అయ్యారు?** 'మదరాసి' చిత్రంలో హీరో పాత్ర చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. శివ కార్తికేయన్‌కు ఈ కథ చెప్పిన వెంటనే నచ్చడం, వెంటనే ఓకే చెప్పడం జరిగిపోయింది. ప్రస్తుతం శివ కార్తికేయన్‌కు మాస్‌లో మంచి ఇమేజ్ పెరిగింది. అలాంటి మాస్ హీరోతో నేను చెప్పాలనుకున్న ఈ పాయింట్‌ను చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది. **'మదరాసి'లో రుక్మిణి వసంత్ పాత్ర ఎలా ఉంటుంది?** 'మదరాసి' చిత్రంలో రుక్మిణి వసంత్ పాత్ర చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. అందరికి రిలేట్ అయ్యే కారెక్టర్‌ను ఆమె చేశారు. ప్రస్తుతం రుక్మిణి వసంత్‌గారు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయారు. **విద్యుత్ జమ్వాల్ ప్రస్తుతం హీరోగా చేస్తున్నారు. మీరు మళ్లీ విలన్ పాత్రకి ఎలా ఒప్పించారు?** 'తుపాకి' కథను విద్యుత్ జమ్వాల్‌కి చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయి ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా సినిమాలు చేస్తున్నారు.ఈ 'మదరాసి' కథను ఆయనకు చెప్పిన వెంటనే చాలా నచ్చడంతో విలన్‌గా చేసేందుకు ఒప్పుకున్నారు. **'మదరాసి'లో అనిరుధ్ మ్యూజిక్ ఎలా ఉండబోతోంది?** ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్‌కు బ్రాండ్‌గా ఉన్నారు. ఇంత వరకు మ్యూజిక్ అంటే.. పాటలు, లిరిక్స్ అనుకునేవారు. కానీ అనిరుధ్ మాత్రం బిజిఎంతో దేశాన్ని ఊపేస్తున్నారు. ఈ చిత్రంలో అనిరుధ్ అద్భుతమైన మ్యూజిక్, ఆర్ఆర్ ఇచ్చారు. **'మదరాసి' విషయంలో నిర్మాత సపోర్ట్ ఎలా ఉంది?** శ్రీ లక్ష్మీ మూవీస్, ఎన్వీ ప్రసాద్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఆయన ఈ మూవీ కోసం ఎంతో ఖర్చు పెట్టారు. **దర్శకుడిగా నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి చెప్పండి?** ప్రస్తుతానికి నా వద్ద చాలా ఐడియాలు, కాన్సెప్ట్‌లు ఉన్నాయి. కానీ పర్టిక్యులర్‌గా ఏమీ అనుకోలేదు. స్క్రిప్ట్ ఫైనలైజ్ అయ్యాక నెక్స్ట్ చెబుతాను.



# 'మార్క్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

**కన్నడ స్టార్ హీరో** కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టిజి త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "మార్క్" సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

'మార్క్' సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్‌లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్‌ను ఇంటెన్స్ లుక్‌లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ 'మార్క్' ఉండబోతోంది. ఈ గ్లింప్స్‌కు అజనీష్ లోకనాథ్ అందించిన బిజిఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్‌లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న "మార్క్" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 'కిష్కింధపురి' ట్రైలర్ లాంచ్



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్** మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి' అలరించబోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు.

'ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన పశ్చిమ దిక్కున ప్రేతాత్మలన్నీ పేరు వినగానే తూర్పుకు తిరిగే ప్రదేశం' అనే డైలాగులతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో, హీరోయిన్ సహా కొంతమంది స్నేహితుల ఆత్మలని అన్వేషిస్తూ సువర్ణ మాయ ఇంటి లోకి వెళ్తారు. అక్కడ వారు ఊహించని భయంకరమైన పరిస్థితులు ఎదురుకావడం మైండ్ బ్లోయింగ్ థ్రిల్ ని అందించాయి. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి ఒక యూనిక్ హారర్ థ్రిల్లర్ ని ప్రజెంట్ చేశారు. మిస్టరీ, టెర్రిఫిక్ విజువల్స్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. ట్రైలర్ క్లైమాక్స్‌లో అనుపమ పరమేశ్వరన్ కనిపించిన తీరు హైలెట్‌గా నిలిచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండాలని కిష్కింధపురి చేయడం జరి గింది. మంచి సినిమా వస్తే తప్పకుండా జనం థియేటర్స్‌కి వస్తారు. అది నేను నమ్ముతున్నాను. మా కిష్కింధపురి అలాంటి సినిమానే. ఒక మంచి థియేటర్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నాం. మా డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన కథ చేసుకున్నారు. మీకు ఒక ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ లాగా అనిపిస్తుంది. అంత మంచి కథ తీసినందుకు డైరెక్టర్ గారికి థాంక్యూ. మా మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ గారు ఈ సినిమాతో నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తారు. ఈ సినిమా వీఎఫ్ఎక్స్ కూడా చాలా ఇంపార్టెంట్. ఎక్స్ట్రార్డినరీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయి. చాలా నమ్మకంతో ఈ సినిమా చేశాం. మీ అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత సాహుగారి పాషన్ ప్రతిఫ్రేంలో కనిపిస్తుంది అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. 'మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. హారర్ నాకు ఇష్టమైన జానర్. డైరెక్టర్ కౌశిక్ ఈ సినిమా కథ చెప్పిన వెంటనే నాకు నచ్చింది. చాలా డిఫరెంట్ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ కౌశిక్‌కి థాంక్యూ అన్నారు. డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ... 'సాహు గారికి ఈ కథ చెప్పగానే సింగిల్ సిట్టింగ్లో ఒకే చెప్పారు. అలాగే సాయి గారికి కథ చెప్పిన వెంటనే నచ్చింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నాకు సపోర్ట్ చేసిన మా టెక్నికల్ టీంఅందరికీ పేరుపేరునా ధన్యవా దాలు. సినిమాలో ఫెంటాస్టిక్ విజువల్స్ ఉంటాయి. చైతన్ అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ చేశారు. టెక్నికల్ గా సినిమా చాలా ఉన్నతంగా ఉంటుంది. మమ్మల్ని బిలివ్‌చేసిన నిర్మాత సాహు గారికి థాంక్యూ. కచ్చితంగా మీకుచాలామంచి ఎక్స్పీరియన్స్ ఉంటుంది. ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ..'ట్రైలర్‌కి ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. మేము ఎలాగైతే ఎక్స్పెట్ అయ్యామో ఆడియన్స్ కూడా అదే రకంగా ఎక్సెట్ అయ్యారు. ఈ సినిమా మీ అంచనాలకు తగ్గకుండా ఉంటుంది. సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాం. ఖచ్చితంగా ఆడియన్స్‌కి సినిమా నచ్చుతుంది. మా హీరో హీరోయిన్ టీమ్ అందరూ చాలా కష్టపడి పనిచేశారు. వారి కష్టానికి మంచి గుర్తింపు తెచ్చే సినిమా అవుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ మాట్లాడుతూ.. 'చాలా కొత్తగా చేసిన సినిమా ఇది. ఇలాంటి అవకాశాన్ని ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. మన నిర్మాత సాహు గారు చాలా ప్యాషన్ తో చాలా బిగ్ స్కేల్ లో ఈ సినిమా చేశారు. మా మ్యూజిక్ టీమ్ అందరికీ థాంక్యు. సినిమాలో చాలా హై మూమెంట్స్ ఉన్నాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసినప్పుడు చాలా ఎక్స్ట్రాడినరీగా అనిపించింది. ఖచ్చితంగా థియేటర్స్‌లో చూడండి. మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది అన్నారు.



నభా నటేష్

# 'నిశాంచి' ట్రైలర్ విడుదల



**అమెజాన్ ఎంజిఎం స్టూడియో ఇండియా** తన రాబోయే నిశాంచి ట్రైలర్ ను ఈరోజు విడుదల చేశారు .. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మాణంలో, ఫ్లిప్ ఫిల్మ్స్ సహకారంతో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసూన్ మిశ్రా, రంజన్ చందేల్, అనురాగ్ కశ్యప్ కథనాన్ని అందించారు. డెబ్యూటెంట్ ఐశ్వరి థాకరే బబ్లూ - డబ్లూ అనే కవల సోదరుల ద్విపాత్రాభినయం చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. వేదిక పింటో, మోనిక పన్వర్, మొహమ్మద్ జీషాన్ ఆయుబ్, కుముద్ మిశ్రా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 2000వ దశకపు చిన్న పట్టణ ఉత్తర్ ప్రదేశ్ నేపథ్యంలో సాగిన ఈ కథలో యాక్షన్, డ్రామా, రొమాన్స్, హాస్యం, మా కా ప్యార్తో పాటు ఫుల్ మసాలా ఎంటర్టైయిన్‌మెంట్ ప్యాకేజీని అందించేలా ట్రైలర్ రూపొందింది. భారతీయ సినిమాకు తనదైన ముద్ర వేసిన అనురాగ్ కశ్యప్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఐశ్వరి, వేదిక పింటో సహా మొత్తం తారాగణం అద్భుతమైన నటనను ప్రదర్శించారు. థియేటర్లలో ఈ మాయాజాలాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం," అని నిఖిల్ మధోక్, డైరెక్టర్ హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్, అమెజాన్ లీబీలీ స్టూడియో ఇండియా ప్రైమ్ వీడియో అన్నారు.



# నేటినుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానున్న 'కన్నప్ప'

**డైనమిక్ హీరో** విష్ణు మంచు 'కన్నప్ప'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద డివైన్ బ్లాక్ బస్టర్‌గా 'కన్నప్ప' నిలిచింది. థియేటర్లలో దూసుకుపోయిన ఈ 'కన్నప్ప' చిత్రం ప్రస్తుతం ఒటిటిలోకి రాబోతోంది. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చారిత్రక చిత్రం ఇక సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 'కన్నప్ప' చిత్రం విష్ణు మంచు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. తిన్నడు పాత్రలో ఓ గిరిజన యోధుడిగా ఆయన పోషించిన పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, మోహన్‌లాల్, అర్పిత్ రాంకా, ప్రీతి ముకుందన్ వంటి తారాగణం కీలక పాత్రల్లో నటించారు. ఇక ప్రభాస్, అక్షయ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించడం వల్ల ఈ చిత్రం మరింత ఆకర్షణీయంగా మారింది. వీరి స్పెషల్ అప్పియరెన్స్ సినిమాను అందరి దగ్గరకు తీసుకు వెళ్లింది. కాజల్ అగర్వాల్, మధుబాలా ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. విష్ణు మంచు కుమారుడు అవ్రామ్ మంచు నటుడిగా అరంగేట్రం చేయడం, అతని కుమార్తెలు అరియానా, వివియానా ఓ పాటలో నటించడంతో మరింత స్పెషల్‌గా మారింది. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందరి హృదయాల్ని తాకింది. శివా శివా శంకర్ఞా అనే పాట దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచింది. 'కన్నప్ప' చిత్రం తిన్నడు అనే గిరిజన యోధుడి ఆకర్షణీయమైన కథను చూపిస్తుంది. ఇది విశ్వాసం, పరివర్తన, అంతర్గత బలానికి సంబంధించిన కాలాతీత కథగా ప్రతిధ్వనిస్తుంది. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో రానుంది. ఈ డివైన్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందరూ చూసి ఆస్వాధించండి.



# శ్రీ యోగ గణపతిగా సంపత్ వినాయగర్

<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త</u>

శ్రీ సంపత్ వినాయక స్వామి బుధవారం శ్రీ యోగ గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుండి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నారాయణ సేవలో సుమారు 2800 మంది పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

<u>విశాఖపట్టణం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త</u>

ఈ నెల 5వ తేదీన ట్రైలీగల్, ఏసీఐఏఎం , ఎన్.ఎల్.ఐ.యు భోపాల్ సంయుక్త ఆధ్వర్యంలో రాడిషన్ బ్లూ రిసార్ట్‌లో నిర్వహిస్తున్న నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి ఆ రోజు ఉదయం తాడేపల్లి నుంచి నేరుగా రుషికొండ హెలీప్యాడ్ వద్దకు చేరుకోనున్నందున ఆ మేరకు బుధవారం సాయంత్రం రుషికొండ హెలీప్యాడ్‌ను సందర్శించి అక్కడ పరిస్థితిని ఇరువురూ సమీక్షించారు. అనంతరం రాడిషన్ బ్లూ రిసార్ట్ కు చేరుకొని అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. సీఎంతో పాటు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయకోవిదులు కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యం కానున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు తగిన విధంగా సూచనలు చేశారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. పర్యటనలో డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, పోలీసు అధికారులు లతామాధురి, శ్రీనివాసరావు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఏసీపీ నర్సింహమూర్తి, ఐ అండ్ పీఆర్ డీడీ కె. సదారావు, స్థానిక తహశీల్దార్ పాల్ కిరణ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖిలో

# గాజు వంతెన..



<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త</u>

నగరంలో నిర్మించిన గాజువంతెన మరికొద్ది రోజుల్లో పర్యాటకులకు కొత్త అనుభూతిని ఇవ్వనుంది. వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో కైలాసగిరిపై 55 మీటర్ల పొడవు కలిగిన గాజువంతెన నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకు విశాఖపట్నం అంటే బీచ్‌లు, ప్రకృతి, పర్యాటకం.

**ఇప్పుడు వాటికి తోడు గాజు వంతెన!**

భారతదేశంలోనే అతిపొడవైన కాంటిలీవర్ గ్లాస్ బ్రిడ్జా రికార్డు సృష్టించబోతున్న ఒక అద్భుతం. ప్రకృతి ప్రేమికులకు, సాహసికులకు ఒక అద్భుతమైన అనుభూతి 10వ పేజీలో

**పర్యాటకులకు కొత్త అనుభూతి**
**-గాజు మీద నడక.. గాలిలో తేలే థ్రిల్**
**-దేశంలోనే అతిపెద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్**

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం



## పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, సీపీ, పలువురు న్యాయమూర్తులు

<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త</u>

రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు విమానాశ్రయంలో జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు, న్యాయమూర్తుల నుంచి ఘన స్వాగతం లభించింది. జిల్లాలో ఈ నెల 05వ తేదీన నోవోటెల్, ర్యాడిసన్ బ్లూ హోటళ్లలో జరిగి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం ఆయన బుధవారం సాయంత్రం వాయుమార్గం ద్వారా విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి 10వ పేజీలో



# ఐసెట్ రెండో విడత కౌన్సిలింగ్



10లో

**ప్రతిపాదిత రోడ్డు విస్తరణపై జీవీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన** 10లో

# ఋషికొండ ప్యాలస్‌ను మానసిక వైద్యశాలగా మారిస్తే..

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త</u>

కోట్లు ఖర్చుపెట్టి ప్రజాధనంతో నిర్మించిన రిషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలుగా మారిస్తే బావుంటుందని గోవా గవర్నర్ పి.అశోక్ గజపతిరాజు అన్నారు. బుధవారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్రవాసులు అల్లూరి సీతారామరాజును స్ఫూర్తి గా తీసుకోవాలని చెప్పారు. తాను అనేక సంవత్సరాలు మంత్రిగా పని చేశానని సంక్షేమం కోసం అనేక విధాలుగా పాటుపడేవాళ్ళని, అప్పుడు కూడా చేయాల్సి వచ్చేదని, కానీ గత ప్రభుత్వంలో ప్రభుత్వ 10వ పేజీలో



# బంగాళాఖాతంలో అల్పపీడనం.. భారీ వర్షాలు



<u>విశాఖపట్నం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త</u>

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దశగా ఒడిస్సా వైపు కదులుతున్నట్లు ఏపీ విపత్తుల సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎల్లో అలర్ట్ ఇప్పటికే ప్రకటించారు. పేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది.






# చిప్పల చందును పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్



10లో

# వాలంటరీ విభాగం సంస్థాగతంగా బలోపేతం కావాలి

## విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా వాలంటరీ విభాగం సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు




<u>విశాఖపట్నం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త</u>

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పట్నం జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు పీలా ప్రేమ కిరణ్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా వాలంటరీ విభాగం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు నాగార్జున యాదవ్ పాల్గొన్నారు. సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వాలంటరీ విభాగం ఒక వెన్నుముక వంటిదని అటువంటి విభాగం సంస్థగతంగా బలోపేతం కావాలని అన్నారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో రాష్ట్ర వాలంటీర్ విభాగ ఉపాధ్యక్షులు 10వ పేజీలో




# విశాఖలో గాజు వంతెన...

9వ పేజీ తరువాయి..

కలిగిస్తుంది. కైలాసగిరి – ఇప్పుడు మరింత హైటెక్ నిలవనుంది. 360 అడుగుల ఎత్తులో ఉన్న హిల్‌టాప్ పార్క్‌లో శివ–పార్వతి విగ్రహాలు, రోప్‌వే, టాయ్ ట్రైన్, టైటానిక్ వ్యూపాయింట్ ఇప్పటికే ఉన్నాయి. ఇకపై వాటికి తోడు – గాజు వంతెనపై నడిచి, సముద్రాన్ని తిలకించే అవకాశం కలిగిస్తుంది. రూ.7 కోట్లతో నిర్మించిన ఈ వంతెన కింది నుంచి ఎటువంటి సపోర్ట్ లేకుండా, గాలిలో తేలుతున్నట్టు అనిపించే డిజైన్ ఒకేసారి 40 మంది సందర్శకులు నడవగలిగే సామర్థ్యం "2024 అక్టోబర్‌లో" ప్రారంభమైన నిర్మాణం – "ఇప్పుడు రెడీ"! పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి వీఎంఆర్డీఏ – ఆర్జే అడ్వంచెర్స్ కలిసి ప్రభుత్వ ఖర్చు లేకుండా టూరిజం అభివృద్ధికి మార్గం వీఎంఆర్డీఏకి టికెట్ ఆదాయంలో 40% వాటా ఇది కేవలం వంతెన కాదు – విశాఖ టూరిజంను మరో మెట్టు తీసుకెళ్లే వంతెన! ఫోటోలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్! త్వరలో సందర్శకులకు అందుబాటులోకి వస్తున్న ఈ బ్రిడ్జ్..

## చిప్పల చందును పరామర్శించిన..

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 95వ వార్డు సీనియర్ నాయకులు చిప్పల చందు ను పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ బుధవారం పరామర్శించారు. సుజాతనగర్‌లో ప్రైవేట్ హాస్పిటల్‌లో కొన్నిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిప్పల చెందును సినీయార్ నాయకులతో కలిసి వెళ్లారు. ఆయనతో పాటు వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, తమర్ల నర్సింగ్,మెంతి మహేష్,మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు చందు యాదవ్,మల్లువలస సన్నీ, రాంబాబు, అల్లు ఈశ్వర్ రావు, జతిన్ తదితరులు ఉన్నారు

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ..

9వ పేజీ తరువాయి..

చిన్నంశెట్టి రాజు, దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ వీసీ డి. సూర్యప్రకాష్ రావు, ఇతర న్యాయమూర్తులు ఆలపాటి గిరిధర్, పలువురు కోర్టు అధికారులు, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, గౌరవ సూచకంగా కండువాలు కప్పి ఆత్మీయ స్వాగతం పలికారు.

## ఐసెట్ రెండో విడత కౌన్సిలింగ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నేటి నుండి ఐసెట్ రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభమవుతుంది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఐసెట్ రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మొదటి విడత కౌన్సిలింగ్ జులై 28కి పూర్తయింది. రెండో విడత ఆగస్టు 4కి ప్రారంభం కావాల్సి ఉండగా అది వాయిదా పడి సెప్టెంబర్ 4 నిర్వహిస్తున్నారు.

## వాలంటరీ విభాగం సంస్థాగతంగా ..

9వ పేజీ తరువాయి..

శివ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర వాలంటీర్ విభాగ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,వైయస్సార్ సీపి నాయకులు సునీల్ విశాఖ జిల్లా నియోజకవర్గాల వాలంటరీ విభాగం అధ్యక్షులు, వాలంటరీ విభాగం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జన్యు హృద్రోగ రోగులకు సమర్థవంతమైన చికిత్స



ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మనదేశంలో జన్యు హృద్రోగ రోగుల సంఖ్య పెరుగుతోందని, దీన్ని సమర్థవంతం గా చికిత్స చేయడానికి తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని మెడికవర్ ఆసుపత్రి హృద్రోగ సీనియర్ వైద్యులు డాక్టర్ కరుణా కర్ పాడి తెలిపారు. ముఖ్యంగా ఇది మేనరికపు వివాహాలు చేసుకునే దంపతులకు జన్మించే శిశువులకు పలు రకాల జన్యు లోపాల వల్ల హృద్రోగాలు వస్తున్నా యన్నారు. వీటిని చాలా ముందుగానే గుర్తించి అవసరమైన వారికి ఆధునిక శస్త్ర చికిత్సలు చేసి రక్షించు కోవచ్చున్నారు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ బాల్ వ్యవస్థ కార్యక్రమం(ఆర్బిఎస్కె) పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం క్రింద జన్యు హృద్రోగాలకు ఉచితంగా చికిత్స దొరుకు తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకంలో కూడా వీటికి ఉచిత వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఆసుపత్రికి చెందిన కార్డియో థోరాసిక్ సర్జన్ మరియు జన్యు ఇటీవల తాము ఒడిశా రాష్ట్ర గిరిజన ప్రాంతానికి చెందిన అయిదుగురు జన్యు హృద్రోగ పిల్లలకు శస్త్ర చికిత్స చేసి రక్షించామన్నారు. ఈ మీడియా సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్, జన్యు హృద్యోగ ఇంటర్వెన్షన్ నిపుణుడు డాక్టర్ అశోక్ రాజు, డాక్టర్ సుజిత్ కుమార్ మహంతి, డాక్టర్ ఎం. విపుల్, డాక్టర్ సి.నాగ సుజిత్, డాక్టర్ వై.కృష్ణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 10వ వార్డ్‌లో ఇందిరానగర్, రాజీవ్ నగర్, వేట్నారీ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుకు వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణ బాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవీఎంసీ నిధులతో సుమారు 74 లక్షల వ్యయంతో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమా లకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. వార్డు అధ్యక్షులు గాడు అప్పల నాయుడు, జనసేన ప్రెసిడెంట్ బండి రాజా రమేష్, బీజేపీ ప్రెసిడెంట్ దొంతల రమణ, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, బుగత తాత రావు, వేమల వెంకటరావు, గుత్తుల తులసి పార్వతి, కుందూరు కొండమ్మ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రతిపాదిత రోడ్డు విస్తరణపై ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ప్రజా అవసరాల మేరకు నగరంలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టవలసి ఉందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన 2వ జోన్ ఎండాడ, 8వ జోన్ పరిధిలోని సుజాతనగర్, లక్ష్మీపురం, వేపగుంట తదితర ప్రాంతాలలో రోడ్డు విస్తరణ పై ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా అవసరాల మేరకు నగరంలో పలుచోట్ల రోడ్ల విస్తరణ పనులు చేపట్టవలసి ఉందని తెలిపారు. అందులో భాగంగా 2వ జోన్ ఎండాడలోని పోలమాంబ అమ్మవారి దేవస్థానం నుండి బీచ్ రోడ్డు వరకు ప్రతిపాదించిన 80 అడుగుల రోడ్డు విస్తరణకు చేపట్టవలసిన రోడ్డును పరిశీలించామని కమిషనర్ తెలిపారు. తదుపరి 8వ జోన్ పరిధిలోని సుజాతనగర్ నుండి లక్ష్మీపురం వేపగుంట నుండి పినగాడి రోడ్డు విస్తరణ కొరకు ప్రతిపాదించిన ప్రాంతాలను విస్తరించనున్న రోడ్డు, ఆస్తుల మార్కింగ్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు రోడ్డు విస్తరణలో నిర్ధారించిన మార్కింగ్ ల పై ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, విస్తరణ చేపట్టేటప్పుడు మార్కింగ్ ఆస్తులకు సంబంధించిన స్పష్టత ఉండేలా ఫోటోలు, వీడియోలు తీయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, హేమావతి, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతి కుమార్, దిలీప్, టిపిఓలు, టిపిఎస్ లు, టౌన్ సర్వేయర్ లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డిఫెన్స్ మద్యం పట్టివేత

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



అక్రమ డిఫెన్స్ మద్యం విక్రయాలపై టాస్కోఫోర్స్ పోలీసులు నిఘా వేశారు. ఈ మేరకు ఆరిలో పోలీస్ స్టేషన్ పరిధిలో దారపాలెంలో ఓ వ్యక్తి అనధికారికంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి చేశారు. ఓ వ్యక్తిని అదుపులోని తీసుకొని.. 20 డిఫెన్స్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం ఆరిలోవ పోలీసులకు అప్పగించారు.

## బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో వార్డు ముఖ్య నాయకుల సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 20వ వార్డు సంస్థాగత కమిటీల ఎన్నికల కొరకు పెదవాల్తేరు గ్రామంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వ హక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ పరిశీలకునిగా, బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో వార్డు ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు చితపాన రాజ్యలక్ష్మిని 20వ వార్డు అధ్యక్షురాలిగా, పాలకొల్లు మురళిను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది. పట్టాభి రామ్ మాట్లాడుతూ చంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా దూసుకుపోతుందని అన్నారు. బైరెడ్డి పోతన్న రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పి.వాసు, పి.శ్రీనివాస రెడ్డి, కొల్లి శ్రీను, కాకి శివ, చిల్లా గోపి, కొమ్ము వీర్రాజు, మదీనా తదితరులు పాలుపంచుకున్నారు.

## సింహాద్రినాథుని సన్నిధిలో గోవా గవర్నర్ దంపతులు

సింహాచలం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారు దివ్య క్షేత్రాన్ని గోవా రాష్ట్ర గవర్నర్ స్వామివారి దేవస్థానం అను వంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు బుధవారం స్వామి వారు దర్శనం చేసుకున్నారు. దేవస్థానం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు అతిథులకు ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామ చార్యులు వేద పండితులు, నాదస్వర బృందంతో సంప్రదాయబద్ధంగా పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అశోక్ గజపతిరాజు దంపతులు ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం చేసి, అనంతరం బేడా మండప ప్రదక్షిణ నిర్వహించారు. ఆ తరువాత అంతరాలయంలో స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీస్సులు అందించారు. వేదపండితులు అశోక్ గజపతిరాజు దంపతులకు వేదాశీర్వచనాలు అందించారు. వేదాశీర్వచనాలు అనంతరం సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు, దేవస్థానం తరఫున వారికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు. వీరితో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు శాసనసభ్యులు గణబాబు ఉన్నారు. ఆలయ సహాయకార్య నిర్వహణ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతికి కారకుడైన నేరస్తుడికి జీవిత ఖైదు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ఒక వ్యక్తి మెడపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసి, అతని మరణానికి కారణమైన ఘటనలో సెకండ్ ఏడిజె కోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితుడికి కఠిన కారా గార జీవిత ఖైదు, నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికి రూ.3 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2016వ సంవత్సరం ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్యాయత్నంపై ఫిర్యాదు దారుడు తెలియజేస్తూ, తన సోదరుడు కృష్ణను పాత కక్షల కారణంగా నిందితుడు దుర్గా రావు కత్తితో మెడకు పొడిచి హత్యాయత్నం చేశాడని, ఈ దాడిలో బాధితునికి తీవ్రమైన రక్తస్రావం అవ్వడం వలన వెంటనే కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించి, దుర్గా రావుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. చికిత్స పొందుతున్న కృష్ణ నాలుగు రోజుల తరువాత తీవ్ర రక్తస్రావం కారణంగా మరణించాడు. మృతుని సోదరుడు ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నెం. 244/2016లో నమోదు చేసిన కేసులోని సెక్షన్ 307 (హత్యాయత్నం)ని సెక్షన్ 302 (హత్య)గా మార్చారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు ముద్దాయికి జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు నిచ్చింది.

## ఋషికొండ ప్యాలస్‌ను ..

9వ పేజీ తరువాయి..

ఆస్తులు తాకట్టు పెట్టడం చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఋషికొండలో ప్రజాధనంతో కట్టిన భవనాలు పెచ్చులు ఊడిపోతున్నట్లు తెలుసుకొని చాలా బాధనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భవనాలు పెట్టిన 600 కోట్లు ఉత్తరాంధ్రకు సుజల స్రవంతి పై పెట్టి ఉంటే అది పూర్తయ్యేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్యాలెస్ ఏం చేయాలి అని ప్రభుత్వం ప్రజలను అడుగుతుందని దానిని పిచ్చి ఆసుపత్రిగా మార్చేస్తే బావుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



పద్మనాభం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పలు బ్యాంకుల ద్వారా అములు చేస్తున్న పలు రకాల వివిధ రకాల భీమా పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆర్‌బిఐ రీజనల్ డైరెక్టర్ ఎఐ బషీర్ ప్రజలను, బ్యాంకు ఖాతాదారులను కోరారు. రెడ్డిపల్లి ఎస్‌బిఐ మేనేజర్ వెంకటేష ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ప్రజలకు కేంద్ర ప్రప్రభుత్వ భీమా పథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు నిర్వహిస్తున్న గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం లో బాగంగా నేటికి 352 గ్రామాలలో ఈ సదస్సులు చేపట్టారని ఆయన అన్నారు.అలాగే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన,జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈకేవైసీ, నామిని,సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. అలాగే ఈ పథకాలపై మాట్లాడిన లబ్ధిదారులకు ఆయన బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ డిజెఎం రాహుల్ శంక్రిత్యా, ఆర్ ఎం అభిషేక్ కుమార్, మేనేజర్ రాఘవేంద్ర, నాయకులు గంగరాజు, కోన రమణ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **BADDI NAGESWARA RAO** S/O BADDI DURGA RAO previously called BADDIKL NAGESWARA RAO R/O 13-14/1, KRISHNA NAGAR, GOPALAPATNAM, VIZAG, now changed my name from BADDIKL NAGESWARA RAO to BADDI NAGESWARA RAO. Henceforth I will be called as **BADDI NAGESWARA RAO** for all purposes.
(Ro.No.21283)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

30-9-3, మొదటి అంతస్తు, శారద వీధి, సెంటర్ పాయింట్ హోటల్ ఎదురుగా, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారిచే ఉద్దేశ్య పూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించి నిర్ణయం / ఆమోదం ఋణగ్రహీతకు తెలియచేస్తూ నోటీసు**

టు, తేది.02.09.2025

1. మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ (సంస్థ), డోర్ నెం.53-19-16/3, చైతన్య నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం – 530013. 2. శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి (భాగస్వామి & హామీదారు), డోర్ నెం.53-19-16/3, చైతన్య నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం – 530013.

డియర్ సర్,

మా విశాఖపట్నం బ్రాంచ్ నుండి శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ ఋణ సదుపాయములను పొందినారు. తేది.27.07.2021న ఎన్.పి.ఎ.గా వర్గీకరించారు. 02.09.2025 నాటికి మొత్తం బకాయిలు రూ.8.92 కోట్లు. ఋణగ్రహీత సంస్థ, దాని భాగస్వాములు మరియు హామీదారుల నిర్లక్ష్యం లేదా పనితీరు కారణంగా సదరు ఖాతా డిఫాల్ట్‌కు దారితీసిందని, ఈ చర్యలను 2024లో సూచించిన ఆర్‌బిఐ మార్గదర్శకాలు (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్లు ట్రీట్మెంట్) ప్రకారం తేది.09.01.2025న విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ (డబ్ల్యుడిఐసి) పరిశీలించినది. అవకతవకలు/లోపాలను గుర్తించిన కమిటీ విల్ఫుల్ డిఫాల్టర్‌గా (ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు) వర్గీకరించడానికి ప్రమాణాలకు తగి ఉన్నట్లు కమిటీ ప్రాథమికంగా గుర్తించినది మరియు తదనుగుణంగా భాగస్వామ్య సంస్థ, శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవిని విల్ఫుల్ డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేయడానికి అనుమతించినది. ఈ క్రింద మూడు పత్రికలలో తెలిపిన విధంగా ఉద్దేశపూర్వక డిఫాల్ట్ యొక్క కారణాన్ని తెలియజేస్తూ షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేస్తూ, భాగస్వామ్య సంస్థ మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి గారికి లెటరు తేది.04.02.2025 ద్వారా వివరిస్తూ వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ఎందుకు వర్గీకరించకూడదో తమ ఫిర్యాదు/ఇబ్బందులను దాఖలు చేయుటకు 21 రోజుల గడువు ఇవ్వడమైనది.

**ఎస్‌సిఎన్ జారీ మరియు దాని ప్రతిస్పందన:**

డబ్ల్యుడిఐసి వారి 09.01.2025 నాటి ఆదేశాల ప్రకారం, పైన పేర్కొన్న భాగస్వామ్య సంస్థ మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవికి 04.02.2025న లెటరు ద్వారా షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేయబడింది. షోకాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా ఎస్‌సిఎన్‌కి వ్యతిరేకంగా ఋణగ్రహీత సంస్థ, దాని భాగస్వాములు మరియు హామీదారుల నుండి ఎటువంటి సమాధానం రాలేదు. ఎస్‌సిఎన్ యొక్క జారీ ఫలితాన్ని మరింత చర్చ కోసం డబ్ల్యుడిఐసి వారికి దాఖలు చేయడమైనది.

**విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారు 29.03.2025న ఈ క్రింది సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.**

1. కుమారి మాయా నాగరాజన్, చీఫ్ జనరల్ మేనేజర్, చైర్పర్సన్
2. శ్రీ రామ్ కుమార్ దాస్, జనరల్ మేనేజర్, సభ్యులు
3. శ్రీ. రాకేష్ సెహగల్, జనరల్ మేనేజర్, సభ్యులు

విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ 04.02.2025 నాటి షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్)ను భాగస్వామ్య సంస్థ, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి గారికి బ్రాంచ్ మేనేజర్ విశాఖపట్నం బ్రాంచ్ వారు జారీచేసినారు మరియు ట్రాకింగ్ వివరాల నివేదిక ప్రకారం అన్ని నోటీసులు అందజేసినట్లు నమోదు చేయడమైనది. భాగస్వామ్య సంస్థ, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వలేదు. భాగస్వామ్య సంస్థగా, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి సమాధానం ఇవ్వలేదు, దీని ప్రకారం పరిశీలిస్తే, వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడం పట్ల స్పందించుటకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది మరియు ఇది షోకాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించటమే అవుతుంది.

| రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024 (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్ల ట్రీట్మెంట్) ఆదేశాల యొక్క పేరా-3 (1) (బీ) సంబంధిత నిబంధన | ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి ఋణగ్రహీత/ప్రమోటర్(లు)/డైరెక్టర్(లు)/హామీదారు(లు) వారి నిర్లక్ష్యం లేదా పనితీరు చర్యలను బహిర్గతం చేయు రుజువు | ఋణగ్రహీత కంపెనీ, దాని ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) మరియు హామీదారు(లు) దాఖలు చేసినవి | సహేతుకమైన కారణాలతో అంగీకారం/అంగీకార కాదు దాఖలు చేసినది |
| --- | --- | --- | --- |
| క్లాజు–చెల్లించు సామర్థ్యత కలిగి చెల్లించక పోవుట | భాగస్వామి / హామీదారు యొక్క నికర విలువ క్రింద ఇవ్వబడినది.<br>పేరు – శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి; హోదా – భాగస్వామి & హామీదారు; నికర విలువ (రూ. కోట్లలో) – 20.82; నాటికి – 14.11.2019<br>మొత్తం – 20.82<br>పై అంశం గమనిస్తే, భాగస్వామి మరియు హామీదారు బ్యాంకు బకాయిలు చెల్లించు సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, ఉద్దేశ్యపూర్వకంగానే బ్యాంకు బకాయిలు చెల్లించుటకు ఇష్టపడటం లేదని స్పష్టమవుతుంది. | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు | అప్పటి నుండి ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు కనుక ఇది షోకాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించినట్లే సమానం |
| క్లాజు– నిధులు మళ్లింపు చేయుట | ఫోరెన్సిక్ ఆడిట్ (ఎఫ్.వై 2010-2011 నుండి 17-07-2022 వరకు) 27.03.2023 నాటి నివేదిక ప్రకారం, ఖాతాలో ఎటువంటి వివరణ లేకుండా పెద్ద విలువ డెబిట్ లావాదేవీలు జరిగాయని గమనించబడినది, ఇది నిధుల మళ్లింపుకు స్పష్టమైన అంశం, కొన్ని లావాదేవీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి<br>31.12.2015 రూ. 20.00 లక్షలు<br>16.11.2019 రూ. 50.00 లక్షలు<br>04.06.2020 రూ. 37.00 లక్షలు | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు | అప్పటి నుండి ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు కనుక ఇది షోకాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం |
| క్లాజు– అనుబంధ సంస్థలు/ గ్రూప్ కంపెనీలు లేదా ఇతర కార్పొరేట్‌లకు సంబంధిత పార్టీ లావాదేవీల ద్వారా ఏ పద్ధతుల ద్వారా నైనా నిధులను బదిలీ చేయడం | సంబంధిత పార్టీ లావాదేవీలు<br>ఫోరెన్సిక్ ఆడిటర్ ప్రకారం సంస్థ సంబంధిత పార్టీ లావాదేవీలు చేసిందని మరియు 31.03.2020 నాటికి క్రింది పార్టీల నుండి ఈ క్రింది మొత్తం బకాయి ఉందని గమనించినది<br>శ్రీ. ఎస్ నరసింహరాజు నుండి రూ. 1.08 కోట్లు<br>శ్రీ ఎస్ పోలా రాజు నుండి రూ. 2.39 కోట్లు | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు | అప్పటి నుండి ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు కనుక ఇది షోకాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం |

అనుగుణమైన చర్యలు మరియు రికార్డులను పరిశీలించిన తర్వాత, భాగస్వామ్య సంస్థ, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవిని ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్ (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్ల ట్రీట్మెంట్) 2024 నందలి క్లాజు–1 ప్రకారం చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ చెల్లించడానికి ఇష్టపడకపోవటం, 2. నిధుల మళ్లింపు చేయటం వలన ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడానికి విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించినది.

పై వాటిని దృష్టిలో ఉంచుకుని, మీ అందరినీ "ఉద్దేశపూర్వక డిఫాల్టర్" గా వర్గీకరించడానికి డబ్ల్యుడిఐసి తీసుకున్న నిర్ణయాన్ని మేము ఇందుమూలముగా మీకు తెలియజేస్తున్నాము. డబ్ల్యుడిఐసి యొక్క ఈ నిర్ణయాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & 2 చీఫ్ జనరల్ మేనేజర్/జనరల్ మేనేజర్ వారితో కూడిన ఆర్‌బిఐ సర్క్యులర్ పరిధిలో ఏర్పాటు చేసిన డబ్ల్యుడిఆర్‌సి సమీక్షించాలి/ధృవీకరించాలి. భాగస్వామ్య సంస్థ, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవికి వ్యక్తిగత విచారణ అవకాశాన్ని డబ్ల్యుడిఆర్‌సి కల్పిస్తుంది.

భాగస్వామ్య సంస్థ, మెస్సర్స్ శ్రీ మహేశ్వరి కన్‌స్ట్రక్షన్స్ & ఇంజినీరింగ్ వర్క్స్ మరియు దాని భాగస్వామి & హామీదారు శ్రీమతి ఎస్. సూర్య భాస్కర్ దేవి ఈ నిర్ణయం పట్ల బాధపడితే, ఈ సమాచారం అందిన తేదీ నుండి 15 రోజుల వ్యవధిలోపు బ్యాంకు యొక్క విల్ఫుల్ డిఫాల్టర్ రివ్యూ కమిటీ (డబ్ల్యుడిఆర్‌సి) ముందు వారి ప్రాతినిధ్యాన్ని/వ్యక్తిగత విచారణ కోసం లిఖితపూర్వకంగా అభ్యర్థనను దాఖలు చేయవచ్చును. నిర్ణీత వ్యవధిలోపు ఎటువంటి ప్రాతినిధ్యాన్ని / అభ్యర్థనను స్వీకరించకపోతే, మీరు వ్యక్తిగత విచారణ అవకాశాన్ని పొందేందుకు ఆసక్తి చూపనందున లేదా మీరు వ్యక్తిగతంగా లేదా వ్రాతపూర్వకంగా చేసిన ప్రాతినిధ్యాన్ని / దాఖలుతో డబ్ల్యుడిఆర్‌సి సంతృప్తి చెందకపోతే (సందర్భానుసారంగా), ఇండియన్ బ్యాంక్ యొక్క డబ్ల్యుడిఆర్‌సి మిమ్మల్ని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి సహేతుకమైన ఆదేశాన్ని జారీ చేస్తుంది మరియు డబ్ల్యుడిఆర్‌సి ద్వారా అటువంటి వర్గీకరణపై, మీ ఫోటో ప్రచురించబడుతుంది మరియు మీ పేరు ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఆర్‌బిఐ, సిబిల్ మరియు ఇతర క్రెడిట్ సమాచార కంపెనీలకు నివేదించబడుతుంది మరియు వర్తించే చట్టం ప్రకారం బ్యాంక్ తగిన చట్టపరమైన చర్యలను కూడా తీసుకోవచ్చును.

ఈ కమ్యూనికేషన్ బ్యాంక్ యొక్క విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ అనుమతితో జారీ చేయడమైనది.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 02-09-2025

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## 5న సిరత్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ, సభ



విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లెల్లాహూ ఆలేహీ వసల్లం జన్మ దిన వేడుకలు ఈనెల 5న విశాఖపట్నం జిల్లా సిరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీరత్ కమిటీ అధ్యక్షులు మునీర్‌ఖాన్ బాబా తెలిపారు. బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 5న జరుగు శాంతి ర్యాలీలో మహమ్మద్ ప్రవక్త భోదనలు ప్రచారం చేస్తామన్నారు. ఐక్యత, సర్వమానవాళికి సమానత్వం, సోదర భావం మానవుని కర్తవ్యం అన్నారు. మానవులందరిని సమాన దృష్టితో చూడాలని మనిషికి మనిషికి మధ్య ఎలాంటి వ్యత్యాసం గాని ఆదిపత్యంగాని లేదని ప్రవకర్త వితంతు స్త్రీని వివాహం చేసుకొని స్త్రీ ఔనత్యాన్ని శిఖరస్థాయికి చేర్చారన్నారు. 5శుక్రవారం మధ్యాహ్నంపాత జైలు రోడ్డు ఉమెన్స్ కాలేజీ నుంచి బయలుదేరి రెడ్నాం గార్డెన్స్, జగదాంబ పూర్ణా మార్కెట్ మీదుగా ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో శాంతి యాత్ర చేరుతుం దన్నారు. రాత్రి 7నుంచి 8×15 వరకు మౌలానా మహ్మద్ ఖాసిమ్ రజా మన్ జారి మురదాబాద్ యూపీ వారిచే ధార్మిక ప్రసంగం రాత్రి నుంచి లంగర్ వచ్చిన భక్తులం దరికి భోజన వితరణ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శి ఎస్ ఏ కే జిలాని, కోశాధికారి ఎస్‌ఏ ఆసిఫ్, ఫౌండర్‌మహమ్మద్ షబ్బీర్, రఫీ పిఆర్వో ఎస్‌కె అహ్మద్ వలి కార్పొరేటర్ మహమ్మద్ బర్కత్ ఆలీ, ముస్లిం నాయకులు, మీరు అబ్బాస్ హుస్సేన్, ఐ హెచ్ ఫారుక్, హైదర్ ఆలీ సింకా పాల్గొన్నారు.

## ఎలమంచిలి నియోజకవర్గంలో వినాయక మండపాలను సందర్శించిన కర్రి సాయికృష్ణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గణపతి నవరాత్రుల సందర్భంగా యలమంచిలి నియోజక వర్గం మునగపాక మండలంలోని గవర్ల అనకాపల్లి, వాడ్రాపల్లి గ్రామాలు, మునగపాక గ్రామంలోని పాటి దిబ్బ, పంచాయితీ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ సంద ర్శించారు. వినాయక స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆరోగ్యం ఆయుష్షు, రాష్ట్ర అభివృద్ధి కోసం వినాయక స్వామిని ప్రార్ధించారు. నాయకులు దాడి జగన్నాధరావు, మల్లశేషుతో పాటు కూటమి నాయకులు యువత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యానగర్‌లో ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి అందజేసిన సనపల వరప్రసాద్



మాధవధార, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు సత్యానగర్ కొండవాలు ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ఆయన కార్యాలయంలో బుధవారం 50వార్డు టీడీపీ అధ్యక్షులు, విశాఖ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ వినతి అందజేశారు.గత నెలలో కురిసిన వర్షాలకు కొండ ప్రాంతం కుంగిపోయిందని వివరించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ వారు ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి తాత్కాలిక ఊరట కలిగించారని ఎమ్మెల్యేకు వివరించారు. రానున్న వర్షాలు నేపథ్యంలో కొండ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని కావున సత్యా నగర్ ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జీవీఎంసీ కమిషనర్ తో ప్రహరీ గోడ నిర్మాణం విషయంపై చర్చిస్తానని,త్వరలో ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చినట్లు వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు బీజేపీ అధ్యక్షులు కూన వెంకట్రావు,రంది ఈశ్వరర్రావు, రామకృష్ణ,శంకర్రావు, గోవింద్,సత్యా నగర్ ప్రాంతవాసులు ఉన్నారు.

## జీవీఎంసీ 71వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



గాజువాక,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

జీవీఎంసీ 71 వ వార్డు శ్రీరాంనగర్‌లో బాల గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్స వాల సందర్భంగా అన్న సమారాధన ఘనంగా కార్యక్ర మం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, మాజీ వార్డు కౌన్సి లర్ పప్పు రాజారావు మాజీ వార్డు అద్యక్షులు పప్పు శంకర రావు బాలగణపతి యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతాప రావు శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు, సాహుకారి కిషోర్ కుమార్, జాజుల కుమార్, రవి చిటిమిరెడ్డి సురేష్, బత్తుల దేవా, సంతు, చినబాబు, నాని, హరీష్ కార్తీక్‌లతో పాటు సుమారు 300 మంది భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం..పేదల పక్షపాతి

### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక,సెప్టెంబర్, 3,ప్రభాతవార్త

గాజువాకలో అనారోగ్య సమస్యతో బాధపడు తున్న బండారు గన్న చరణ్ అనే వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్‌ను బుధవారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భం గా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని వారి అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలందరికీ అత్యున్నతమైన వైద్యం అందాలని తపనతో రూ.2,99,272 చెక్కును ఆ వ్యక్తికి అందజేయడం జరిగిందని అన్నారు. కళాసి సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, పల్లా శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలసి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డర్హాం తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



డర్హాం తెలుగు అసోసియేషన్, కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ జిటిఏ సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ భట్టర్ పురోహితులు ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. రెండు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే కెనడా ధోల్ కార్యక్రమం రెండు రోజులు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. మొదటి రోజు నిర్వహించిన ప్రతిష్ట పూజలో పికరింగ్ ఎంపీ జునటియా నాథన్, రెండవ రోజు కల్చరల్ కార్యక్రమాలు, ఫ్లాష్ మాబ్, ధోల్ డాన్సులతో పాటుగా 30 కేజీల లడ్డు వేలం పాట ఘనంగా జరిగింది. ఓషావా ఎంపీ రొండా కిర్క్‌లాండ్ రెండో రోజు కార్యక్రమంలో హాజరయ్యారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది అన్ని ఉత్సవాలను కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాలకు జన సంఖ్య పెరుగుతూ వస్తుందని, రెండు రోజులు పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలకు అత్యధిక మంది సభ్యులు హాజరైనట్లు తెలిపారు. అనంతరం ఇండియన్ ఐసోల్ బి సరిగమపా ఫేమ్ ఆర్సీ టీమ్ బ్యాండ్ మ్యూజిక్ ఆహుతలను ఉర్రుతలుగించింది. ఈ కార్యక్రమంలో డర్హాం తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వాతి మిరియాల, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ నాలం, కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ జిటిఏ ప్రెసిడెంట్ సౌరబ్ బేడీ, వైస్ ప్రెసిడెంట్ శివేంద్ర చౌబేయ్, ట్రెజరర్ భానుప్రియ పిల్లలమర్రి, ఎగ్జిక్యూటివ్ అండ్ ఆపరేషన్ హెడ్ గౌతమి ఎర్రంశెట్టి, జెనరల్ సెక్రటరీ శ్రీ భార్గవి శెట్టలూరి, కల్చరల్ హెడ్ ప్రేరణ దత్త, కల్చరల్ అసిస్టెంట్ ప్రియా వడ్డే, కల్చరల్ సెక్రటరీ సాహితీ పాల్గొన్నారు.

## 98వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



సింహాచలం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం గాంధీ నగర్‌లో జీవీఎంసీ సాధారణ నిధులు 16 లక్షలతో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌ను నాణ్యత పాటించాలని అన్నారు. గాంధీ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిరిపరపు సురేష్, కార్యదర్శి తాళ్ళ నాగరాజు, తాళ్ళ ఉదయ్, తిమడాని అప్పలరాజు, యలమంచిలి ప్రసాద్, ఏ.ఈ దుర్గ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామ రోడ్డులో గుంతలను కప్పించిన తహాశీల్దారు

పద్మనాభం, సెప్టెంబరు 3,ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామం గుండా ఉన్న రోడ్డులో వర్షాలకు శేరీఖండం వద్ద పడిన గోతులను బుధవారం తహాశీల్దారు కె.ఆనంద్ రావు పూడ్చివేయించారు.అయితే గత మూడు నెలల నుండి ఈ గోతుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గోతులను పూడ్చివేయడంపై వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# పుణెరి పల్టాన్ హ్యాట్రిక్ విక్టరీ

### 45-36 తేడాతో బెంగాల్ వారియర్స్‌పై గెలుపు -సూపర్ టెన్స్‌తో రాణించిన అస్లాం, ఆదిత్య షిండే



విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌లో మాజీ చాంపియన్ పుణెరి పల్టాన్ అద్భుత ఆటతో అదరగొడుతోంది. మెగా లీగ్‌లో వరుసగా మూడో మ్యాచ్‌లో గెలిచి హ్యాట్రిక్ సాధించింది. కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్ (11 పాయింట్లు), మరో రైడర్ ఆదిత్య షిండే (11 పాయింట్లు) సూపర్ టెన్స్‌తో విజృంభించడంతో వైజాగ్‌లోని విశ్వ నాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో బుధవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో పుణెరి 45-36 తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తుగా ఓడించింది. బెంగాల్ తరఫున కెప్టెన్, స్టార్ రైడర్ దేవాంక్ దలాల్ (17 పాయింట్లు) మరోసారి సూపర్ టెన్ సాధించినా మిగతా ఆటగాళ్లు నిరాశపరచడంతో ఆ జట్టుకు తొలి ఓటమి తప్పలేదు. రైడింగ్‌లో ఇరు జట్లూ పోటాపోటీగా ఆడినా.. డిఫెన్స్‌లో పుణెరి పూర్తిగా పైచేయి సాధించింది. గురువారం జరిగే తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడనుంది. మరో మ్యాచ్‌లో పుణెరి పల్టాన్-దబాంగ్ ఢిల్లీ కేసీ పోటీ పడతాయి.

## 5న ఉపాధ్యాయులకు సత్కార ఉత్సవ సభ

### మాస్టర్ ఇకె శతజయంతి వేడుకలలో భాగంగా బాలభానులో నలభైమందిని సత్కరించునున్న యూనివర్సల్ యుత్, మహిళా వాకర్స్

మాధవధార, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.వంశీ కృష్ణ వర్మ, మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.మాధవి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5న టీచర్స్ డే సందర్బంగా మురళీనగర్‌లోని "బాలభాను విద్యాలయం ఉపాధ్యాయులకు 'సత్కార ఉత్సవ సభ'ను నిర్వహిస్తున్నట్లు జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి హెచ్. శ్రీనివాస రాజు తెలిపారు. నవయుగయోగి, ప్రాక్ పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయకర్త, నిస్వార్ధ సేవా చైతన్య స్పూర్తి ప్రదాత, మానవాళికి మహోన్నత మార్గదర్శి, అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ "జగద్గురుపీఠం" వ్యవస్థాపకులు 'మాస్టర్ ఇకె 'శత జయంతి మహోత్సవ' వేడుకులలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సభలో ముఖ్యఅతిథిగా ఎసిఎన్ ఇన్ఫోటెక్ చైర్మన్ డా.కమల్ బయిద్, విశిష్ట అతిథులుగా డా.చింతలపాటి సత్యదేవ్, డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్, ది వరల్డ్ టీచర్ ట్రస్ట్, బాలభాను విద్యాలయం కరస్పాండెంట్ బి.ఆర్.కె. రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కె.ద్వారకానాధ్, నందూరి రామకృష్ణ, యు.శుభ, సి హెచ్. శ్రీనివాసరాజు, ఆర్.ఆర్.ఆర్ మహేష్ తదితరులు పాల్గొని బాలభాను విద్యాలయంలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతరులను నలభై మందిని ఘనంగా సత్కరించనున్నట్లు యూనివర్సల్ యూత్ వాకర్స్ ప్రధాన నిర్వాహకురాలు చింతలపాటి శ్రీఇంద్రదీప్తి తన ప్రకటనలో తెలియజేసారు.

## దేశ నిర్మాణంలో జాతీయ సేవా పథకం కీలకం

### విద్యార్థుల తమ సహజ నైపుణ్యాలతో రాణించాలి -జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మెగా ఈవెంట్ నిర్వహించాలి




విశాఖపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

దేశ నిర్మాణంలో జాతీయ సేవా పథకం వలంటీర్లు కీలక భూమిక పోషించాలని ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. బుధవారం ఏయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ రిపబ్లిక్ డే ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ సహజ నైపుణ్యాలతో రాణించాలన్నారు. మన సామర్థ్యాలను గుర్తించి, వాటిని మరింత మెరుగుపరచుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మెగా ఈవెంట్ని నిర్వహించాలని సూచించారు. సమావేశానికి గౌరవ అతిథిగా హాజరైన జాతీయ సేవా పథకం ప్రాంతీయ కేంద్ర యువజన అధికారి శ్రీ సైదా రమావత్ మాట్లాడుతూ జాతీయ సేవా పథక కార్యక్రమాలు అన్నిటిలోకి అత్యున్నతమైనది గణతంత్ర దినోత్సవ శిబిరం అని అన్నారు. పారదర్శకంగా, పూర్తిగా ప్రతిభఆధారంగా పూర్వ గణతంత్ర శిబిరానికి వాలంటీర్లను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అన్ని రంగాలలో ప్రతిభావంతమైన యువతను ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. సమావేశంలో గౌరవ అతిధిగా పాల్గొన్న రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి డా.ఎం.సుధాకర్ మాట్లాడుతూ- జాతీయ సేవా పథక కార్యక్రమాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ అగ్ర భాగాన ఉందని ప్రశంసించారు. శిబిరానికి హాజరైన వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఎంపిక ప్రక్రియలో భాగమవుతున్న వాలంటీర్లను అభినందించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి సింహాచలం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వలంటీర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారతదేశం లో ఐదు జోన్లలో పూర్వ గణతంత్ర శిబిరాలు నిర్వహిస్తారని, వాటి నుండి ఎంపికైన 200 మంది అత్యంత ప్రతిభావంతులను గణతంత్ర దినోత్సవ శిబిరానికి పంపిస్తారని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ఇతర ప్రోగ్రాం అధికారులు, జోనల్ అధికారి డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం వివిధ దశలలో ఎంపిక ప్రక్రియ కొనసాగింది.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/3/2025 10:34 PM Page 1






# లోపాలను కాకుండా సామర్థ్యాలను గుర్తించాలి

**- జిల్లా విద్యాశాఖధికారి గిడ్డి అప్పారావు నాయుడు**

**చోడవరం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

దివ్యాంగ బాలబాలికల్లో లోపాలను కాకుండా సామర్థ్యలను, అభిరుచులను గుర్తించినట్లయితే అద్భుతంగా రానించగలరని దానికి ఉదాహరణ రెండుచేతులు లేకపోయినా, కాళ్ళను ఉపయోగించి విలువిద్యలో పారా ఒలింపిక్స్ పథకాన్ని సాధించిన సీతలుదేవి ని ఆదర్శంగా తీసుకోవాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖధికారీ గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. బుధవారం చోడవరం బాలికొన్నత పాఠశాలలో చోడవరం నియోజకవర్గం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కొరకు గుర్తింపు నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలుకి సేవ చేయగలిగే, సామర్థం సమర్థత తల్లిదండ్రులుగా ఉంది కాబట్టి మనకు ఆ పిల్లలు జన్మించారని భావించి వారి అభివృద్ధికి అందరం తోడ్పాటును అందించాలని సూచించారు. తల్లిదండ్రులను, రిసోర్స్ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులను కోరారు. ఇప్పటికే మన జిల్లాలో ఇలాంటి పిల్లల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవల జాతీయస్థాయిలో కూడా క్రీడల్లో అద్భుతంగా రాణించారని ఈ సందర్భంగా చెప్పారు. అంతేకాకుండా సమగ్రశిక్ష ద్వారా అర్హులైన పిల్లలందరికీ ఉపకరణాలు అందించడంతో పాటు వివిధ రకాల




అవసరమైన అలవెన్స్ లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లల్ని పాఠశాలకు భవిత కేంద్రాలకు విధిగా పంపించాలని కోరారు. మండల విద్యాశాఖధికారి పాండు రంగారావు మాట్లాడుతూ ఇలాంటి పిల్లలకు అందజేసే ఉపకారణాలు శరీర బాగాలు లాంటివని, వాటి సహాయం ఉంటె ఎవరి సహాయం అవసరం లేదని తెలిపారు. మండల విద్యా శాఖధికారి 2 సింహాచలం మాట్లాడుతూ దివ్యాంగులైన కూడా ఎన్నో రంగాల్లో అద్భుతంగా రాణించారు. స్టీఫెన్ హాకింగ్ భౌతిక శాస్త్రవేత్త ఎన్నో ప్రయోగాలు చేశారు. ఆయన కాళ్ల చేతులు కూడా పనిచేయవు ఇటువంటి వాళ్ళందరినీ ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని తెలియజేశారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త కృష్ణం నాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గ కేంద్రాల్లో ఈ శిబిరాలు నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ శిబిరాలకి అవసరమైన దివ్యంగు బాలబాలికలు అందరూ హాజరై నమోదు చేయించుకుని ఉపకరణాలు పొందడానికి అందరూ తోడ్పాటును ఇవ్వాలని తెలియజేశారు. వైద్యబృందం శ్రీనువాసరావు, ఎన్టీఆర్ వైద్యశాల, ఆడియోలోజిస్ట్ రాజేశ్వరి పరీక్షలు నిర్వహించారు. భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి జోనాథ్ శోభర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ప్రత్యేక ఉపాధ్యాయులు, బి అప్పలరాజు, చిన్ని వరప్రసాద్ నాగమల్లి రాజా రిసోర్స్ ఉపాధ్యాయులు జగన్నాథం నాయుడు, దేవుడు నాయుడు పోలిరాజు, సత్యనారాయణ రమేష్, బాలిక ఉన్నత పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు శ్రీవల్లి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, సిఆర్పి కేవీఎం నాయుడు, బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 178 మంది దివ్యాంగులు ఈ శిబిరానికి హాజరయ్యారని జిల్లా సహిత విద్య సమన్వయ కర్త బి. కృష్ణం నాయుడు తెలిపారు.

## భారీ అన్న సమారాధన పాల్గొన్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు సుమారు 3000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు ముందుగా ఎమ్మెల్యే రాజు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గూనురు సురేష్, శ్రీనివాస్ మాస్టర్, వీఆర్వో వెంకటలక్ష్మి, నూకరాజు, గోవింద్, కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ప్రజా ప్రయోజనాల కోసమే జనవాని: ఎమ్మెల్యే విజయ్ కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ప్రజలపక్ష ప్రభుత్వం నిరంతరం ప్రజాప్రయోజనాలకోసం పని చేస్తుంది అని శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో లబ్ధిదారులు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల కోసమే జనవాని కార్యక్రమం నిర్వహిస్తు ప్రజా సమస్యలను తీర్చడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకూటి రమేష్, కొటారు శ్రీను, లోవరాజు, గంధం శివ, కూటమి నాయకులు కరణం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామ పంచాయతీ కి చెందిన ప్రగడ లక్ష్య కుటుంబానికి 54 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఉపమాక గ్రామటీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీను, యలమంచిలి రమణబాబు, కొప్పిశెట్టి వాసు తదితర పాల్గొన్నారు.

## చెర్లోపాలెంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

**అనకాపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



చెర్లోపాలెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం తనిఖీలు నిర్వహించారు. మునగపాక మండలం, చూచుకొండ పీహెచ్‌సీ పరిదిలో గల చెర్లోపాలెం ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం సందర్శించి ఇక్కడ అమలు చేస్తున్న వివిధ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ లో నమోదు చేసిన వివరాలకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన డేటాకు సరిపోయిందా లేధా అనే వివరాలు పరిశీలించారు. ఇందులో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎ.రామచంద్రరావు, డేటా మేనేజర్ వై. జనార్ధన్, ఎంపీహెచ్‌ఈవో గుర్రం శ్రీనివాసరావు ,హెచ్ వి బేగం, ఎ ఎన్.ఎం, కృష్ణవేణి, మంగ తల్లి, శారద, సంతోషికుమారి, ఎం.ఎల్.హెచ్.పి. ఆర్.దేవి, కళావతి, కిన్నెర, ఆశలు పాల్గొన్నారు.

## ఆర్డీవో దృష్టికి నిర్వాసితుల సమస్యలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా సాగు భూములకు పరిహారం అందని కొంతమంది నిర్వాసితుల సమస్యలపై ఆర్డీవో వివి రమణకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు తో పాటు బుచ్చిరాజుపేట సర్పంచ్ శ్రీను, పలువురు నిర్వాసితులు మంగళవారం కలిసి విన్నవించుకున్నారు. నిర్వాసితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంకా కొంతమంది వర్తింప చేయాలని ఆర్డిఓ కోరారు. ఆర్డిఓతో పాటు ఎస్డిసి అనిత, తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, డిప్యూటీ తాసిల్దార్ జి వి ఎస్ నారాయణరావులు ఉన్నారు.

## వివాహమైన ఆడ పిల్లలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ భూ సేకరణ లో భూములు, ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో 2016 అవార్డు ప్రకటించిన దగ్గర నుండి వివాహం అయిన ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని బుధవారం నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం వద్ద చందనాడ పంచాయతీ, తుమ్మల పేట కు చెందిన ఆడ పిల్లలు, వారి తల్లి దండ్రులు కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపట్టి తహసిల్దార్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యు. రమేష్ ,పి. వాణి, టి. వెంకటలక్ష్మి, పి. శ్రీదేవి ,ఎం. నాగదుర్గ, వి. నాగసత్య, ఎం. కుమారి, ఎస్. నూకరత్నం, పి సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

## రాయపురాజు పేటలో వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



చోడవరం మండలం రాయపురాజుపేటలో మాజీ సర్పంచ్ అచ్చి అమ్మ ఇంటి వద్ద వరసిద్ధి వినాయకుని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దర్శించుకున్నారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం పంపిణీ చేశారు సుమారు 1500 మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, సర్పంచ్ బొడ్డేడ రామనాయుడు, శ్రీను, గణేష్, గంగరాజు, అధిక సంఖ్యలో భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆది గణపతి శిబిరంవద్ద ఘనంగా లక్ష్మీగణపతి హోమం

**చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరం హార్డింజ రెస్ట్ హౌస్ వద్ద ఈ ఏడాది నూతనంగా ఏర్పాటుచేసిన 63 అడుగుల ఆది గణపతి విగ్రహం వద్ద ఏకాదశి పురస్కరించుకొని శనివారం లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. సిడిపిఎం ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు మొట్టమొదటిసారిగా చోడవరంలో భారీ విగ్రహం ఏర్పాటు చేయడంతో జిల్లా నలుమూలల నుంచి అనేకమంది భక్తులకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదల స్వీకరిస్తున్నారు

## లక్ష్మీగణపతి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం

**చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా బుధవారం పుణ్య దంపతులచే శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో దీక్షాపరులైన బ్రాహ్మణోత్తములచే స్మార్త ఆగమ శాస్త్ర ప్రకారం లోక రక్షణార్థం లోక కళ్యాణార్థం భాద్రపద శుద్ధ ఏకాదశి, గణపతి నవరాత్రులు సందర్భంగా దంపతులైన సీతా కళ్యాణాన్ని, పల్లకి ఉత్సవం, ఊంజల్ సేవ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. అఘోర స్వామి లక్ష్మీ గణపతి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సర్వ శ్రేయోభివృద్ధికి నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే వేకువజామునే లక్ష్మీ గణనాథుడికి పురుష సూక్త విధానాల్లో పంచామృతములు, ఫలోదక అభిషేకములు, సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం, భారీ మందు గుండు తీన్మార్ భజన బృందాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. గణపతి అథర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులభుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహిర్భూమికి వెళ్లి శవమై తేలాడు

**చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



చోడవరం పంచాయతీ కోటవీధి కాపురస్తులు జొన్నాడ శ్రీను (50) బుధవారం సాయంత్రం పాత చెరువులో శవం అయి తేలాడు వివరాల్లోకి వెళితే మంగళవారం బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా ఆచూకీ తెలియలేదు బుధవారం సాయంత్రం పాత చెరువులో విగత జీవిగా తేలడంతో కోటవీధి ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఇతనికి వివాహము కాలేదు తల్లి, ఇద్దరు అక్కలు, తమ్ముడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రహదారులు పాడుతున్నాయి..పట్టించుకోకపోతే పోరాటం చేస్తాం

**: మండల పరిషత్ ఉపాధ్యక్షులు "వీసం నానాజీ "**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అభివృద్ధిలో భాగంగా ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగించే బంగారు లాంటి రహదారులు భారీ వాహనాలు తాకిడికి పాడవుతున్నాయని తక్షణమే భారీ వాహనాలు తాకిడి తగ్గించకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని, అవసరమైతే వాహనాలను అడ్డుకుంటామని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ హెచ్చరించారు. నక్కపల్లిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో సహకరించే వాళ్ళమే తప్ప అడ్డుపెట్టే వాళ్ళం కాదని, కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించేది ఏదైనా ప్రజల పక్షాన పనిచేస్తామని అన్నారు. మండలంలోని పెద్ద బోధిగలం రహదారి చాలా ఇరుకు రహదారి అని, ఆ ప్రాంతం నుంచి వచ్చే ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తారని, ఇదే కాకుండా అందరికి అవసరమైన సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉందని, అటువంటి ఈ రహదారి భారీ వాహనాలు కారణంగా పక్కా రహదారిలో ప్రయాణించే వాళ్ళు ఆ వాహనాలు వేగానికి ఆందోళన చెందడమే కాకుండా రహదారి పరిమితిని మించి భారీ వాహనాలు రావడం వలన రహదారులు పాడవుతున్నాయని అన్నారు. ఇప్పటికే రహదారి పూర్తిగా పాడైందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు పాడవుతున్న విషయం చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు గమనించారని, వాటిని నియంత్రించేందుకు రోడ్లపై రానున్నారని అన్నారు. తక్షణమే ఈ భారీ వాహనాలు నివారించకపోతే అడ్డుకొని తీర్చమని హెచ్చరించారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, అల్లాడ కొండబాబు ఉన్నారు.

## శాస్త్ర పరిశోధనలతో ఉద్యోగ అవకాశాలు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలను విద్యార్థులు సక్రమంగా అధ్యయనం చేస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాల అత్యున్నత స్థాయి శాస్త్రవేత్త (బి గ్రేడ్ )డాక్టర్ .శివాజీ చదరం అన్నారు. స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం, కంప్యూటర్ సైన్సు విభాగాల ఆధ్వర్యంలో జరిగిన "సైన్సు వితౌట్ బోర్డర్స్" అన్న నేషనల్ వెబినారుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శివాజీ వేద కాలం నుంచి భారతదేశ యొక్క సైన్సు ప్రయాణాన్ని, స్వాతంత్ర్య అనంతరం జరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిని వివరించారు. ప్రస్తుతం భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలో అత్యున్నత దేశాలలో ఒకటిగా పేరుపొందిందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో సైన్సు అభివృద్ధి, పరిశోధనలకు మనదేశం ఇండో జపాన్ ,ఇండో జర్మన్, ఇండో ఫ్రాన్స్, ఇండో యుఎస్, ఒప్పందాల ద్వారా శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు తోడ్పాటునందిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ రేఖ రామారావు, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు పి ఎస్.జగ్గారావు, కె .వెంకన్న కంప్యూటర్ సైన్సు విభాగం అధ్యాపకులు మార్టిన్ ఇతర విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మోతాదు మించి ఎరువులు వాడకూడదు

**- జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు**

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలం లోని ఉపమాక గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం కి డి ఏ ఓ మోహన్ రావు పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలం లో రైతులకు కావలసిన ఎరువులు ముఖ్యం యూరియా సరఫరా చేశామని, అవసరమైన చోట పంపిణీ చేస్తామని తెలియజేశారు. నక్కపల్లి మండలంలో ఇప్పటి వరకు 216 మెట్రిక్ టన్నులు యూరియా అందజేశామని చెప్పారు. సుమారు 60 టన్నులు వివిధ ఆర్ ఎస్ కె లలో రైతులకు ఇస్తున్నామని, మరో రెండు రోజుల్లో 48టన్నుల యూరియా రానున్నది అంతే కాకుండా ఇంకో ఆరు ఆర్ ఎస్ కె లకు 72 మెట్రిక్ టన్నులు ప్రతిపాదన లు కూడా పంపడం జరిగిందన్నారు . రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు కారణంగా వారికి ప్రత్యామ్నాయ పంటలో వేయడం ద్వారా రైతులకు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమములో నక్కపల్లి సహకార బ్యాంక్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు అందరికీ వ్యవసాయ పథకాలు అందేలా చూడాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా, నానో డి ఏ పి ఉపయోగాలు అవశ్యకత తెలియజేశారు. రైతులకు అపరాలు చిరు సంచులు 100 రాయితీ పై ఇవ్వడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు ,ఏ ఈ ఓ సత్యనారాయణ, సాయి కుమారి, వి ఏ ఏ రవి, ధనరాజు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తాసు బాబు, అప్పారావు, భవాని, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాపేరు వక్రీకరణ పట్ల తీవ్ర వ్యతిరేకత

**- దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్**

**పాయకరావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా పేరును కళ్యాణ్ సీమ జిల్లాగా వక్రీకరించడం ప ట్లదళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ నగర్ లో గల పరివర్తన కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి అప్రస్తుత చర్యలకు పాల్పడిన జనసేన నాయకులను తక్షణమే పార్టీ నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అంబేద్కర్ పేరును అవమానం చేసేలా కోనసీమ ప్రాంతంలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసిన జనసేన నాయకులపై చట్ట ప్రకారం చర్యలు తీసికోవాలని దళిత బహుజన పార్టీ డిబిపి వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు, కొట్లాది మంది అంబేద్కర్ అభిమానులకు బహిరంగా క్షమాపణలు చెప్పాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. కోన సీమ ప్రాంతంలో ఇలాంటి ఫ్లెక్షీ లను ఏర్పాటు చేసి వివిధ కులాలు, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టి సామాజిక ఆశాంతి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన జనసేన పార్టీ నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఈ మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా పేరును కళ్యాణ్ సీమ జిల్లాగా వక్రీకరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినవారిపై రక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయపక్షా లనాయకులు సహా రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ లను ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, రాష్ట్ర పార్టీ నాయకురాలు దాసరి అన్నపూర్ణ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రామచంద్రరావు, పాయకరావుపేట, తుని అసెంబ్లీ ఇంచార్జ్ లు బడుగు అచ్చారావు, సాకా రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన ఒడ్డిమెట్ట..ఘనంగా గిరి ప్రదక్షిణ.. తరలివచ్చిన భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఒడ్డిమెట్ట వినాయకుని ఆలయం వద్ద వందలాది మంది భక్తులు బుధవారం గిరిప్రదక్షిణ నిర్వహించారు. కొండ చుట్టూ భజనలు చేసుకుంటూ కాలినడకన గిరిప్రదక్షిణ నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొట్టమొదటిసారిగా కొండ చుట్టూ గిరిప్రదక్షిణ నిర్వహించడం భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ గిరిప్రదక్షిణలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు తోట నగేష్, గడ్డం బుజ్జి ,వీసం రామకృష్ణ, ఇందుకూరి సుధారాజు ,రవిరాజు, చించెలుపు పద్దు, సీరం నరసింహమూర్తి, గొర్ల నరసింహమూర్తి, యాల వరహాలు, దండు బలరామరాజు, జగతా శ్రీనివాసరావు ,చిక్కాల శ్రీనివాసరావు, వెలగా సుధాకర్, రాజా రమేష్, ఒడ్డిమెట్టుకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు: ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల గ్రామ పూర్వకంగా వ్యవహరించి పూర్తిస్థాయిలో వైద్యం అందించాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. బుధవారం ఆసుపత్రి అభివృద్ధి విషయమై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, సర్పంచ్ అల్లు పార్వతి ,ఎంపీటీసీ రాము, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ లతోపాటు పలువురు సభ్యులతో చర్చించారు. ముందుగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని వచ్చే రోగులకు అవసరమైన మందులు అందించడం పాటు పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచితే మంచి ఆరోగ్యాన్ని అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు. ఆసుపత్రి విషయంలో వైద్యులతో మాట్లాడారు.

Main tab page 62_Main tab page 62.qxd 9/3/2025 10:35 PM Page 1






## సూపర్ సిక్స్ అమలుతో ప్రజలు నీరాజనాలు.. ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**





కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనపై ప్రజలు నీరాజనాలు పడుతున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సూపర్ సిక్స్ లో స్త్రీ శక్తి అమలుపై విజయోత్సవ సభ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో బాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుంటే వైస్సార్సీపీ పార్టీవారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గ్రామాల్లో వారు వస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆమె పిలుపిచ్చారు. మా సొంత కారును మహా ప్రస్థానంగా మార్చి ఉచితంగా ఒక ఫోన్ కాల్ తో ఇంటికే పార్దివదేహాలను చేర్చడం జరుగుతుందని అన్నారు. రంపచోడవరం బస్టాండ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఉచితంగా వెళ్ళడానికి ఆటోను కూడా తాము స్వచ్ఛందంగా ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే అన్నారు. ఉచిత బస్సు సర్వీసు పట్ల మహిళలు అనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే వెల్లడిం చారు. మహిళలు స్వచ్ఛందంగా సభకు రావడం ఆనందదాయకమని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. అనంతరం సభాస్థలి నుండి సూపర్ సిక్స్ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి, తెలుగుదేశం పార్టీ నియోజవర్గం అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు బి జె పి పార్టీ రాష్ట కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి. టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు. బి జె పి మండల అధ్యక్షులు తాము సూరిబాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, గణజాల తాతారావు. ముప్పన సావిత్రి, తీగల ప్రభ, నిరంజనీదేవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, కార్యదర్శి సాగిన దేవి, ఏ. పి. యం రామాంజనేయులు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్ పర్యవేక్షణలో జడ్డంగి ఎస్సై చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## రైతు సదస్సులు చాలా ఉపయోగకరం: సూరిబాబు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**



రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు తెలియజేయాలనే లక్ష్యం నిర్వహిస్తున్న రైతు సదస్సుల్లో ప్రతీ రైతు పాల్గొని తెలుసుకోవా లని మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు అన్నారు. బుధవారం నెల్లిమెట్ల గ్రామంలో వ్యవసాయ అధికారి ఏ. ఒ వర్ధర్ ఆధ్వర్యంలో జరిగింది. వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం పంట సాగు నమోదుతో లబ్ధిని వివరించారు. వ్యవసాయ యంత్రాలు కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుని కి పేర్లు ఇవ్వల్సిందిగా తెలిపారు. మారేడుబాక గ్రామంలో సర్పంచ్ తోంటా ఆదిరాజు అధ్యక్షతన రైతుసదస్సు జరిగింది. కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ ఆదిరాజు, మారేడుబాక పీసా కార్యదర్శి నరసింహ, నెల్లి మెట్ల ఉపాధ్యక్షులు తాము సూరిబాబు, నెల్లిమెట్ల పీసా కార్యదర్శి ఈక కౌసల్య, వీఆర్ఓ నానాజీ, కార్యదర్శి శ్యామ్ కుమార్, వీఎఎ భరద్వాజ్, రవితేజ, టాటా ట్రస్ట్ సిబ్బంది నారాయణ, ప్రమీల, ఏ. పి. సి. ఎస్. ఎఫ్ సిబ్బంది నాగరాజు, రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

## 5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగాడ పంచాయతీ పడాల్ పుట్టు, వనబసింగి పంచాయతీ తొంగి కోట గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులకు వనబసింగి పంచాయతీ సర్పంచ్ వి. లక్ష్మణ్, కిలగాడ పంచాయతీ సర్పంచ్ కె. శివశంకర్ లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ గ్రామాల్లో డ్రైనేజ్, వీధుల్లో సరైన రహదారి సదుపాయం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని సమస్యలను ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ దృష్టికి ఆయా పంచాయతీ గ్రామాల ప్రజలు తీసుకువెళ్లడంతో స్పందించిన ఆమె ఆ గ్రామాలకు జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేశారు. దీంతో 90 మీటర్ల సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను బుధవారం ప్రారంభించడంతో నిధులు మంజూరు చేసిన చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు, అల్లూరి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు కె. జయదేవ్, మండల ప్రధాన కార్యదర్శి గొల్లూరి సన్యాసిరావు, రాంప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి నతీష్ కుమార్, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి చిన్నిబాబు, వనబసింగి పంచాయతీ అధ్యక్షులు డి తిరుపతి జి దాశరథి, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరకు వైపు భారీ వాహనాల రాకపోకలు నిషేధం

### - అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈ నెల 5 వ తేదీన అరకు/అనంతగిరి పర్యట నఉన్న దృష్ట్యా ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం అనంతగిరి ఘాట్ రోడ్ లో భారీ వాహనాలు యావత్ రద్దీని నివారించడం కోసం తాత్కాలిక నిషేధం విధిస్తున్నామనీ అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఘాట్ లో వాహనాలు నిషేధం మూడవ తేదీ సాయంత్రం 5:00 గంటల నుంచి 6 వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు అమలులో ఉంటుందనీ ఎస్పీ స్పష్టం చేశారు. నిషేధిక సమయంలో, విశాఖపట్నం నుండి అరకు/అనంతగిరి వెళ్లే ఘాట్ రోడ్ లో అన్ని రకాల భారీ వాహనాలు (లారీలు, ట్రక్కులు, ట్రెయిలర్లు) రాకపోకలు పూర్తిగా నిషేధించబడతాయన్నారు. ప్రభావితమయ్యే మార్గం: విశాఖపట్నం అనంతగిరి అరకు ఘాట్ రోడ్ మార్గం. భారీ వాహన డ్రైవర్లు దయచేసి ప్రత్యామ్నాయ మార్గం వైపు మార్పు చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ నిషేధం కేవలం భారీ వాహనాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు చిన్న కార్లు, వ్యాన్లు, ఇతర లఘు వాహనాలు సాధారణంగా ప్రయాణించవచ్చు. అయితే, ఉప ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ట్రాఫిక్ కారణంగా కొన్ని నిమిషాల ఆలస్యం జరగవచ్చని దీనికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు మరియు వాహన డ్రైవర్లు ఈ తాత్కాలిక మార్పును అర్థం చేసుకుని, పోలీసు సిబ్బందితో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ నిషేధాన్ని పాటించని వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోబడతాయనీ ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు.

### పాడేరు ఘాట్‌లో భారీ లారీలు రాకతో

# మళ్ళీ స్తంభించిన ట్రాఫిక్ జామ్

- జిల్లా కలెక్టర్ సైతం ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్న వైనం
- పాడేరు ఘాట్‌లో నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్
- తరుచూ స్తంభిస్తు న్నవాహన రాకపోకలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- పాడేరు ఘాట్ లో భారీ వాహనాలు నిషేధించాలి





**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**

పాడేరు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో పాడేరు ఘాట్ లో తరుచూ రోడ్డు కృడ్డగా భారీ వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య తరుచూ తలెత్తుతున్నాయి. దీంతో అత్యవసర సేవలకు సైతం ఇబ్బందులు పడుతున్నారు.ఎన్ని సార్లు వాహన చోదకులు,ఎమర్జెన్సీ వాహన దారులు పాడేరు ఘాట్ లో భారీ వాహనాలు రాకపోకలు నిలిపివేయాలని కోరుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదు.దీంతో ఘాట్ లి తరుచూ వాహనాలు నిలిచిపోతు బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు,కారుల్లో, జీపుల్లో ప్రయాణం చేస్తున్న ప్రజలు తీవ్రంగా ఘాట్ లో ట్రాఫిక్ సమస్యలపై ఇబ్బం దులకు గురవుతున్నారు. బుధవారం ఉదయం భారీ సిమెంట్ లోడుతో మైదానం ప్రాంతం నుంచి పాడేరు కు వస్తున్న లారీ పాడేరు గాట్ ఏసుప్రభువు మలుపు అప్పులో హేవీ లోడు కారణం గా రోడ్డుకు మధ్యలో నిలిచిపోయింది.దీంతో అదే సమయంలో మలుపువద్దకు వచ్చిన మరో భారీ లారీ ఎదురుగా నిలిచిపోయి ఉన్న లారీ కారణంగా వెళ్ళడానికి దారి లేకపోవడంతో ఎదురెదు రుగా రెండు భారీ లారీలు నిలిచిపోవడంతో పాడేరు నుండి మైదానం ప్రాంతాలకు,మైదా నప్రాంతాల నుండి పాడేరు వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు టిక్కెట్ సర్వీసు జీపులు,కార్లు, వ్యాన్లు, ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళలేని పరిస్థితిలో ఘాట్ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.అదే సమయంలో విశాఖపట్నం నుండి నుండి పాడేరు వస్తున్న అల్లూరిసీతారా మరాజు జిల్లా కలెక్టర్ ఏ. ఎస్.దినేష్ కుమార్ పాడేరు ఘాట్ ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నారు.దీంతో వేరే వాహనంలో పాడేరు కు కలెక్టర్ వచ్చారు.దీంతో రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన భారీ లారీని సుమారు నాలుగు గంటల పాటు ప్రయత్నించి వాహనాలుగ్రాక పోకలు యదావిధిగా రాకపోకలు జరిగేలా పోలీసులు,అర్ అండ్ బిఅధికారులు,రెవెన్యూ అధికా రులు కృషి చేసారు. పాడేరు ఘాట్‌లో.ఓవర్ లోడ్ తో భారీ వాహనాలు వస్తూ ఘాట్ మలుపులు వద్ద అప్ ఎక్కలేక మధ్యలో ఆగిపోవడంతో పాడేరు ఘాట్ ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. పాడేరు నుండి మైదానం ప్రాంతానికి మైదానం ప్రాంతం నుండి పాడేరు లేదా ఏజెన్సీలో పలు ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఘాట్ లో తరుచూ ట్రాఫిక్ జామ్ కావడంతో చాలా ఇబ్బందులు ప్రయాణికులతో పాటు వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రాత్రి పూట మైదానం ప్రాంతాల నుంచి పాడేరు కు బస్సుల్లో వస్తున్న ప్రయాణికులు సైతం గమ్యానికి సకాలంలో వెళ్ళ గలమా?లేదా ఘాట్‌లో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయ్యి ఘాట్ లో ఉంది పోతామా అనే భయం ప్రయాణికుల్లో తరుచూ నెలకొనే పరిస్థితులు పాడేరు ఘాట్ లో కనిపిస్తుంది.పాడేరు ఘాట్ సింగిల్ రోడ్డు కావడంతో ఈ సమస్యలు నెలకొంటుంది. పాడేరు ఘాట్ వరకూ భారీ వాహనాలు..సిమెంట్ భారీ లోడుతో వాహనాలు వస్తున్నాయి.ఈ వాహనాలు ఘాట్ లో మలుపు ఉన్న దగ్గర,ఎత్తుగా ఉండి మలుపు ఉన్న చోట్ల ఈ భారీ వాహనాలు సడన్‌గా వాహనం కేపాసిటీ చాలక రోడ్డు మధ్యలో ఆగిపోతు న్నాయి. దీంతో రాత్రి లేదు..పగలు లేదు పాడేరు ఘాట్‌లో తరుచూ ట్రాఫిక్ జామ్ అవుతూ గంటల తరబడి వాహనాలు రాకపోకలు స్తంభించుకు పోతున్నాయి.గత నెల మూడవ తేదీ శనివారం రాత్రి మైదానం ప్రాంతం నుండి పాడేరు లోడుతో ఉన్న కంటైనర్ వచ్చింది.ఐతే ఈ కంటైనర్ పాడేరు ఘాట్ రాజాపురం రోడ్డు మధ్యలో ఆగిపోయింది.దీంతో సుమారు రెండు గంటల వరకు ఘాట్ లో వాహనాలు రాకపోకలు స్తంభించాయి.అడ్డంగా ఉన్న కంటైనర్ ను వాహనాలు ప్రక్క నుండి రాకపోకలు సాగిం చేలా ప్రయత్నించారు. దీంతో శనివారం రాత్రి ఘాట్‌లో ఆగి పోయిన కంటైనర్ ను తీసుకు రావడానికి జెసిబి ఆదివారం వెళ్ళింది.ఈ ప్రయత్నంలో కంటైనర్ ను ప్రక్కకు తీసే ప్రయత్నం లో సుమారు గంటన్నర పాటు ఘాట్ లో వాహనాలు రాకపోకలు స్తంభించాయి.కంటైనర్ ను ప్రక్కకు తీసిన అనంతరం పాడేరు ఘాట్ లో వాహన రాకపోకలు యదావిధిగా తిరిగాయి.ఘాట్ లో తరుచూ ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండాలంటే పాడేరు ఘాట్ లో భారీ వాహనాలను నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సిమెంట్ లోడ్లు, ఐరాన్ సామాగ్రి రవాణా చేసే భారీ వాహనాలను నిషేధిస్తే పాడేరు ఘాట్ లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చని ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు,కార్లు, ద్వీచక్రవాహన దారులు కోరుతున్నారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయాల్లో మైదానం ప్రాంతాలకు అత్యవస సమయాల్లో తీసుకు వెళ్లే టైం లో ఘాట్ లో ట్రాఫిక్ జామ్ అయితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పాడేరు ఘాట్ లో భారీ వాహనాలు నిషేధం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా పాడేరు పట్టణం డిగ్రీ కళాశాలలు వెళ్లే ఎరుకు దారిలో భారీ సిమెంట్ లారీలు తరుచూ వస్తూ తీవ్ర ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్నారు. పాడేరు ఘాట్ లో భారీ వాహనాలను నిషేధిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని లేదంటే ఘాట్ లో ట్రాఫిక్ జామ్ అవుతూ ఉంటుందని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సిమెంట్, ఐరన్ ఇతర భారీ బదులుగా సాదారణ లారీల్లో లోడులను పాడేరులో తీసుకు వచ్చేలా ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు,ప్రజలు కోరుతున్నారు.

## సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలి.. సహాయ కలెక్టర్ సాహిత్

**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**



సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలని పాడేరు సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. బుధవారం సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడుతో కలసి పాడేరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సందర్శించారు. పర్యటనలో రోగుల విభాగం, రోగుల విభాగంలో కాసులాలిటీ, అత్యవసర కేసులు, వార్డులు మెడికల్, సర్జికల్, గైనెక్ డిపార్ట్మెంట్ సందర్శించారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత అవసరం అన్నారు. అలాగే రోగులకు మందులు అందజేశారు. ప్రయోగశాల, ఎక్రే, స్కాన్ సెంటర్లు పనితీరు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి డెలివరీ రికార్డులు పరిశీలించారు. రెఫరల్ సర్వీస్, అంబులెన్స్ సేవలు పై ఆరాతీశారు. ఈ పర్యటనలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. హేమలతా దేవి, గైనకాలంజిస్ట్ డా. నరసింగ రావు, వివిధ విభాగల హెచ్ఓడిలు ఉన్నారు.

## ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయండి

### - సిఐటియు ఆద్వర్యంలో పాడేరులో ర్యాలీ

**పాడేరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**




ఆటో కార్మికులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది ఈ మేరకు బుధవారం పాడేరు ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు .కూటమి తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం వలన కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డును పడ్డారని అందుకు ప్రభుత్వం తక్షణ ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు అల్లూరు జిల్లా కమిటీ మద్దతు తెలియజేస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్ రావ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం ఆటో డ్రైవర్లు ఉరితాడు లాంటిదని ఎద్దేవ చేశారు. ఉచిత బస్సు పథకం వ్యతిరేకం కాదని ముందుగా దీనివలన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఆటో కార్మికులు జీవితం ఏమైపోతుందో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఆలోచన చేసి ఉంటే బాగుండేదని అన్నారు.ఇప్పటికే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తట్టుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఇటీవలే కాలంలో ఫైన్లు విపరీతంగా పెంచేసారని అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ వడ్డీలు కట్టుకోలేక కొంతమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణం ఆటో కార్మికులకు సంవత్సరానికి వాహన మిత్ర క్రింద 25000 మృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల రూపాయలు ఆటో కొనుగోలు నిమిత్తం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణం ఇవ్వాలని అన్నారు. ఆటో కార్మికులు ఎక్కువ మంది డిగ్రీ, పీజీ వంటి నిరుద్యోగులు ఉన్నారని ఎటువంటి ఉద్యోగం లేక ఆటో ఫీల్డ్ ఎంచుకొని జీవనం సాగిస్తున్నారని ఇటువంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం భారాలు మోపితే ఎలా జీవిస్తారని తెలిపారు. తక్షణం ఆటో కార్మికుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆలోసించాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఆటో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కృష్ణారావు, అధ్యక్షులు జే. సంజీవరావు,కార్యదర్శి ,మాజీ అధ్యక్షులు ప్రసాద్,సుందరరావు,వెంకటరావు, బాలు,సురేష్,కిరణ్, అనిల్,సాయి,దాసు,నాగరాజు,మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## రైతు సేవకేంద్రంలో రాజ్మా విత్తనాలు పంపిణీ

**జీ.కే వీధి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం సబ్సిడీతో, రాజ్మా విత్తనాలను మండలంలోని రింతాడ సచివాలయం 1 మరియు 2 లలో మండల వ్యవసాయ అధికారి గిరిబాబు,ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, కూటమి నాయకులు ఆధ్వర్యంలో రాజ్మా చిక్కుళ్ళు విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం రైతు సేవ కేంద్రాలలో 90 శాతం సబ్సిడీతో విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకొని వర్షాభావ పరిస్థితులు అనుకూలించినప్పుడు వాటిని గరువులలో విత్తుకోవాలని రైతులకు పండించే విధానంపై పలు సూచనలు చేశారు. అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు పురుగు,తెగుళ్ల యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది.వరి పంటలో వాడవలసిన సేంద్రియ విత్తనాలు మరియు ఎరువుల వాడే విధానాలను రైతు సదస్సు కార్యక్రమంలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు, వైసిపి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ శ్రీశ్రీ దుర్గాదేవీ దసరా మహోత్సవాలు

### - నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక


**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**



దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఎటా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న పాడేరు మెయిన్ బజార్ శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవీ దసరా మహోత్సవాలు ఈ నెల 29వ తేదీ (సోమవారం) నుండి అక్టోబర్ 4 వ తేదీ(శనివారం)వరకు ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు.ఈ నూతన ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షులు గా వెయ్యకుల సత్యనారాయణ,శివరాత్రి నాగేశ్వరావు, పచ్చా మాణిక్యాలరావు, పూసర్ల గోపీ,బిక్కవోలు నూకరాజు,ఉత్సవ అధ్యక్షులుగా ఎరువాక వెంకటరమణ,ఉపాధ్యక్షులు గా గంగాపూజారి శివ,బీమ్మలపూజారి ఈశ్వరరావు, కూడివలసం నాయుడు, ప్రధాన కార్యదర్శిలుగా యాదగిరి శ్రీను.బోనంగి వెంకట రమణ,అనుబోతుల గణేష్.కార్యదర్శులు గా కూడి రామునాయుడు, కూడి చిట్టిబాబు,,శివరాత్రి సూర్యప్రకాష్,ఇమ్మిడి శెట్టి మోహన్ కుమార్.కోశాధికారులుగా బూరెడ్డి రామునాయుడు( ఉప సర్పంచ్), పచ్చా రవీంద్ర.సహాయ కార్యదర్శులుగా పూసర్ల మధు,ద్రాక్షరపు కోటి,శ్రీమంతుల చిట్టిబాబు,శ్రీనాదు నానాజీ,కసిరెడ్డి ప్రతాప్,కొణతాల ప్రశాంత్,ఆర్గనైజర్లగా పాపాని వెంకట్,నీలకంఠ నగర్ బాయ్స్,గుడివాడ యూత్ తదితరులను ఎన్నుకున్నారు.

## జీకే వీధి వైసిపి పంచాయతీ కమిటిల ఎన్నిక

**జీ.కే వీధి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి పంచాయతీ కేంద్రంలో నూతన పంచాయతీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర అధ్యక్షతన జీకే విధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ కమిటీ ఎన్నికలు జరిపారు.పంచాయతీ అధ్యక్షులు గా కోర నూకరాజు, ప్రధాని కార్యదర్శులు గా గొల్లూరి సుబ్బారావు,కొర్ర దేవదాసు,కొర్ర శాంతిరాజు. కార్యదర్శులుగా కిలో పరమేశ్వరరావు మామిడి వెంకట్రావు,జుంబు రాజారావు, మామిడి భీమారావు,పొత్తూరి ప్రసాద్. రైతు విభాగం అధ్యక్షులుగా కొర్ర రాంబాబు ప్రధాన కార్యదర్శులుగా వంతల రాంబాబు,గెమ్మెల పెద్ద కొండబాబు,గుంజా నాగేశ్వరరావు,వంతల జగత్ రావు,యూత్ విభాగం అధ్యక్షులు గా కోరాబు శ్రీను ప్రధాన కార్యదర్శి కొర్ర సిమోన్ ,కొర్ర త్రినాథ్, వంతల రమేష్,మహిళా విభాగం అధ్యక్షులుగా దురు చంటి, ప్రధాన కార్యదర్శులుగా కొర్ర చిలకమ్మ,వంతల చిన్నమ్మి,కొర్ర చిన్నమ్మి.క్రిస్టియన్ విభాగం అధ్యక్షులుగా పాస్టర్ కొర్ర జాషువా గారిని నియమించడం జరిగింది.

## ఫెయిత్ మినిస్ట్రీ మెగా మెడికల్ శిబిరం


**జీ.కే వీధి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని బొంతువలస లో ఫెయిత్ మినిస్ట్రీ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మానవతా దృక్పథంతో మారుమూల వెనుకబడిన గిరిజన గ్రామాలను గుర్తించి సేవా కార్యక్రమాలను ఫెయిత్ మినిస్ట్రీ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్నారు. మారుమూల వెనుకబడిన బొంతువలస గ్రామంలో సుమారు 100 మంది గిరిజనులకు వైద్య సేవలు అందించి,ఆహారం పెట్టి, వస్త్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సూర్యనారాయణ ఫెయిత్ మినిస్ట్రీ ఫౌండర్స్ మాత సుధీర్,జోసెఫ్,శీలం శైలస్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసీ డివిజనల్ మేనేజర్‌గా పి.శ్రీనివాసరావు భాధ్యతలు స్వీకరణ

**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**



పాడేరు ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ గా పి.శ్రీనివాసరావు బుదవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు పాడేరు డీఎం గా విధులు నిర్వహించిన ఉమామహేశ్వర రెడ్డి విశాఖ



మద్దిలపాలెం డిపోకు ఆశాఖ ఉన్నతాధికారులు బదిలీ చేసారు. నూతన దిఎం శ్రీవాసరావుకు డిపో ఉద్యోగులు పూల బొకే లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/3/2025 10:35 PM Page 1



# జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టండి: కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**



జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాల్లో విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ట్రైబల్ వెల్ఫేర్, స్కిల్ డెవలప్మెంట్, ఫుడ్ సేఫ్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలతో అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ, ఇంటర్ మీడియట్, సర్వశిక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్లును గుర్తించి పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. మండల విద్యాశాఖా అధికారులు పూర్తి స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ కి హాజరు కాకపోవడంపై, పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో పర్యటించి రానున్న 15 రోజుల్లో పాఠశాలాల్లో విద్యార్థులను భర్తీ చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అలాగే ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.నేటికీ తల్లికి వందనం డబ్బులు పడని వారికి సంబందించిన సమస్యలు పరిశీలించి, డేటా సరిచేసి తల్లికి వందనం పడేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్ మీడియట్ విద్యకు సంబందించిన లెక్చరర్ల స్టేటస్, అలాగే ఇంటర్ మీడియట్ ఫలితాల శాతంపై ఆరాతీశారు. ప్రభుత్వం నిర్దేశించిన పురోగతి లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు. విద్యారంగంలో పురోగతి సాధించాలని చెప్పారు. విద్యా సంస్థలకు తాగునీరు, విద్యుత్తు, అదనపు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పాఠశాలల్లో బేస్ లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సంబందిత డేటాను సక్రమంగా సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. బాల్య వివాహాల నివారణ పై దృష్టి సారించాలని, గర్భవతులు రిజిస్ట్రేషన్ పక్కాగా జరగాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖల పనితీరును సమీక్షించి తగు సూచనలు అందజేశారు. అంగన్వాడీలు పనితీరు మరింత మెరుగు పరచాలన్నారు, గ్రామస్థాయిలో సర్వే త్వరిత గతిన చేసి విభిన్న ప్రతిభా వంతులకు సదరం సర్టిఫికెట్స్ అందించేలా కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య, స్కిల్ డెవలప్మెంట్, ఫుడ్ సేఫ్టీ సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం నొఖ్వాల్,(వర్చువల్), పాడేరు కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, ముఖ్య ప్రణాళికాధికారి పి.వి.ఎల్.ప్రసాద్ జిల్లా విద్యాశాఖధికారి పి.బ్రాహ్మజీ, విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝూన్సీ రామ్ పడాల్, సర్వశిక్ష ఎపిసి డా. స్వామి నాయుడు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు నాకు న్యాయం చేయండి సారూ

**- గత వైసిపి ప్రభుత్వం హయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం చెల్లించిన 10వేలు రూపాయలు తక్షణమే తిరిగి ఇప్పించండి మహాప్రభో**

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు తనకు న్యాయం చేయాలని సార్ అంటూ ఒక నిరుపేద గిరిజన యువకుడు పత్రికా విలేకరుల ముందు తన గోడును వెళ్లబోసుకున్నాడు.గత వైసిపి ప్రభుత్వ హయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ద్వారా పదివేల రూపాయలు ప్రభుత్వాధికారులు ఒత్తిడితో కట్టించుకొని నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గృహము లేదు కట్టిన డబ్బులు తిరిగి రాలేదని కిందాయి పుట్టు పంచాయతీ ఇందిర కోలని గ్రామానికి చెందిన వంపురి. గిడ్యోన్ స్థానిక విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2006 2007 సంవత్సరంలో ప్రభుత్వ మంజూరు చేసిన గృహమునకు గత వైసిపి ప్రభుత్వ హయాంలో సంపూర్ణ హక్కు కల్పించేందుకు జగనన్న సంపూర్ణ గృహ పథకం ద్వారా గిరిజన ప్రాంతంలో లబ్ధిదారులు డబ్బులు కట్టడానికి అప్పటి ప్రభుత్వ మినహాయింపు ఇచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి తనకు రావలసిన 10000 రూపాయలు ఇప్పించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ను ఉన్నతాధికారులను బాధితుడు వేడుకుంటున్నాడు.

## బరిస్తా కాఫీ తయారీపై గిరిజన యువతకు శిక్షణ

**- పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్:**

**పాడేరు,సెప్టెంబరు3, ప్రభాతవార్త**



అరకు ప్రాంతంలోని గిరిజన యువతకు బరిస్తా కాఫీ తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 23 నుండి 27వరకు అరకు వైటీసీలో ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కాఫీ బోర్డు ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సంబంధిత పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో కలిసి ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంజంగి గ్రామ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్ డి సి) వ్యవస్థాపక మార్గాలు, నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కాఫీపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు, ఏపీఎస్ఎస్ డి సి, కాఫీ బోర్డు సహకారంతో 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణతో గిరిజన యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో శక్తి వంతం చేయవచ్చన్నారు. కాఫీ రంగంలో భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి పి.రోహిణి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు పి.బి.కె. ప్రమీల ఉన్నారు.

## వరద బాధితులకు తక్షణ సహాయం అందించాలి: సిపిఎం

**కూనవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



గోదావరి వరదలతో గత 15 రోజులుగా జలదిగ్భంధంలో ఉన్న గ్రామాలకు, వరదలతో నీట మునిగిన ఇండ్లకు, ప్రభుత్వం బాధితులకు తక్షణ ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని కూనవరం మండల సిపిఎం కార్యదర్శి బాబు బొర్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శివాలయం వీధిలోని వరద బాధితులతో సిపిఎం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో వరదల కారణంగా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జలదిగ్బంధంలో ఉన్న గ్రామాలకు ఎటువంటి సహకారం అందడం లేదని విమర్శించారు. నెలాకు కోటా బియ్యం తప్ప సహాయం ఏమీ లేదని అంటూ వేసవికాలంలో నిర్వహించిన వరద సమీక్ష సమావేశాలలో వరద సమయంలో బాధితులకు రిలీఫ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం, మునిగిన గ్రామాల ప్రజలను పరామర్శించే దిక్కు లేదని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం నీట మునిగిన ఇండ్లకు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామం ప్రజలకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిపిఎం నాయకులు తలారి నాగరాజు, తాళ్లూరి శ్రీనివాస్, తెల్లం తమ్మయ్య, కోండే ఈశ్వర్, వరద బాధిత మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామీ పనుల్లో మార్పుపై శిక్షణ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

ఉపాధిహామీ పనుల్లో రాబోయే మార్పులపై ఫీల్డ్ అసిస్టెంట్స్ కు ముందస్తుగా గురువారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏ. పి. ఓ శ్రీనివాస్ తెలిపారు. ఉపాధి పనుల వద్ద పేషియల్ ( ముఖ )హాజరు తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందన్నారు. పనులు జరిగే ప్రదేశంలో నాలుగువైపుల ఫోటోలు తీసి యుక్తధార యాప్ లో అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. ఉపాధిహామీ వేతనదారుల్లో ఇ. కె. వై. సి పూర్తి కానివారు తప్పనిసరిగా చేయించాలన్నారు. పలు అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.

## పల్లా శ్రీనివాసరావును కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం

**అరకు రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును బుధవారం నూతనంగా నియామకమైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియామకమైన సాయిరాం, ప్రముఖులను ప్రత్యేకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు తనకు శుభాకాంక్షలు తెలియజేశారని సాయిరాం తెలిపారు. తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందని సాయిరాం పేర్కొన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యునిగా తనను నియమించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ విజయాల్లో తన వంతు కృషి జరుపుతానని సాయిరాం తెలియజేశారు.

## జిసిసి సీనియర్ సేల్స్ మెన్, జూనియర్ అసిస్టెంట్ మృతి

**చింతపల్లి సెప్టెంబరు 3 ప్రభాతవార్త**



గిరిజన సహకార సంస్థ కొయ్యూరు సొసైటీ పరిధిలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ సంపరి గోవిందరావు అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం ఈయన కాకరపాడు పెట్రోల్ బంక్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈయనకు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నే విధులు నిర్వహిస్తున్నారు. గోవిందరావు కుటుంబం చింతపల్లిలో నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. జిసిసి ఉద్యోగి మరణ వార్తను తెలుసుకున్న చింతపల్లి డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, మేనేజర్ సుగునాదం, కొయ్యూరు బ్రాంచ్ మేనేజర్ నరమంద విజయకుమార్ సిబ్బంది కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. తక్షణ సహాయం 25 వేల రూపాయల నగదును అంతిమ సంస్కారాల కొరకు అందించారు. ఆయన అంత్యక్రియలు కార్యక్రమంలో జిసిసి కొయ్యూరు బ్రాంచ్ అకౌంటెంట్ గొపాడి మల్లేశ్వరరావు, గ్యాస్ గోడౌన్ ఇంచార్జ్ ఎల్ రమణమూర్తి, ఎం.ఎల్.ఎస్ ఇంచార్జి ఎంవి రమణమూర్తి మరియు జిసిసి ఉద్యోగులు పాల్గొన్నారు. మరణించిన గోవిందరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరచారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి :కలెక్టర్

**పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త**



ఈ నెల 5వ తేదీ, శుక్రవారం మాడగడ గిరిజన గ్రామానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ మండలం, మాడగడ గిరిజన గ్రామాన్ని సందర్శిస్తారు. మాడగడ గ్రామస్తులు నిర్వహించుకునే ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం ˘బలి పోరోబ్ లో పాల్గొంటారు. మాడగడ గ్రామ పంచాయతీ పరిధిలో 12 రోజులపాటు నిర్వహించే బలి పోరోబ్ ఉత్సవాలు గత నెల 25వ తేదీన ప్రారంభం అయిందన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లుపై జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ సాహిత్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. కొత్త బలిగూడ గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, బ్యారికెట్ల ఏర్పాట్లు పై పలు సూచనలు అందించారు. రచ్చబండ ఏర్పాట్లు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే జాయింట్ కలెక్టర్ ని సంప్రదించాలన్నారు. రోప్ పార్టీ ఏర్పాటు చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి ముందుగా రచ్చబండ దగ్గరకి వస్తారని, అక్కడి నుండి బలిపాడు చెరువు దగ్గరికి చేరుకుంటారన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ వాహనాల పార్కింగ్, బందోబస్తు, రోప్ పార్టీ ఏర్పాట్లు వివరించారు.

## జనసేన నేత పుట్టినరోజు వేడుకలు

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ ఆ పార్టీ నాయకులతో కలసి బర్తడే కేక్ కట్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో పుట్టినరోజు వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎంపిటిసి సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, కురం దాసు అప్పలరాజు, పాము గణేష్, ఎలమంచిలి చంద్రావు, జోగారావు పాల్గొన్నారు.

## అశ్లీల నృత్యాలపై నాయకులకు కౌన్సిలింగ్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని ములకలాపల్లి. గ్రామంలో ఆదివారం ఆంజనేయ స్వామి తీర్థం సందర్భంగా ఏర్పాటుచేసిన అశ్లీల నృత్యాలపై సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు నిర్వహకులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు గ్రామ నాయకులను సర్కిల్ కార్యాలయంలో సిఐ ధనుంజయరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అశ్లీల నృత్యాలు ప్రదర్శించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## భారీ అన్న సమారాధన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వెంకట్ నగర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ కమిటీ భారీగా ఏర్పాట్లు చేసింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు దగ్గరుండి అడుగుతున్నాడు ప్రసాదం అందజేశారు.

## పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిగా శ్రీపూజ నియామకం

**- రంపచోడవరం పీఓగా బచ్చు స్మరాన్ రాజ్:**

**పాడేరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిగా తిరుమణి శ్రీపూజ ఐ ఎ ఎస్ ను నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కే.విజయానంద్ బుదవారం ఉత్తర్వులు జారీ చేసారు. పాడేరు ఐ టీ డీ ఏ ఇంచార్జి పి ఓ గా అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ నిర్వహిస్తూ వస్తున్నారు. పాడేరు ఐ టీ డీ ఏ ప్రాజెక్టు అధికారిగా అభిషేక్ పోలవరం పరిపాలన అధికారిగా బదిలీ అయిన 8 నెలలు నాటీ నుండి జెసి అభిషేక్ గౌడ ఇంచార్జి పీఓ గా విధులు నిర్వహిస్తున్నారు.అలాగే అల్లూరి జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పీఓగా విధులు నిర్వహిస్తున్న కట్టా సింహాచలం ను బదిలీ చేస్తూ ్నరపచోదవరం నూతన ప్రాజెక్టు అధికారిగా బచ్చు స్మరాన్ రాజ్ ఐఎఎస్‌ను నియమించారు.

## కాఫీ తోటలను సందర్శించిన శాస్త్రవేత్తలు

**అరకులోయ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని చినలబుడు పంచాయతీ పరిధిలోకి వచ్చే పకనకుడి గ్రామంలో ఉన్న కాఫీ తోటలను బుధవారం శాస్త్రవేత్తలు డాక్టర్ చలపతి రావు, డాక్టర్ సునీత, డాక్టర్ శివ కుమార్, డాక్టర్ ప్రదీప్, కాఫీ బోర్డు ఎస్ ఎల్ ఓ రమేష్ తదితరులు సందర్శించారు. సందర్శనలో భాగంగా బెర్రి బోరార్ పురుగు పట్టిన కాఫీ పండ్లను పరిశీలించారు. కాఫీ పండ్లను బెర్రీ బోరార్ పరుగు నాశనం చేస్తుందని ఇటీవల పత్రికా కథనాలు వెలువడటంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రవేత్తలను ప్రత్యేకంగా అరకులోయకు పంపించి పరిస్థితిని సమీక్షించింది. ఈ నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించేందుకు శాస్త్రవేత్తలను, కాఫీ బోర్డు అధికారులను ప్రత్యేకంగా అరకులోయ మండలం కు చేరుకుని, కాఫీ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు తగు సలహాలు సూచనలను అందించారు. కార్యక్రమంలో కాఫీ ఏడి లకే బొంజు బాబు, హెచ్ ఓ లక్ష్మి, లైజోన్ వర్కర్ లు బీమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి..నాటు సారాకి దూరంగా ఉండాలి: సర్పంచ్ కొర్రా త్రినాధ్

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం సచివాలయంలో బుధవారం సర్పంచ్ కొర్రా త్రినాధ్ అధ్యక్షతన గంజాయి రవాణాకి,నాటు సారాకి వ్యతిరేకంగా చైతన్య సదస్సు నిర్వహించారు .,ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ లక్ష్మీపురం,బుంగపుట్టు, బరడ గ్రామ పంచాయతీ పరిధిలో గత మూడు సంవత్సరాల క్రితం నుండి గంజాయి సాగుకి దూరంగా ఉండడం మంచి విషయమని అయితే కొంత మంది యువకులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులతో కలిసి వారు ఇచ్చే కొద్దిపాటి డబ్బుకు ఆశపడి గంజాయి ఉచ్చులో పడి జైలు పాలు అయి వారి జీవితం నాశనం చేసుకొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనుక గిరిజన యువత గంజాయి అక్రమ రవాణా నాటుసార వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వి.సాదురామ్,మహిళ పోలీస్ సుమలత,బుంగపుట్టు మహిళా పోలీసు సచివాలయం సిబ్బంది,వార్డు,పిసా సభ్యులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చట్రపల్లి బాధితులకు మోడల్‌కాలనీ నిర్మాణానికి స్థల పరిశీలన

**జీ.కే విధి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని గత సంవత్సరం చట్రపల్లి, తోకరాయి గ్రామాలను కొండ చర్యలు విరిగిపడి రెండు గ్రామాలలోని ఇల్లులు నేలమట్టమై ప్రాణాలు పోయిన వారి కుటుంబాలకు,ఇల్లులు కూలిపోయిన కుటుంబాలకు మోడల్ కాలనీ ద్వారా గృహాలు నిర్మించేందుకు పూర్తి చర్యలు చేపట్టామని గూడెం కొత్త వీధి తాసిల్దార్ అన్నాజీ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చట్రపల్లి, తోకరాయి గ్రామాలను సందర్శించి అనువైన ప్రాంతాలలో ఇళ్ళు నిర్మాణాలు చెప్పట్టేందుకు స్థలాలు పరిశీలించి పూర్తి నివేదికను అల్లూరి జిల్లా కలెక్టర్ వారికి సమర్పిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయురాలుకు సన్మానం

**రాజవొమ్మంగి,సెప్టెంబరు 3, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం కొట్టంపాలెం కాంప్లెక్స్ పరిధిలో గల తిమ్మాపురం జిపిఎస్ పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన కుంజం నూకాలమ్మ సన్మాన కార్యక్రమం బుధవారం కొట్టంపాలెం గ్రామంలో వార్డెన్ చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయ వృత్తిలో చాలా మందికి బోధన చేసిన అవకాశం కలుగుతుందని హెచ్. యం కుశలన్నదొర అన్నారు. కొట్టంపాలెం కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులు, జడ్డంగి, సింగంపల్లి, అమినాబాద్, బోర్నగూడెం, ఆశ్రమోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉద్యోగ విరమణ చేసిన నూకాలమ్మ ను పూలమాలలు వేసి శాలువాలను కప్పి బహుమతులిచ్చి సత్కరించారు. సన్మాన గ్రహీత నూకాలమ్మ మాట్లాడుతూ 37 సం.గా పనిచేసిన కాలంలో ఎక్కువగా వార్డెన్‌గా విధులను నిర్వహించానని అన్నారు. అందరి ఆప్యాయత ను మరువలేనని తెలిపారు. కార్యక్రమంలో యం. ఇ. ఓ 2 ఆర్. శ్రీనివాసరావు, హెచ్. యం. కుశలన్నదొర, కుంజం జగన్నాధం, దబ్బా రవికుమార్, డి. లక్ష్మయ్య, యు.టి.ఎఫ్ అధ్యక్షులు రాఘవులు, హెచ్.యం.లు వారాతి శైలజ, సుబ్రహ్మణ్యేశ్వరి, కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, దుంపా వరప్రసాద్, బొంకు దొరబాబు, చోడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాడగడలో డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**అరకు రూరల్ సెప్టెంబర్;3 ప్రభాతవార్త**



అరకు లోయ మండలంలోని మాడగడ గ్రామంలో ఈనెల 5 వ తేదీ శుక్రవారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటిస్తుండడంతో, ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, మండల స్థాయి అధికారులు మాడగడ గ్రామం చేరుకొని డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాడగడ గ్రామంలో జరుగుతున్న బలి పారాబ్ పండగ 5 వ తేదీ తో ముగియనుంది. ఈ నైపద్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పండగకు ముందుగా మాడగడ గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపిన సంగతి విదితమే. అయితే మాడగడ గ్రామస్తులు డిప్యూటీ సీఎంను ఒక్కసారైనా తమ గ్రామాన్ని సందర్శించాలని, పండగలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయడంతో డిప్యూటీ సీఎం పండగ చివరి రోజున గ్రామానికి రానున్నారు. దీంతో మాడగడ గ్రామంలో ఆనందోత్సవాలు నెలకొన్నాయి.

## వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి

**చింతపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



వికలాంగులు, దివ్యాంగులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తొలగించారంటూ వైకాపా శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారాన్ని త్రిప్పి కొట్టాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, పిఎసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవ నాయుడు లు అన్నారు. ఆ పార్టీ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్, ఐ టి డి పి అధ్యక్షుడు వి మహేంద్ర, జి సోమేశ్వరరావులతో కలసి బుధవారం వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను శత శాతం నెరవేర్చినట్లు చెప్పుకుంటున్న వైకాపా ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందన్నారు. సాధారణ పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచేందుకు ఆ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచి ముందు మూడు నెలల నుంచి 4000 రూపాయలుగా ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ ఇస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైకాపా నాయకులు వారి అనుయాయులతో పెన్షన్ దారులలో ఆందోళన వెకెత్తించారని ఆరోపించారు. అయినప్పటికీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలన్న ఏకైక లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో అర్హులందరికీ పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. దుష్ప్రచారాలతో ఉనికి చాటుకోవాలని వైకాపా చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, సార్వత్రిక ఎన్నికలలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలు వైకాపాకు రాబోవు ఎన్నికలలో మరో మారు భంగపాటు తప్పదన్నారు.

## సారా బట్టీపై పోలీసులు దాడి: 450లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి పంచాయతీ శ్రీరామ నగర్ గ్రామశివారున జీడితోటలో సారా బట్టీపై రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్ పర్యవేక్షణలో పోలీసులు దాడులను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈదాడుల్లో 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారాతో ఒకరిని పట్టుకొని సారా సీజ్ చేసినట్లు సి. ఐ తెలిపారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ దిమ్మలను ధ్వంసం చేసిన ఆదివాసులు

**అరకులోయ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం బస్కి పంచాయితీ 12 గ్రామాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నవయుగ సంస్థ నిర్మించిన సిమెంటు దిమ్మలను బుధవారం ఆదివాసీ సంప్రదాయ ఆయుధాలతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు తొలగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు, జీఓ నెంబర్ 51 రద్దుచేసి అరకులోయ మండలంలోని మాడగడ బలి పండుగకు రావాలని డిమాండ్ చేశారు. అరకువేలి మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ బస్కి పంచాయితీ సర్పంచ్ పాడి రమేష్, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు రామారావు మాజీ ఎంపీటీసీ దశరథ్ పాల్గొని మాట్లాడారు. చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో నిర్మించ తలపెట్టిన జల విద్యుత్ ప్రాజెక్టులో బస్కి పంచాయితీ గ్రామాల్లో సుమారు 900 కుటుంబాలు 4 వేలమంది ఆదివాసులు వందల ఎకరాల జిరాతి సాగుభూములు వేల ఎకరాల అటవీ భూములు వందల ఎకరాల కాఫీ, మిరియాల తోటలు జలసమాధి అవుతాయన్నారు. అరకువేలి మండలం మాడగడ బలి పండుగకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దుచేయించి అరకువేలి పర్యటనకు రావాలని అన్నారు. ఆదివాసీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మిస్తే అభివృద్ధి జరగదని రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్కి పంచాయితీ మాజీ సర్పంచ్ కామరాజు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, వార్డు సభ్యులు కొండలరావు, పెసా కమిటీ సభ్యులు అప్పారావు, పంచాయితీ నాయకులు బాబురావు, బుజ్జిబాబు, రవి, సింహాద్రి, హరి, కోదోమ్, గాసి, చందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

04-09Pg7 fV.qxd:04-09Pg7 fV.qxd 1/1/02 6:58 AM Page 1



## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

### ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



సభాస్థలికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త బ్యూరో)** కూటమి ప్రభుత్వం 15 ఏళ్ల పరిపాలనలో ఉంటేనే పూర్తిస్థాయిలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ హామీల్లో 5 హామీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అనంతపురంలో ఈనెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పలువురు టిడిపి నేతలతో కలసి ఆయన సభ మైదానంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతపురంలో ఒక చారిత్రాత్మక సభ జరగబోతోందన్నారు. గత ఎన్నికల్లో 164స్థానాలు గెలవడం ఒక చరిత్ర అయితే... 15నెలల్లో హామీలు నెరవేర్చడం ఇంకో చరిత్రన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. మూడు లక్షలకు పైగా జనాభాతో అనంతలో ఏర్పాటు చేయబోతున్న సభకు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, అహుడా చైర్మన్ టిసి వరుణ్, జనసేన రాష్ట్ర నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, టీడీపీ నేత పరిటాల శ్రీరామ్, నరస నాయుడు, బుగ్గయ్య చౌదరి, అడ్వకేట్ ఆదినారాయణ, బిజెపి నేతలు శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో రైతు ఇంట సిరులు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**చందర్లపాడు,సెప్టెంబరు3,ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు సుస్థిర ఆదాయాలు లభిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశఅన్నారు. చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామ రైతు నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం కింద ఎకరా విస్తీర్ణంలో వేసిన తైవాన్ జామ తోటను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి సందర్శించారు. మొత్తం 444 మొక్కలు వేయగా.. పథకం కింద మొదటి ఏడాది రూ. 1,26,110, రెండో ఏడాది రూ. 60,707, మూడో ఏడాది రూ. 64,407 మొత్తం రూ. 2.51 లక్షల సాయం అందుతుంది. గుంతలు తవ్వేందుకు మార్కింగ్ చేసింది మొదలు.. మొక్కల కొనుగోలుకు, రవాణాకు, నాటడానికి, సంరక్షణకు ఇలా వివిధ పనులకు ఆర్థిక సహాయం అందుతుంది. ఉపాధి పథకం ద్వారా ఈ పంట వేసినందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండో ఏడాది నుంచి ఆదాయం రావడం మొదలవుతుందని, ఏడాదికి రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. స్వర్ణాంధ్ర సాధనకు వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏలో ప్రగతి కీలకమని, ఈ నేపథ్యంలో ఉద్యాన పంటలతో పాటు పశు పోషణను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా దాదాపు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా సలహాలు సూచనలు అందించడంతో పాటు అన్ని విధాలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. అగ్రి టెక్‌పైనా అవగాహన పెంపొందించు కోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నంది గామ ఆర్డీవో కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

## ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లకు కేబినెట్ హోదా

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ .జవహర్, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్‌కు క్యాబినెట్ హోదా కల్పిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా క్యాబినెట్ హోదాలోనే ప్రొటోకాల్ అమలు చేయనున్నారు. అదే హోదాలో వేతనాలు, అలవెన్సులు అందించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పలువురు కార్పొరేషన్ చైర్మన్లకు వేతనాలు, అలవెన్సులను నిర్ణయించింది. హ్యాండీక్రాఫ్ట్ చైర్మన్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్, మహిళా కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, భవన, ఇతర నిర్మాణ పనుల వర్కర్ల వెల్ఫేర్ బోర్డు చైర్మన్.. ఇలా 12 మంది చైర్మన్లకు ఏ కేటగిరి కింద వేతనాలు, అలవెన్సులు ఇవ్వడానికి నిర్ణయించింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు మరో ఐదు కార్పొరేషన్ల చైర్మన్లకు బి కేటగిరి కింద వేతనాలు అందించడానికి ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉద్యోగ విరమణ చేసిన రైల్వే సిబ్బందికి రూ.3.90కోట్ల బకాయిల చెల్లింపులు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 3,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఆగస్టు నెలలో ఉద్యోగ విరమణ గావించిన సిబ్బందికి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా బకాయిలకు సంబంధించిన కీలకపత్రాలను లబ్దిదారులకు అందచేశారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఆగస్టులో వివిధ విభాగాలలో స్టేషన్లలో పనిచేసిన ఏడుగురు రైల్వే సిబ్బంది పదవీ విరమణ చేశారు. వీరితో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగ విరమణ చేసిన మరో నలుగురితో కలిపి మొత్తం 11మంది లబ్దిదారులకు రూ.3,90,41,998లను సిబ్బందికి సంబంధించిన బ్యాంకు ఖాతాలలో జమ చేశారు. ఇందుకు సంబంధించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్(పిపిఓ)పత్రాలతో పాటు,ఇతర కీలకమైన పత్రాలను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో డిపిఓ-కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్,సీనియర్ డిఎఫ్ఎం వై.సందీప్,పర్సనల్ బ్రాంచి సెటిల్మెంట్ విభాగం చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ మాబూ,పర్సనల్ అకౌంట్స్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినెట్లు, పదవి విరమణ చేసిన సిబ్బంది,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రాజధానిలో డ్రైనేజ్ నీరు ట్రీట్మెంట్‌కు రూ.761 కోట్లు

### అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ టెండర్లు

**రాజంపేట, సెప్టెంబర్4 ప్రభాతవా ర్త** రాష్ట్ర రాజధాని అమరావతిలో డ్రైనేజీ నీటిని పూర్తిస్థాయిలో మరల వినియోగించుకునేలా ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్ టి పి) ఏర్పాటుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్ణయించింది .ఈ మేరకు అమరావతి రాజధాని పరిధిలో 11 జోన్ లలో ఈ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 761 కోట్లు నిధులు మంజూరు చేసి చేసి బుధవారం టెండర్లు పిలిచారు. రాజధాని పరిధిలోని 1, 2, 3, 4 ,5 ,6 ,7, 9, 10,12, 12ఎ జోలలో ఈ పనులు చేపట్టనున్నారు. ప్రపంచ బ్యాంక్, ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో 47 ప్యాకేజీ కింద 262.48 కోట్లు, 48వ ప్యాకేజీ 290.93 కోట్ల తోను, 49వ ప్యాకేజీ 207.85 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టాలని టెండర్లు పిలిచారు. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాన్ ద్వారా డ్రైనేజీ నీటిని ట్రీట్మెంట్ చేసి (మంచినీటికి తప్ప) పొలాలకు ఇతర అవసరాలకు వినియోగిస్తారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాగా ఈనెల 18న చివరి గడువు. పర్సెంటేజీ పద్ధతిలో టెండర్లను పిలిచారు. ఏడేళ్ల పాటు ఈ ప్లాంట్ల నిర్వహణ కూడా గుత్తేదారే నిర్వహించాల్సి ఉంటుంది.

## పిపిపి మోడల్‌లో లిడ్ క్యాప్ భూముల అభివృద్ధి

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ స్థలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై సమీక్షలో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## 15న తిరుపతి జాతీయ మహిళా సాధికారత సదస్సు

### శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి ఏర్పాట్లున- పార్కింగ్‌ను పరిశీలించిన ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని తిరుపతి కేంద్రంలో ఈ నెల 14,15న జాతీయ స్థాయి 'మహిళా సాధికారిత సదస్సు'ను నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో వచ్చే అతిథులు పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్ళాలంటే పరిసరాల్లో పుణ్యక్షేత్రాల్లో పార్కింగ్ ఏర్పాట్లును అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ మహిథా సాధారికత సదస్సుకు భారత దేశంలోని సుమారు 250 మంది మహిళా ఎంపిలు,ఎంఎల్ఏలు హాజరౌతారని సమాచారం. ఇందుకు సంబందించి తిరుపతిలోని రాహుల్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేయుటకు రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒక వేళ 15న ప్రజా ప్రతినిధులు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే అన్ని వాహనాలకు పార్కింగ్ పరిస్థితి ఏమిటన్నది ప్రభుత్వ ప్రతినిధి రాజ్‌కుమార్ శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డితో కలసి సన్నిధివీధి పరిసరాలను పరిశీలించారు.ఇక్కడ పార్కింగ్‌కు సంబంధించి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, శ్రీకాళహస్తి తహశీల్దార్ జనార్థన్‌రాజు,సూర్యప్రకాష్‌రావు తదితరులు పరిశీలించారు.తిరుపతి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన 'జాతీయ మహిళా సాధికారిత సదస్సు' ప్రారంభానికి బహుశా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు హాజరై సదస్సునుద్దేశించి రాష్ట్రం అమలు చేస్తున్న మహిళల సదుపాయాలు, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నారు. అంతేకాక కూటమి ప్రభుత్వంలో భారత దేశం యావత్తులో ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్న పథకాలకు సంబంధించి ముఖ్య మంత్రి వివరించ నున్నట్లు సమాచారం. అంతేకాక ఇప్పటి వరకు రాజ్యాంగ పరంగా మహిళలకు కల్పిస్తున్న అవకాశాలతో పాటు రాబోవు రోజుల్లో మహిళా ప్రతినిధులు తెలుసుకోనున్నారు.కాగా ముగింపు సమావేశానికి రాష్ట్ర గవర్నర్ నజీర్ హాజరు కావచ్చునని భావిస్తున్నారు.ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లు,ప్రముఖులు కూడా రానున్నారు. కాబట్టి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.



శ్రీకాళహస్తిలో పార్కింగ్ సదుపాయాలను పరిశీలిస్తున్న ప్రభుత్వ ప్రతినిధి రాజ్‌కుమార్

## భక్తులను మోసంచేస్తే కఠిన చర్యలు

### దర్శనం, వసతి పేరుతో దళారులను నమ్మకండి :టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులను పలు రకాలుగా మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి విజిలెన్స్ హెచ్చరించింది. భక్తులు కూడా దళారులను నమ్మవద్దని, టిటిడి అధికారిక వెబ్‌సైట్‌ద్వారానే దర్శనం,వసతి టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్, టిటిదేవస్థానమ్స్ మొబైల్‌యాప్ ద్వారానే బుక్‌చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇతర వివరాలకు 155257 టిటిడి టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవాలని కోరింది. శ్రీవారి భక్తులను మాయమాటలతో మోసగిస్తే అటాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి తెలిపింది. అంతేగాక వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొంది. గూగుల్‌ద్వారా వసతికోసం వెతికే క్రమంలో శ్రీనివాస్ రెస్ట్ హౌసెస్ అనే వెబ్‌సైట్ లో ఇచ్చిన మొబైల్ నంబర్ 8062180 322 ను సంప్రదించగా అభిమాన్యు అనే వ్యక్తి తాను శ్రీనివాసం కాంప్లెక్స్‌లో రిసెప్షన్‌కు చెందిన వాడినని, తప్పుడు సమా చారంతో పరి చయం చేసుకుని భక్తులను మోసం చేశార న్నారు.

## 7న మొగలిచర్ల దత్తాత్రేయ మందిరంలో లక్ష్మీగణపతిహోమం

**తిరుపతి,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపద మాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం 7వతేదీ లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామం లోని అవధూత దత్తాత్రేయ మందిరంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా గృహస్థ భక్తులు పాల్గొనవచ్చని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆలయంలో జరిగే ఈ లక్ష్మీగణపతిహోమంలో ప్రత్యక్షంగా పాల్గొనవచ్చాన్నారు.

## సెప్టెంబర్‌కల్లా పొగాకు కొనుగోళ్లు పూర్తవ్వాలి

### మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడసెప్టెంబర్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని ఐదవ బ్లాక్ లో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటువంటి అవినీతి, ఇబ్బందులు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు.

## కుప్పంలో వైద్యఆరోగ్యశాఖచే ఎన్‌సిడి పైలట్ ప్రాజెక్ట్

**కుప్పం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో వైద్య ఆరోగ్యశాఖ మరో కొత్త పైలట్ ప్రాజెక్టు చేపడుతోంది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) వ్యాధులపై ఈ పైలట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. అంటు వ్యాధులు కాని బి.పి., చక్కెర వ్యాధి, థైరాయిడ్, కిడ్నీ సమస్యల వంటి వ్యాధులు కలిగిన వ్యక్తులను ఈ కార్యక్రమంలో గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించనున్నారు. అనంతరం వారికి ఉన్న వ్యాధిని గుర్తించి వారికి అవసరమైన చికిత్సల కోసం పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేయనున్నారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ కార్యక్రమం ద్వారా తొలుత ర్యాండమ్ పద్ధతిలో ప్రజలను గుర్తించి వారి ఆరోగ్య సమాచారం సేకరించిన అనంతరం డిజిటలైజ్ చేస్తారు. ఈ వివరాలు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా ఉంటుంది. సంబంధిత వ్యక్తులకు హెల్త్ ఐడిని సైతం కేటాయిస్తారు. రక్తపోటు, మధుమేహం పరీక్షలను నేరుగా ఇళ్ల వద్దనే ఎఎన్ఎంలు నిర్వహిస్తారు. అలాగే చిన్నపిల్లల్లో రక్తశాతాన్ని నిర్ధారించనున్నారు. ప్రాథమిక పరీక్షల్లో వ్యాధి అనుమానితులకు వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం వ్యాధి నిర్ధారితులైన వారిని ప్రభుత్వ మరియు ఎన్టీఆర్ వైద్యసేవ సదుపాయం ఉన్న ఆస్పత్రుల్లో ఉచిత చికిత్సలు అందిస్తారు. ఒకవేళ ఇంకా మెరుగైన వైద్యం అవసరం ఉంటే కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులకు రెఫర్ చేస్తారు. భవిష్యత్తులో ఈ నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ వ్యాధులు మరింత ప్రబలకుండా ఉండేందుకు ప్రభుత్వం ము ందస్తు చర్యగా ఈ ప్రాజెక్ట్ చేపడుతోంది.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు 23న 'అంకురార్పణ'



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఈనెల 23వతేదీ మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. ఆరోజు సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనాధిపతి ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. 23వతేదీ రాత్రి 7గంటల నుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థానం నిర్వహిస్తారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపడతారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధద్రవ్యాలను నాటుతారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలనుఆరోపింపజేసే కార్యక్రమం కావున "అంకురార్పణం" అయ్యింది.

## 6న చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపద్మనాభజయంతి సందర్భంగా 6వతేదీ శనివారం ఉదయం తిరుమల పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరగనుంది. ఆలయ అర్చకులు వేదోక్తంగా శనివారం రోజు ఉదయం 6గంటలకు ముందే ఆలయం నుండి చక్రత్తాళ్వార్‌ను పల్లకీలో మాఢవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి పవిత్రమైన పుష్కరిణిలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం జరుపనున్నారు. ప్రతి ఏటా బాద్రపదచతుర్థశిరోజు అనంతపద్మనాభ స్వామి జయంతిన చక్రస్నానం నిర్వహించడం సాంప్రదాయం. సాధారణంగా ఏటా మూడసార్లు చక్రస్నానమహోత్సవం జరుగుతుంది. వైకుంఠద్వాదశిన, బ్రహ్మోత్సవాలు చివరిరోజు, అనంతపద్మనాభజయంతిరోజు.

## రూ.1.33కోట్ల విద్యుత్ బస్ విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 3పభాత వార్తప్రతి నిధి:** తిరుమలేశుని దర్శనం కోసం సప్తగిరులకు చేరుకుంటున్న భక్తులకు అవసరమైన రవాణా సౌకర్యం ఉచితంగా కల్పించేందుకు ఓదాత తనవంతుగా విద్యుత్‌తో నడిచే ఉచిత బస్సును విరాళంగా అందించారు. 1.33కోట్ల రూపాయలు విలువచేసే విద్యుత్‌తో నడిచే బస్సును బుధవారం ఉదయం చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఇఒ గణేష్‌మణి, చీఫ్ కమర్షియల్ అధికారి వెంకటరమణ ఈ బస్సుకు ఉదయం ఆలయంముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్సు రికార్డులను, తాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఇ వెంకటాద్రినాయుడుకు అందజేశారు.దాతను ఈ సందర్భంగా వెంకయ్యచౌదరి అభినందించారు.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులకు నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా అందించాడు. గుంటూరుకు చెందిన దాత ఆలపాటి సురేశ్ 10,11,111రూపాయలు డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి తిరుమలలో అందజేశారు.

## శ్రీవారి సుప్రభాతసేవలో సినీనటుడు శ్రీకాంత్



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం వేకువజామున సుప్రభాతసేవలో సినీనటుడు శ్రీకాంత్ కుటుంబం దర్శించుకున్నారు. వేకువజామున ఆలయంలోనికి చేరుకున్న నటుడు కుటుంబసభ్యులను టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 3పభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు మనీంద్ర సింగ్‌భిట్టా తెలిపారు. అఖిలభారత యాంటీ టెర్రరిజం ఫ్రంట్ ఛైర్మన్ ఆయన కుటుంబంతో కలసి బుధఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనంతో అంతా మంచి జరుగుతుంది : హార్యానా మాజీ సిఎం



**తిరుమల,సెప్టెంబర్ 3పభాత వార్తప్రతి నిధి:** కలియుగప్ర త్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో అనుభూతి కలుగుతుందని,భగవంతుని వేడుకుంటే అంతా మంచి జరుగుతుందని హార్యానా మాజీ సిఎం భూపేందర్ సింగ్ హోడ విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవారి ఆశీస్సులతోనే అంతా మంచి జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో,అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన మాజీ సిఎం హుడ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి ఆశీస్సులందజేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

04-09pg10.qxd:04-09pg10.qxd 1/1/02 6:11 AM Page 1



## యుఎస్ ఓపెన్..
# లెజెండ్ వీనస్ విలియమ్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్, మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ ఓటమితో వీనస్ విలియమ్స్ జోడీ ప్రచారం ముగిసింది. న్యూయార్క్‌లో జరిగిన ఈ టర్నీలో అమెరికన్ లెజెండ్ వీనస్ విలియమ్స్, ఆమె కెనడా భాగస్వామి లేలా ఫెర్నాండెజ్ యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ డ్రా నుండి నిష్క్రమించారు, తర్వాత నంబర్ 1 సీడ్ అమెరికన్ టేలర్ టౌన్సెండ్-చెక్ రిపబ్లిక్‌కు చెందిన కాటెరినా సినియాకోవా చేతిలో ఓడిపోయారు.

దీంతో టౌన్సెండ్-సినియాకోవా జంట వీనస్/ఫెర్నాండెజ్ జోడీని 6-1, 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్లోకి ప్రవేశించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్, ఆల్ ఇటాలియన్ జట్టు సారా ఎర్రానీ, జాస్మిన్ పావోలిని వరుసగా యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిళ్లను గెలుచుకునే అన్వేషణతో ఉండగా, వారి తుది స్కోరు, 61, 76(5). అలాగే మరో చోట, 3వ సీడ్ కెనడాకు చెందిన గాబ్రియేలా డబ్రోవ్స్కి-న్యూజిలాండ్‌కు చెందిన ఎరిన్ రౌట్‌లిఫ్ మొదటి సెట్‌ను 11వ సీడ్ హంగేరికి చెందిన టిమియా బాబోస్-బ్రెజిల్‌కు చెందిన లూయిసా స్టెఫానీ చేతిలో 0-6 తేడాతో ఓడిపోయారు. 2023 యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ ఛాంపియన్‌లైన ఈ అభిమాన ద్వయం రెండవ రెండు సెట్‌లను కైవసం చేసుకునే ప్రయత్నంలో డబ్రోవ్స్కి/రౌట్‌లిఫ్‌తో జరిగిన చివరి మ్యాచ్ స్కోరు 0-6, 6-4, 6-4గా ఉంది. ఇక వింబుల్డన్ ఛాంపియన్లు, 4వ ర్యాంక్ సీడ్లు వెరోనికా కుడెర్మెటోవా-జర్మనీకి చెందిన ఎలిస్ మెర్టెన్స్ 5వ ర్యాంక్ సీడ్లు మిర్రా ఆండ్రీవా-డయానా ష్నైడర్‌పై 6-4, 6-2 తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది.

# నంబర్ 1 వన్డే ఆల్ రౌండర్‌గా సికందర్



**న్యూఢిల్లీ:** హరారేలో శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత జింబాబ్వేకు చెందిన సికందర్ రజా తాజా ఐసిసి పురుషుల ఒడీ ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా ఆల్ రౌండర్ శిఖరాగ్రానికి చేరుకున్నాడు. ఈ ర్యాంకింగ్స్‌లో వరుసగా 2, 3 స్థానాల్లో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ జంట అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీలను అధిగమించాడు. రజా చేసిన 151 పరుగుల మొత్తం బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు ఎగబాకి 22వ స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో కూడా అతను ఒక స్థానం ఎగబాకి 38వ స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక ఏడు ఎగబాకి 13వ స్థానానికి చేరుకోగా, శ్రీలంకకు చెందిన జనిత్ లియానేజ్ (13 ఎగబాకి 29వ స్థానానికి), జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ (3 ఎగబాకి 47వ స్థానానికి) చేరుకున్నారు. ప్రోటీస్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ శ్రీలంక స్పిన్నర్ మహీష్ తీక్షణను ఓడించి ఏకైక నంబర్ 1 స్థానాన్ని దక్కించుకున్నాడు, జోఫ్రా ఆర్చర్ (ఆరు ఎగబాకి 19వ స్థానానికి) మరియు లుంగి న్గిడి (ఐదు ఎగబాకి 23వ స్థానానికి) మ్యాచ్ తర్వాత బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మెరుగయ్యారు. శ్రీలంకకు చెందిన అసిత ఫెర్నాండో ఆరు స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి చేరుకోగా, దిల్షాన్ మధుశంక తొలి హరారే వన్డేలో 462తో మ్యాచ్ గెలిచేలా చేసిన హ్యాట్రిక్ అతనిని 60వ స్థానం నుండి 52వ స్థానానికి చేర్చింది. జాద్రాన్ 12 ఎగబాకి 20వ స్థానానికి చేరుకోగా, అటల్ 346 ఎగబాకి 127వ స్థానానికి చేరుకున్నారు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్తాన్ బ్యాటర్ హసన్ నవాజ్ (రెండు ఎగబాకి 31వ స్థానానికి) ఎగబాకగా, సుఫియాన్ ముఖీమ్ (11 ఎగబాకి 22వ స్థానానికి), షాహీన్ అఫ్రిది (ఎనిమిది ఎగబాకి 26వ స్థానానికి, మహ్మద్ నవాజ్ (15 ఎగబాకి 43వ స్థానానికి) బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పైకి ఎగబాకిన వారిలో ఉన్నారు.



## బుచ్చిబాబు ట్రోఫీ ఫైనల్‌కు హైదరాబాద్

**న్యూఢిల్లీ:** బుచ్చిబాబు ట్రోఫీ 2025లో హర్యానాను ఓడించి హైదరాబాద్ ఫైనల్‌కు చేరుకుంది. బుచ్చిబాబు ఇన్విటేషనల్ టోర్నమెంట్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో హర్యానా కంటే హైదరాబాద్ మెరుగ్గా రాణించి ఫైనల్‌కు చేరుకుంది. 272 పరుగుల లక్ష్య ఛేదనలో డిఫెండింగ్ ఛాంపియన్ హర్యానాను 181 పరుగులకే కుప్పకూల్చడంతో ఎడమచేతి వాటం స్పిన్నర్ నితిన్ సాయి 44 పరుగులకు 7 వికెట్లు పడగొట్టాడు. మూడో రోజు ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన నితిన్ సాయి, ఇన్నింగ్స్ అంతటా హర్యానా బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఓవర్‌నైట్ బ్యాటర్లు హిమాన్షు రాణా, లక్ష్య దలాల్ మర్నాడుమ్యాచ్‌ను ఉత్సాహంతో ప్రారంభించారు. ముఖ్యంగా ఎడమ చేతి వాటం స్పిన్నర్ అనికేత్‌పై బౌండరీలు బాదారు. మునుపటి ఇన్నింగ్స్ లో హర్యానా తరఫున అత్యుత్తమ బ్యాట్స్‌మన్ హిమాన్షు మరోసారి సత్తా చూపించాడు. వారి భాగస్వామ్యం పెరిగేకొద్దీ, హర్యానా జట్టు లక్ష్యాన్ని ఛేదించడానికి మరింత కష్టపడాల్సి వచ్చింది. అయితే కెప్టెన్ రాహుల్ సింగ్ రెండు ఓవర్లు మాత్రమే వేగంగా బౌలింగ్ చేశాడు. లక్ష్య (91 బంతుల్లో 36) ఇచ్చిన బంతిని బంతితో స్లిప్‌లోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాతి ఓవర్‌లో, హిమాన్షు (76 బంతుల్లో 46) రోహిత్ రాయుడు బౌలింగ్‌లో షార్ట్ లెగ్ వద్ద అద్భుతమైన క్యాచ్‌కు దొరికాడు. సుమిత్, ధీరు సింగ్ 84 బంతుల్లో 41పరుగులు జోడించి హర్యానా ఆశలను సజీవంగాఉంచారు. అయితే, లంచ్‌తర్వాత, హర్యానా జట్టు ప్రతిఘటన విఫలమైంది. తర్వాత యశ్వర్ధన్ దలాల్ ధీరు (72 బంతుల్లో 35) స్టంప్‌లను కొట్టాడు. పార్త్ వాట్స్ (40 బంతుల్లో 32) మూడు సిక్సర్లు మరియు రెండు ఫోర్లు బాదాడు, కానీ అనివార్యమైన విజయాన్ని ఆలస్యం చేశాడు. 4 వికెట్లకు 125 పరుగుల నుండి, హర్యానా మిగిలిన వికెట్లను కేవలం 56 పరుగులకే కోల్పోయింది.

# ఆసియా కప్‌లో హైటెన్షన్ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2025కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ నెల 9వ తేదీ నుండి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. ఆసియాకప్ టోర్నీ లెక్కలేనన్ని ఉత్కంఠభరిత మ్యాచ్‌లను సృష్టించింది. అటువంటి ఆసియా కప్ చరిత్రలో అత్యంత హైటెన్షన్ కలిగిన మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్, ఇండియా 2018 ఫైనల్స్ ఒకటిగా ఉంది. 2018 ఫైనల్ నిజంగా ఒక క్లాసిక్. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ లిట్టన్ దాస్ చేసిన అద్భుతమైన 121 రన్స్ సాయంతో 222 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ 3/45 గణాంకాలతో రాణించాడు. రోహిత్ శర్మ 48 పరుగులు మాత్రమే అత్యధిక స్కోరు. ముఖ్యంగా కెప్టెన్‌గా రోహిత్‌కు ఇది తొలి బహుళజాతి టోర్నమెంట్. మిడిల్ ఆర్డర్ పతనం, దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోని నెమ్మదిగా రాణించడంతో మ్యాచ్ ఫలితాన్ని తగ్గించింది. లాస్టోవర్లో 6 రన్స్ అవసరమైనప్పుడు, కేదార్ జాదవ్, కుల్దీప్ చివరి 3 వికెట్లు తేడాతో భారత్ నాటకీయ విజయాన్ని సాధించింది. ఇక 2014 ఎడిషన్‌లో అత్యంత గుర్తుండిపోయే ఆటలలో ఒకటైన బంగ్లాదేశ్, పాకిస్తాన్ మ్యాచ్. అనాముల్ హక్ సెంచరీ (100), ఇమ్రుల్ కాయేస్, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్‌ల అర్ధ సెంచరీలతో 326 పరుగులు చేశారు. పాకిస్తాన్ ప్లేయర్స్ అహ్మద్ షెహజాద్ (103), మహ్మద్ హఫీజ్ (52), ఫవాద్ ఆలం (74), షాహిద్ అఫ్రిది (25 బంతుల్లో 59) అద్భుతమైన ఛేదనకు దోహదపడ్డారు. అల్ అమీన్ హుస్సేన్ బౌలింగ్‌తో మ్యాచ్ చివరి ఓవర్ వరకు కొనసాగింది. కేవలం ఒక బంతి మిగిలి ఉండగానే 3 వికెట్ల తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. ఇక భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ 2014 అంచనాలకు తగ్గట్టుగానే ఆడాయి. మొదట బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ (56), అంబటి రాయుడు (58), రవీంద్ర జడేజా (52) సారథ్యంలో 245 పరుగులు చేసింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ తన అంచనాలను అందుకోలేక ఉమర్ గుల్ చేతిలో 5 రన్స్‌కే ఔటయ్యాడు. పాకిస్తాన్ తరఫున సయీద్ అజ్మల్ తన 10 ఓవర్లలో 40 రన్స్‌కు 3 వికెట్లు పడగొట్టాడు. చివరి ఓవర్లో లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్తాన్ ఇంకా







రెండు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. మహ్మద్ హాఫీజ్ 75 రన్స్, 2 వికెట్లు తీసుకుని కీలక ఆటగాడిగా నిలిచాడు. అయితే, మ్యాచ్‌లో నిజమైన హీరో షాహిద్ అఫ్రిది చివరి ఓవర్‌లో 2 రెండు సిక్సర్లు కొట్టి మెన్ ఇన్ గ్రీన్ జట్టుకు విజయాన్ని అందించాడు.



# దక్షిణాఫ్రికా ఏకపక్ష విజయం
## 175 బాల్స్ ఉండగానే ఇంగ్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ పర్యటనను విజయంతో ప్రారంభించింది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరిగింది. టాస్ ఓడిన తర్వాత, మొదట ఆడుతున్నప్పుడు ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కేవలం 131 పరుగులకు కుదించబడింది. దక్షిణాఫ్రికా దూకుడుగా బ్యాటింగ్ చేసి 20.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలిచింది. ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో పేలవమైన ఆరంభాన్ని నమోదు చేసింది. బెన్ డకెట్ మూడో ఓవర్‌లోనే ఔటయ్యాడు. దీని తర్వాత, జో రూట్, జేమీ స్మిత్ రెండో వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రూట్ 14 పరుగులు చేసి పెవిలియన్‌కు వచ్చాడు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 12 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఈలోగా జేమీ స్మిత్ తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 48 బంతుల్లో 54 పరుగుల ఇన్నింగ్స్ ఆడి అతను ఔటయ్యాడు. దీని తర్వాత, వికెట్లు పడటం ప్రారంభించాయి. ఇంగ్లాండ్ జట్టులోని చివరి 7 మంది బ్యాట్స్‌మెన్ 29 పరుగులు చేసిన తర్వాత ఔటయ్యారు. ఏడుగురు ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ రెండంకెల మార్కును చేరుకోలేకపోయారు. దక్షిణాఫ్రికా తరఫున కేశవ్ మహారాజ్ 4 వికెట్లు పడగొట్టగా, వియాన్ ముల్డర్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐడెన్ మార్క్రామ్ దక్షిణాఫ్రికాకు విస్ఫోటనకరమైన ప్రారంభాన్ని ఇచ్చాడు. తొలి ఓవర్లోనే, మార్క్రామ్ అరంగేట్ర ఆటగాడు సోనీ బేకర్ పై 3 ఫోర్లు కొట్టాడు. అతను కేవలం 23 బంతుల్లోనే అర్ధశతకం బాదాడు. అయితే, ర్యాన్ రికెల్టన్ 55 బంతుల్లో 86 పరుగులు చేసిన తర్వాత, మార్క్రామ్‌ను ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. విజయానికి ముందు, రషీద్ వరుసగా రెండు బంతుల్లో కెప్టెన్ బావుమా, ట్రిస్టన్ స్టబ్స్‌ను అవుట్ చేశాడు. కానీ డెవాల్డ్ బ్రెవిస్ వచ్చిన వెంటనే ఒక సిక్స్ కొట్టి తన జట్టుకు విజయాన్ని అందించాడు.

# గడువు సమీపిస్తున్న ఐటిఆర్!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువు సమీపిస్తోంది. అయితే, మరింత సమయం ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ఎలాంటి నిర్ణయం తీసుకోనుంది, 2025, మే నెలలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువును జూలై 31 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచిన సంగతి తెలిసిందే. సాంకేతిక, నిర్వహణ కారణాలతో గడువు పొడిగించినట్లు చెప్పింది. ఐటీఆర్ ఫారుల, యుటిలిటీల్లో చాలా మార్పులు చేసింది. అదనంగా 46 రోజుల పాటు గడువు పొడిగించడం అనేది ట్యాక్స్ పేయర్లు సన్నద్ధమయ్యేందుకు సరిపోతుందని పేర్కొంది. మరోసారి ఐటీఆర్ గడువు పొడిగించాలని ట్యాక్స్ పేయర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ట్యాక్స్ కన్సల్టెంట్లు డిమాండ్ చేస్తున్నారు. ఐటీఆర్ ఫారాలను ఆలస్యంగా విడుదల చేయడం, ఎక్సెల్ యుటిలిటీల్లో జాప్యం, సాంకేతిక సమస్యలు, ఇఫైలింగ్ పోర్టల్‌లో ఇబ్బందులు, ఆర్థిక వివరాల్లో తేడాల వంటి కారణాలు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఐటీఆర్ ఫైల్ చేస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. జూలై 31, 2024 వరకే 7 కోట్లకుపైగా ఐటీ రిటర్నులు ఫైల్ అయ్యాయి. కానీ ఈసారి చాలా తక్కువగా రావడం గమనార్హం. ఈ క్రమంలో సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఎన్ని రిటర్నులు ఫైల్ అయ్యాయి, ఎన్ని వెరిఫై చేశారు, ఎన్ని ప్రాసెస్ అయ్యాయి అనే గణాంకాలు తెలుసుకుందాం. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం అధికారిక వెబ్‌సైట్ లోని గణాంకాల ప్రకారం సెప్టెంబర్ 2, 2025 నాటికి మొత్తం 4,35,441 ట్యాక్స్ రిటర్నులు ఫైల్ అయ్యాయి. వీటిల్లో 4,12,74,275 రిటర్నులను ట్యాక్స్ పేయర్లను వెరిఫై చేశారు. అయితే, అందులో కేవలం 2,92,10,555 రిటర్నులను మాత్రమే ట్యాక్స్ విభాగం ప్రాసెస్ చేసింది. ఇంకా కోటికిపైగా ప్రాసెస్ చేయాల్సి ఉంది. వివిధ కారణాలతో ప్రాసెస్ జాప్యం జరుగుతున్నట్లు ఐటీ విభాగం చెబుతోంది. అలాగే ఐటీఆర్ ఫైల్ చేసిన తర్వాత్ దానిని ఇవెరిఫై చేసేందుకు ట్యాక్స్ పేయర్లకు 30 రోజుల గడువు ఉంటుంది. ఆలోపు వెరిఫై చేస్తేనే దానిని వాలిడ్ ఐటీఆర్‌గా ట్యాక్స్ విభాగం పరిగణించి ప్రాసెస్ చేస్తుంది. గత ఆర్థిక సంవత్సరం గణాంకాలు ఓసారి పరిశీలిస్తే గడువు తేదీ జూలై 31, 2024 నాటికి మొత్తం 7.28 కోట్ల ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ అయ్యాయి. మొత్తం ఏడాదిలో 9.19 కోట్ల ట్యాక్స్ రిటర్నులు ఫైల్ కావడం గమనార్హం. అయితే, ఈసారి భారీగా తగ్గవచ్చన్న అంచనాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ట్యాక్స్ రిబేట్ కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో చాలా మంది ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో గతంలో రిటర్నులు ఫైల్ చేసిన చాలా మంది ఇప్పుడు చేయకపోవచ్చని ట్యాక్స్ నిపుణులు చెబుతున్నారు.



## లాభాల్లో దూసుకెళ్లిన
# సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. పరోక్ష పన్నుల వ్యవస్థలో ఇకపై రెండే రెండు శ్లాబులను ఏర్పాటుచేయాలన్న నిర్ణయంతో జరుగుతున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంపై ఇన్వెస్టర్లు, ట్రేడర్లు ఎక్కువ ఫోకస్ పెంచారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ సమావేశం ఫలితాలపై ట్రేడర్లు ఆసక్తిచూపించారు. జీఎస్టీ స్లాబులను మార్చానున్నట్లు ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే. కౌన్సిల్ నిర్ణయానికి ముందు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ఏఏ రంగాలకు లాభం చేకూరుతుందన్న అంశాలపైనే ట్రేడర్లు ఎక్కువ ఆశచూపించారు. క్రితం సెషన్‌తో పోలిస్తేసెన్సెక్స్ 80,295.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,004.60 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్..గరిష్ఠంగా80,671.28 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 409.83 పాయింట్ల లాభంతో 80,567.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 135.45 పాయింట్లు పెరిగి 24,715.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,415 షేర్లు లాభపడగా..1,333 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎంఅండ్‌ఎం, ట్రెంట్, ఐటీసీ, ఎటర్నల్, టాటా మోటార్స్ లాభాల్లో కొనసాగాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, విప్రో, హెచ్‌యూఎల్, టీసీఎస్, నెస్లే, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్ నష్టాల్లో కొనసాగాయి.

## సంచార్‌సాథీతో 2కోట్ల మొబైల్‌ఫోన్లు కట్!
### డివోటి కార్యదర్శి నీరజ్ మిట్టల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** మోసాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దేశంలో మొత్తం రెండుకోట్లకుపైగా ఫోన్ కనెక్షన్లను బ్లాక్‌చేసినట్లు కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ డాట్ కార్యదర్శి నీరజ్ మిట్టల్ తెలిపారు. సంచార్‌సాథీతో ఇలాంటి వాటికి అడ్డుకట్టవేసామన్నారు. దక్షిణగోవాలో డివోటీ నిర్వహించిన సమావేశంలో ఆయన వర్చువల్‌ప్రసంగించారు. దేశంలో సైబర్‌భద్రతను పెంచేందుకు డివోటి అనేక చర్యలుచేపట్టిందన్నారు. ప్రతి రంగంలోనూ టెలికాం పాత్రపెరిగిందని, వినియోగార్ల సంఖ్య పెరిగినట్లే ఆర్థిక రంగంలో టెలికాం వనరుల దుర్వినియోగంకూడా పెద్ద ఎత్తున నమోదవుతోందన్నారు. ఆర్థిక సంస్థలకు ఉపకరించే డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను డివోటి అభివృద్ధిచేసిందని, ఇది సైబర్ సురక్షిత వాతావరణం అందిస్తున్నట్లుమిట్టల్ తెలిపారు. డివోటి కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్‌చేస్తున్నట్లు మిట్టల్ తెలిపారు.

## వింటేజ్ జాబితాలోకి ఐఫోన్ పాత మోడళ్లు!

**ముంబయి, సెప్టెంబరు 3:** ప్రముఖ కంపెనీ ఆపిల్ త్వరలోనే ఐఫోన్ 17 సిరీస్‌ను లాంచ్ చేస్తున్న క్రమంలో పాత ఐఫోన్లు, ఐప్యాడ్లు, మ్యాక్‌లను 'వింటేజ్', ఆబ్సొలేట్' జాబితాలో చేర్చింది. ఆపిల్ ఈ విధానాన్ని చాలాకాలంగా అమలు చేస్తున్నది. పాత డివైజెస్‌ను దశలవారీగా సేవల నుంచి తొలగిస్తూ యూజర్లు కొత్త మోడల్స్‌కు మారేలా కంపెనీ ప్రోత్సహిస్తుంది. ఐఫోన్ ఎక్స్ఎస్, ఐఫోన్ 8 ప్లస్‌లను 'వెంటేజ్' జాబితాలో చేర్చింది. కంపెనీ ఐదు నుంచి 7 సంవత్సరాల కిందట డిస్‌కంటిన్యూ చేసిన డివైజ్‌లు వింటేజ్ లిస్ట్‌లోకి వెళ్తాయి. ఐఫోన్ ఎక్స్ఎస్ సెప్టెంబర్ 2018లో లాంచ్ అయ్యాక 2019లో ఆపేసింది. పెద్ద వేరియంట్ అయిన ఐఫోన్ ఎక్స్ఎస్ మాక్స్‌ని ఇప్పటికే 2004 నవంబర్‌లో వింటేజ్ లిస్టులో చేర్చింది. ఐఫోన్ 8 ప్లస్, 2017లో విడుదలైన ఈ ఫోన్ ఇప్పుడు అదే జాబితాలోకి వెళ్లింది. వింటేజ్ కేటగిరిలో ఉన్న ఫోన్లకు అధికారిక ఆపిల్ సర్వీసెస్ సెంటర్లలో మరమ్మతులు చేస్తే మాత్రమే అయ్యేందుకు అవసరమైన పార్ట్స్ అందుబాటులో ఉన్నంత వరకు సేవలు లభిస్తాయి. ఇక ఐపాడ్ 5ని ఆపిల్ ఇప్పుడు ఆబ్సొలెట్ జాబితాలో చేరింది. ఈ జాబితాలో ఉన్న డివైజ్‌లకు అధికారిక సేవలు, స్పేర్ పార్ట్స్, రిపేర్ చేసే అవకాశం ఉండదు. అలాంటి వినియోగదారులు ఇక



థర్డ్ పార్టీ రిపేర్ షాపులపైనే ఆధార పడాల్సి ఉంటుంది. అదే సమయంలో మ్యాక్ మిని సైతం ఇప్పటికే వింటేజ్ జాబితాలో ఉంది. దాని అర్థం ఐఫోన్ ఎక్స్ఎస్‌లాంటి మోడల్స్‌కు భవిష్యత్తులో ఎలాంటి అధికారిక సపోర్ట్ ఉండదు. ఐఫోన్ ఎక్స్ఎస్, ఐఫోన్ 8 ప్లస్ వాడుతున్న యూజర్లు అంతా యథావిధిగా వాడుకోవచ్చు. కానీ, భవిష్యత్‌లో విడిభాగాలు దొరకడం కష్టంగా మారుతుంది. కానీ, మరమ్మతులు చేయడం కష్టం అవుతుంది. ఐపాడ్ 5 వినియోగదా రులకు ఇక ఆపిల్ వైపు నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండదు. మ్యాక్ మిని 2018 వాడు తున్నవారు ప్రతిసారి సర్వీస్ సపోర్ట్ కోరే ముందు సంబంధిత సెంటర్లలో అందు బాటులో పార్ట్స్ ఉన్నాయా లేదా అనేది ముందుగా తెలుసుకోవాల్సి ఉంటుంది.

**వాణిజ్యం**


# ఐపిఒకు అర్బన్‌కంపెనీ, బోట్ కంపెనీలు
## 11 కంపెనీల ఐపిఒలు రూ.15వేల కోట్లు టార్గెట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఈవారంలో 11కంపెనీలు ఐపిఒలు జారీచేసుకునేందుకు స్టాక్‌ఎక్ఛేంజిల నియంత్రణ బోర్డు సెబీ ఆమోదం తెలిపింది. ఈ ఐపిఒల ద్వారా మొత్తం 15 వేల కోట్ల నిధులు సమీకరించేందుకు కంపెనీలు మాయత్తం అవుతున్నాయి. స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్టింగ్ అయ్యేందుకు సెబీ ఇటీవలే చిన్న కంపెనీలను కూడా ప్రోత్సహిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో భాగంగా ప్రముఖ కంపెనీ అర్బన్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. మరో ఎలక్ట్రానిక్స్ కంపెనీ బోట్స్ కూడా ఐపిఒకు వస్తోంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నుంచి అనుమతులు లభించాయి. రూ. 1,900 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది.

మంచి గ్రోత్ ఉన్న రంగాల్లో వ్యాపారం నిర్వహిస్తోన్న కంపెనీల్లో ఒకటైన అర్బన్ కంపెనీ ఐపీఓ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఈ ఐపీఓ ద్వారా రూ. 472 కోట్లు విలువైన తాజా ఈక్విటీ షేర్లు జారీ చేస్తున్నారు. రూ.1,428 కోట్లు విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నట్లు అర్బన్ కంపెనీ తెలిపింది. ఇక ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 10, 2025 రోజున ప్రారంభమవుతోంది. సెప్టెంబర్ 12వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లు మూడు రోజులు బిడ్డింగ్‌లో పాల్గొనొచ్చు. సెప్టెంబర్ 15వ తేదీన షేర్లు కేటాయింపు ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్ లిస్టింగ్ సెప్టెంబర్ 27వ తేదీన జరుగుతుంది.

ఈ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా కోటక్ మహీంద్రా క్యాపిటల్ కో లిమిటెడ్ వ్యవహరిస్తోంది. అలాగే ఎంయూఎఫ్‌జీ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది. వినియోగదారులు తమ ఇంటి క్లీనింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వర్క్, గృహోపకరణాల మరమతు, బ్యూటీ చికిత్సలు, మసాజ్ థెరపీ వంటి సర్వీసులు అందిస్తోంది. నేటివ్ బ్రాండ్ పేరుతో హోమ్ సొల్యూషన్స్ అందిస్తోంది ఈ కంపెనీ. వాటర్ ప్యూరిఫయర్లు, ఎలక్ట్రానిక్ డోర్ లాక్స్ సైతం అందిస్తోంది. అలాగే బోట్ కంపెనీ కూడా రూ. 2వేల కోట్ల నిధులు సేకరించేందుకు సెబీనుంచి అనుమతులు పొందింది.

## రూ.1.10 లక్షలకు చేరనున్న
# తులం బంగారం!
### ఐసిఐసిఐ రీసెర్చి గ్రూప్ అంచనా



**ముంబయి, సెప్టెంబరు 3:** పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇటీవల వరుసగా పెరుగుతూ వస్తూ సరికొత్త గరిష్ఠాలను తాకాయి. రాబోయే రోజుల్లోనూ బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ వెల్లడించింది. ఈ ఏడాది బంగారం తులానికి రూ.99,500 నుంచి రూ.1.10లక్షల మధ్య ట్రేడవుతుందని అంచనా. వచ్చే ఏడాది తొలి అర్ధభాగం వరకు ధర తులం ధర రూ.1.10లక్షల నుంచి రూ.1.25లక్షలకు పెరుగుతుందని పేర్కొంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అంచనా వేసిన దానికంటే బలహీనపడితే అదనపు నష్టాలు వచ్చే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఈ సమయంలో సగటు డాలర్ రూపాయి మారకం రేటు రూ.87 నుంచి రూ.89 మధ్య ఉంటుందని అంచనా. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధరలు దాదాపు 33శాతం పెరిగాయి. యూఎస్ ఫెడర్ రిజర్వ్ ద్రవ్య విధాన పరిమితి సడలింపు, ఆర్థిక వ్యవస్థపై సంస్థాగత ఆందోళనలు బంగారం పెరుగుదలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాదిలో ప్రపంచ బులియన్ సగటున ఔన్స్‌కు 3400 నుంచి 3600 డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 తొలి అర్ధబాగంలో ఔన్స్‌కు 3,600 నుంచి 3,800 డాలర్ల దాకా వరకు పెరుగుతుందని విశ్లేషకుల అంచనా. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక బలహీనతలపై కొనసాగుతున్న ఆందోళన కారణంగా మధ్యస్త కాలంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని భావిస్తున్నారు. సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నా బంగారం కొనుగోలు స్వల్ప తగ్గదల ఉన్నప్పటికీ గోల్డ్ పెరిగే అంచనాలు అలాగే ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారతదేశ దిగుమతులు జూన్లో 1.8 బిలియన్ డాలర్ల నుంచి జులై 2025లో 4.0 బిలియన్ డాలర్లకు పెరిగాయి. పండుగల సీజన్‌కు ముందు బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ దాది గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు రెట్టింపయ్యాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో పెట్టుబడిదారుల ఆసక్తి స్పష్టంగా కనిపించిందని కూడా నివేదిక పేర్కొంది. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఆంఫీ) డేటాను ఉదహరించింది. జూలైలో రూ.12.6 బిలియన్ల నికర పెట్టుబడి పెట్టినట్లు నివేదిక చూపించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.